ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ f : fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

25-6-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 146 పేజీలు: 10+4 వెల: 6.50


హజ్ యాత్రలో 1,301 మంది మృతి

కేరళ పేరు మార్పునకు అసెంబ్లీ తీర్మానం

5లో



# కొలువుదీరిన కొత్త సభ

### ప్రమాణం చేసిన ప్రధాని, మంత్రులు

### 18వ లోక్‌సభ సమావేశాలు ఆరంభం

### ప్రోటెం స్పీకర్ నియామకంపై విపక్ష కూటమి నిరసన

### 26న స్పీకర్ ఎన్నిక, 27న ఉభయ సభల నుద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం



ప్రమాణం చేస్తున్న ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జూన్ 24:** ఎన్డీయే ప్రభుత్వ పాలన ప్రారంభం అయింది. 18వ లోక్‌సభ తొలిరోజు సమావేశాల్లో ఎంపిలు, కేబినెట్ మంత్రులు ప్రమాణస్వీకారాలుచేసారు. సమావేశాల ప్రారంభానికి ముందు రాష్ట్రపతి భవన్‌లో ప్రొటెమ్‌స్పీకర్ భర్తృహరి మెహతాబ్‌చేత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణం చేయించారు. ఆ తర్వాత పార్లమెంటు సమావేశాలు షురూ అయ్యాయి. కేబినెట్ మంత్రులప్రమాణ స్వీకారాలు మెహతాబ్ ఆధ్వర్యంలో జరిగాయి. ప్రమాణస్వీకారం అనంతరం ప్రధానిమోడీ, లోక్‌సభలో ఇతర నాయకులు మెహతాబ్‌ను అభినందిస్తూ ప్రసంగాలుచేసారు. తర్వాత ప్రధాని నరేంద్రమోడీ ముందుగా ప్రమాణస్వీకారంచేసారు. ఆతర్వాత కేంద్ర మంత్రులు మొత్తంగా తొలిరోజు ప్రమాణాలుచేసారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, హోంమంత్రి అమిత్‌షా, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, వాణిజ్యమంత్రి పియూష్‌గోయల్, జ్యోతిరాదిత్య సింధియా, కింజరాపు ఎర్రన్నాయుడు, వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, విద్యుత్‌మంత్రి మనోహర్‌లాల్‌ఖట్టర్, రోడ్ల రవాణా మంత్రి నితిన్ గడ్కరీ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజులతోతో ప్రొటెమ్ స్పీకర్‌ప్రమాణ స్వీకారాలు చేయించారు. ఇక వచ్చే రెండురోజులపాటు జరిగే సమావేశంలో ఇతర సభ్యుల >>2



సోమవారం పార్లమెంటుకు పంచెకట్టుతో వచ్చిన మంత్రి కిషన్ రెడ్డి, ఎంపి అప్పలనాయుడు

# పార్లమెంటులో తెలుగు పరిమళం

### పంచెకట్టుతో వచ్చిన మంత్రి కిషన్ రెడ్డి, ఎంపి అప్పల నాయుడు

### పురందేశ్వరి సహా నలుగురు ఎంపీలు తెలుగులో ప్రమాణం

**విజయవాడ,జూన్24,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి లోక్‌సభ సభ్యులు ప్రమాణ స్వీకారం సమయంలో తెలుగుదనం వెల్లివిరిసింది.ఎపి నుంచి లోక్‌సభలో ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రులు,సభ్యులు సోమవారం అచ్చతెలుగు ఆహార్యంలో వచ్చి తేట తెలుగులో ప్రమాణ స్వీకారం చేసారు.ఈ ముచ్చట దేశవ్యాప్తంగా ఎపి, తెలంగాణ, తెలుగువారున్న అనేక ప్రాంతాల్లోని ప్రజలను ఉప్పొంగింప చేసింది. తొలిపదాలతో "---అనే" అంటూ మన వాళ్లు ప్రమాణం చేస్తుంటే వర్తమానం భాషాభిమానం ఉప్పొంగింది. యాస మరిచి అందంగా ఈ దృశ్యాలను హృదయాల్లో పదిల పరుచుకుంది.18వ లోక్‌సభ తొలి సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. తొలి రోజు సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని ప్రోటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఎంపీలు తెలుగులో ప్రమాణం చేసిన మహా విశేషాన్ని సృష్టించారు.తొలుత ఎన్డీయే మంత్రివర్గంలోని కేంద్రమంత్రులు జి. కిషన్‌రెడ్డి, కింజరాపు రామ్మోహన్ నాయుడు (టిడిపి), పెమ్మసాని చంద్రశేఖర్ (టిడిపి), బండి సంజయ్ (బిజెపి), భూపతిరాజు శ్రీనివాసవర్మ (బిజెపి) తెలుగులో ప్రమాణ స్వీకారం చేశారు. మంత్రిమండలి సభ్యుల ప్రమాణం పూర్తయిన తర్వాత ఆంగ్ల అక్షరమాల >>2



సోమవారం కేబినెట్ మీటింగ్‌లో సిఎం చంద్రబాబు

# త్వరలో 7 శ్వేత పత్రాలు

- పోలవరం, అమరావతి సహా ఏడు అంశాలపై శ్వేతపత్రాలు విడుదల చేస్తామన్న సిఎం చంద్రబాబు
- మంత్రిమండలి కీలక నిర్ణయం
- మెగా డిఎస్సీ, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, సామాజిక పింఛను మొత్తాల పెంపు
- హెల్త్ విశ్వవిద్యాలయానికి తిరిగి ఎన్టీఆర్ పేరు
- గంజాయి నియంత్రణకు హోంమంత్రి నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం

**విజయవాడ,జూన్24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలకు అనుగుణంగా ప్రభుత్వ పాలన ఉంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.అధికారంలోకి రాగానే వాగ్దానాలను అమలు చేసేందుకు తాను తొలిసారి సంతకాలు చేసిన అయిదు అంశాలు తక్షణం అమలులోకి వస్తాయన్నారు.నూతనంగా రాష్ట్రంలో అధికారంలో వచ్చిన టిడిపి, జనసేన,బిజెపి పార్టీలతో కూడిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తొలి మంత్రివర్గ సమావేశం సోమవారం జరిగింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన ఈ కేబినేట్ భేటీలో పలు కీలకంశాలపై చర్చించారు.రాష్ట్ర ఆర్దిక పరిస్దితి,



కేబినెట్ మీటింగ్‌లో పాల్గొన్న డిప్యూటీ సిఎం పవన్, హోంమంత్రి అనిత తదితరులు

లాఅండ్ ఆర్డర్, పోలవరం,అమరావతి, విద్యుత్తు, పర్యావరణం, మద్యం అంశాలను విడుదల చేయా లని మంత్రి మండలి నిర్ణయించింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సిఎం చంద్రబాబు అయిదు కీలక డాక్యుమెంట్లపై సంతకాలు చేసారు.

వీటిపై ఒక్కొక్కటిగా క్యాబినెట్‌లో చర్చ జరిగింది. తొలి సంతకం చేసిన మేగా డిఎస్సీ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కొత్తగా టెట్ నిర్వహణ, టెట్ లేకుండా డిఎస్సీ నిర్వహణ ప్రతిపాదనలపై చర్చించారు. డిఎస్సీ నిర్వహణకు సంబంధించిన షెడ్యూల్‌ను అధికారులు క్యాబినెట్ ముందుంచారు. జూలై1 నుంచి ప్రక్రియను ప్రారంభించి డిసెంబర్ 10లోపు 16,347 పోస్టులను భర్తీ చేసేలా ప్రణాళికను రూపొందించారు.ఫించన్ల పెంపుపై మంత్రి వర్గంలో చర్చించారు.మేగా డిఎస్సీలో కేటగిరి వారిగా గమనించినప్పుడు ఎస్టీటీ 6371, పిఇటి 132, స్కూల్ అసిస్టెంట్లు 7725, టిజిటి 1781,పిజిటి 286, ప్రిన్సిపల్స్ 52, ఇతర పోస్టులు ఉన్నాయి. >>2



సోమవారం శ్రీశైల మల్లికార్జునుడి దర్శనానికి వచ్చిన తెలంగాణ డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి జూపల్లి, పలువురు ఎమ్మెల్యేలు 6లో

# గనులు, ఎక్సైజ్ పూర్తి ప్రక్షాళన

### -మంత్రి కొల్లు రవీంద్ర బాధ్యతల స్వీకారం



సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించిన మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ,జూన్ 24,ప్రభాతవార్తప్రతినిధి:** గత ఐదేళ్ల కాలంలో పూర్తి స్థాయిలో నిర్లక్ష్యానికి గురైన గనులు, ఎక్సైజ్ శాఖలను పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేస్తామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టంచేసారు. రాష్ట్రంలో ఉన్న అద్భుతమైన ఖనిజ సంపద వనరులను ప్రజా శ్రేయస్సు కోసం సద్వినియోగం చేస్తామన్నారు. సోమవారం ఉదయం అమరావతిలోని రాష్ట్ర సచివాలయం మూడో బ్లాక్ మొదటి అంతస్తులో ఆయనకు కేటాయించిన ఛాంబరులో వేదపండితుల మంత్రోశ్చారణల మధ్య మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే 2022వ సంవత్సరం నుంచి పెండింగ్ ఉన్న ఓఎన్జీసీ పెట్రోలియం మైనింగ్ లీజు పునరుద్ధరణ ఫైల్‌పై తొలి సంతకం చేశారు. పెట్రోలియం నేచురల్ గ్యాస్ నిబంధన 1959 ప్రకారం కొన్ని షరతులకు లోబడి >>2



సోమవారం ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో భేటీ అయిన చలనచిత్ర నిర్మాతలు

# చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం అండ

### తనను కలిసిన సినీ నిర్మాతలకు డిప్యూటీ సిఎం పవన్ హామీ

**విజయవాడ,జూన్24,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుచలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూర్తి స్థాయి సహకారం అందిస్తుందని డిప్యూటీ సిఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు.తెలుగు చిత్రరంగం నుంచి వచ్చిన తనకు పరిశ్రమ బాధలు తెలుసునన్నారు.తాను ఇప్పటికి చలనచిత్ర పరిశ్రమకు చెందిన వాడిననే విషయం మరువద్దన్నారు.ఒక సినిమా నిర్మాణం దాని వెనుక కష్టాలు,నిర్మాతలు,దర్శకులు,నటులు పడుతున్న ఇక్కట్లు,సినిమాలు విడదలయి అవ్వకముందే జరిగే నేగిటివ్ ప్రచార ప్రభావంపై ఎటువంటిదో తనకు తెలుసున్నారు.తప్పకుండా ఏపీలో సినిమా రంగ అభివృద్ధికి అందరి సూచనలు, సలహాలు తీసుకుని ముందుకు అడుగులు వేస్తామన్నారు.సినిమా చంద్రబాబుకు సినిమా వారి అభ్యున్నతి గురించి మంచి దూర దృష్టితో కూడిన ఆలోచన ఉందన్నారు.పవన్ కల్యాణ్‌తో తెలుగు సినీ నిర్మాతలు సోమవారం మధ్యాహ్నం తరువాత భేటీ అయ్యారు. చిత్ర పరిశ్రమ సమస్యలు, రాష్ట్రంలో సినీరంగం విస్తరణకు ఉన్న అవకాశాలు, తదితర కీలక అంశాలపై చర్చిస్తున్నట్లు సమాచారం. హైదరాబాద్ నుంచి గన్నవరం విమానాశ్రయానికి చేరుకొన్న నిర్మాతలు..అక్కడి నుంచి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. అప్పుడే తొలి క్యాబినెట్ భేటీ ముగిసిన తర్వాత అక్కడికి చేరుకున్న పవన్‌తో సమావేశమయ్యారు. సినీ పరిశ్రమ ఇబ్బందులను పవన్‌కు నివేదించారు.

ఈ సమావేశంలో సినిమా టోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ సైతం ఉన్నారు. పవన్‌ను కలిసిన వారిలో ప్రముఖ నిర్మా తలు అల్లు అరవింద్, అశ్వనీదత్, సురేశ్‌బాబు, ఏఎం రత్నం, >>2

# తొలిసంతకాలు చేసిన లోకేష్

- మంత్రిగా బాధ్యతలు స్వీకారం
- విద్యాలయాలకు అత్యంత ప్రాధాన్యమిస్తానని వెల్లడి

**విజయవాడ,జూన్ 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ఐటి,విద్యా,ఆర్టీజీ శాఖల మంత్రిగా నారా లోకేష్ సోమవారం బాధ్యతలను స్వీకరించారు. సోమవారం సచివాలయంలో తనకు కేటాయించిన ఛాంబర్‌లో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆయన బాధ్యతలను స్వీకరించారు. పలు దస్త్రాలను ఆయన పరిశీలించారు. మెగా డిఎస్సీ సంబంధిత దస్త్రంపై నారా లోకేష్ మొదటి సంతకం చేసారు. 16,347 పోస్టుల భర్తీకి విధివిధానాలను క్యాబినేట్ ముందుపెట్టే ఫైల్‌పై ఆయన సంతకం పెట్టారు. అంతకు ముందుకు సచివాలయానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్‌కు పండితులు వేద మంత్రోచ్చరణలతో స్వాగతం పలికారు. చాంబర్ లోకి నారా లోకేష్ ప్రవేశించిన తరువాత వేదాశీస్సులు అందించారు.

ఈ నడుమ బాధ్యతలను స్వీకరించిన అనంతరం నారా లోకేష్‌కు సహచర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు,తెలుగుదేశం పార్టీ నేతలు అభినందనలు తెలిపారు.మంత్రులు వంగలపూడి అనిత,గుమ్మిడి సంధ్యారాణి, సవిత, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్సీలు కంచర్ల శ్రీకాంత్,భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇక లోకేష్ మంత్రిగా బాధ్యతలు స్వీకరించే ముందు తనకుర్చికివేసిన కవర్లు తీసివేసారు. ఇలా ఎప్పుడు చేయవద్దని అందరి మాదిరిగానే తనకుర్చి ఉండాలన్నారు. తమ మంత్రిత్వశాఖలకు చెందిన పలు అంశాలపై లోకేష్ అధికార యంత్రాంగంతో మాట్లాడారు.ప్రతి అంశాన్ని ప్రాధాన్యతతో కూడినదిగా భావించి పనిచేద్దామన్నారు.లోకేష్ బాధ్యతలను స్వీకరించిన తరువాత మీడియాతో మాట్లాడుతూ ఏపీలో పాఠశాలనుంచి ఉన్నత విద్య వరకు నాణ్యతా ప్రమాణాలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తామన్నారు. ఐటిరంగంలోను పలు సంస్కరణలు తీసుకుని వస్తామన్నారు. సిఎం చంద్రబాబు నాయుడి నాయకత్వంలో మానవ వనరుల రంగంలో మంచి ఫలితాలను సాధిస్తామన్నారు. విద్యారంగంలో ప్రభుత్వం చేపట్టే ప్రతి అంశాన్ని ఉపాధ్యాయవర్గాలతో చర్చిస్తామన్నారు. మంత్రిగా లోకేష్ బాధ్యతలను స్వీకరించిన సందర్భంలో ఉపాధ్యాయ, విద్యార్ధి సంఘాల నాయకులు ఆయనను స్వయంగా కలుసుకుని అభినందనలు తెలిపారు. వారితో లోకేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయ. విద్యార్ధి వర్గాలకు సంబంధించిన సమస్యలు పరిష్కరిస్తామన్నారు.



సోమవారం మంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తున్న నారా లోకేష్

# ఉచిత సీట్ల జీవో రద్దు చేసిన హైకోర్టు

**విజయవాడ,జూన్24,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యాహక్కు చట్టంలో భాగంగా ప్రైవేట్ అన్ఎయిడెడ్ పాఠశాలల్లో 25 శాతం ఉచిత సీట్లు కల్పించాలంటూ గత ప్రభుత్వం జారీచేసిన జీవోను రద్దు చేస్తూ ఎపి హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. విద్యాహక్కు చట్టం పరిధిలో అన్ఎయిడెడ్ పాఠశాలలపై 25శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం సరికాదని తూర్పుగోదావరి జిల్లా ప్రైవేటు పాఠశాలల అసోషియేషన్, ఇస్మా సంయుక్తంగా వేసిన పిటిషన్లను హైకోర్టు సోమవారం విచారించింది. ప్రభుత్వం జీవోలు జారీ 2022-23.2023-24 విద్యాసంవత్సరాలకుగాను ప్రైవేట్ అన్ఎయిడెడ్ పాఠశాలల్లో 25శాతం ఉచిత సీట్లు కల్పించాలన్న గత ప్రభుత్వ జీవోలను ప్రభుత్వ నిర్ణయాన్ని ఎపి హైకోర్టు తప్పుబట్టింది.ఈ నిర్ణయాన్ని తొందర పాటు చర్యగా అభివర్ణించింది. ఈ కేసులో పిటిషనర్ల తరపున న్యాయవాది మతుకుమిల్లి శ్రీవిజయ్ వాదనలను విన్పించారు.ఈ కేసులో జీవోలను రద్దు చేసినందున ప్రభుత్వ ఉత్తర్వులు అమలులో ఉండవని హైకోర్టు స్పష్టం చేసింది.



సోమవారం పార్లమెంటుకు సైకిల్‌పై వచ్చిన విజయనగరం ఎంపి అప్పల నాయుడు

# త్వరలో 7 శ్వేత పత్రాలు

>> వీటన్నింటిని ఒక షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించింది.దీని కింద ఇచ్చే మొత్తం రూ.3వేల నుంచి రూ.4వేలకు పెంచే నిర్ణయానికి ఆమోదం తెలిపారు.జూలై1 నుంచి పెంచిన పింఛన్లు అందజేయాలని నిర్ణయించారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఒక్కొక్కరికి రూ.7వేల ఫించను అందనుంది. రాష్ట్ర వ్యాప్తంగా 65లక్షల మంది లబ్దిదారులకు ఈ మొత్తాలను పంపిణీ చేయనున్నారు.'ఎన్టీఆర్ భరోసా" పేరుతో ఇక ఈ పథకం అమలులో ఉంటుంది.వృద్దులు,వితంతువు,ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు, మత్స్యకారులు, చర్మకారులు, డప్పు కళాకారులు,హిజ్రాలు, హెచ్ఐవీ బాధితులు,కళాకారులకు ఇప్పటి వరకు అందుతున్న రూ.3వేల ఫించన్‌ను పెంచి ఒకేసారి రూ.4వేలు అందజేయనున్నారు.వీరికి ఏప్రిల్ నుంచే పెంపును అమలు చేయనున్నారు.జూలై1 పింఛను కింద వీరికి రూ.7వేలు అందిస్తారు. ఇందులో ఏప్రిల్,మే,జూన్ నెలల్లో రూ.3వేలు మాత్రమే జమచేసినందున మిగిలిన రూ.1000ని జూలైతో కలిపి ఇస్తారు. దివ్యాంగులకు ప్రస్తుతం అందుతున్న రూ.3వేలను ఒకే సారి రూ.6వేలకు పెంచారు.పూర్తి స్థాయిలో అస్వస్థతకు గురైన వారికి, తీవ్ర అనారోగ్యంతో మంచాన పడినవారికి, వీల్‌చైర్‌లో ఉన్న వారికి అందే రూ.5వేలు ఫించను రూ.15వేలకు పెంచారు,కిడ్నీ,కాలేయం, గుండె మార్పిడి చేసుకున్న వారికి,డయాలసిస్ స్టేజ్‌కు ముందున్న కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఫించను కింద అందే రూ.5వేలను రూ.10వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు.కుష్టు కారణంగా బహుళ వైకల్యం సంభవించిన వారికి రూ.6 వేలు ఫించను ఇవ్వనున్నారు.ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు,అన్నా క్యాంటీన్లు పునరుద్దరణ, నైపుణ్య గణన అంశాలను మంత్రివర్గంలో చర్చించారు.వాటిని ఆమోదించారు. విజయవాడలోని హెల్త్ యూనివర్శిటీకి ఎన్టీఆర్ పేరును పునరుద్దరిస్తూ మంత్రి వర్గం నిర్ణయం తీసుకుంది.గత ప్రభుత్వ హయంలో జరిగిన అక్రమాలు,అవినీతి,వాస్తవ పరిస్థితులను ప్రజలకు చెప్పేందుకు శ్వేత పత్రాలు విడుదల చేయడానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది.మొత్తం ఏడు అంశాల్లో శ్వేత పత్రాలు విడుదల చేయాలని నిర్ణయం తీసుకున్నారు.ఈ శ్వేతపత్రాల రూపకల్పనపై మంత్రులతో కమిటీ ఏర్పాటు చేసారు. మంత్రుల కమిటీలో ఆర్దిక మంత్రి పయ్యావుల కేశవ్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, హోంమంత్రి వంగలపూడి అనిత, రెవెన్యూ స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌లతో కమిటీ ఏర్పాటు చేసారు.ఇందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ నెల 28 నుండి జూలై18 వరకు ప్రతిరెండు, మూడు రోజులకు ఒక సారి పత్రాలు విడుదల గంజాయి మాదక ద్రవ్యాల నియంత్రణకు హోంమంత్రి అనిత నేతృత్వంలో మంత్రివర్గ ఉప కమిటీ చేసారు.ఈ కమిటీలో విద్యామంత్రి నారా లోకేష్ కూడా సభ్యుడిగా ఉంటారు. గిరిజన, ఆరోగ్య, రెవెన్యూ శాఖ మంత్రులు కమిటీలో ఉంటారు. మంత్రివర్గ సమావేశానికి ఉప ముఖ్య మంత్రి హోదాలో పవన్ కల్యాణ్‌ను హాజరయ్యారు. ఆయనకు తొలిసారి శాసనసభకు రావడం,తొలిసారి కేబినేట్ సభా ప్రాంగణంలో అధికారికంగా హాజరు పుస్తకంలో సంతకం చేసి రావడం గమనార్హం,అయిదేళ్ల తరువాత నాలుగవ సారి ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యకతన జరిగిన కేబినేట్‌లో పలు కీలకాంశాలపై చర్చ జరిగింది. గతంలో శాసనమండలిలో సభ్యునిగా మంత్రి వర్గంలో పనిచేసిన నారా లోకేష్ ఈ సమావేశంలో ఎంఎల్ఎగా గెలిచి మినిస్టర్‌గా పాల్గొన్నారు.కేబినేట్ సమావేశంలో ఆయా అంశాలు చర్చకు వచ్చినప్పుడు పలు విషయాలు గురించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రస్తావించారు. గత ప్రభుత్వం అవినీతి అక్రమాలు ప్రజా పరిపాలనా వ్యవస్థను నిర్వీర్యం చేసాయన్నారు.పాలనా వ్యవస్థను గాడిలో పెట్టడం కీలకంగా మనం అడుగులు ముందుకు వేయాలన్నారు.



డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌ను అభినందిస్తున్న రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత

# అయోధ్య రామాలయం పనులు వచ్చే యేడాది మార్చి కల్లా పూర్తి

## - కమిటీ చైర్మన్ నృపేంద్ర మిశ్రా

**లక్నో, జూన్ 24:** అయోధ్య రామమందిరం నిర్మాణ పనులను కమిటీ చైర్మన్ నృపేంద్రమిశ్రా ఆదివారం పరిశీలించారు. ప్రస్తుతం జరుగుతున్న పనులను పరిశీలించిన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. రామమందిరం మొదటి అంతస్తు నిర్మాణం 90 శాతం పూర్తయ్యిందని పేర్కొన్నారు. వచ్చే జూలై నాటికి తొలి అంతస్తు పూర్తిగా సిద్ధమవుతుందన్నారు. మొదటి అంతస్తులో రామ్ దర్బార్‌ను ఏర్పాటు చేయనున్నారు. 2025 మార్చి నాటికి ప్రాకారం తోసహా మందిర నిర్మాణం పూర్తవుతుందని చెప్పారు. ఆ తర్వాత తొలి అంతస్తులో రామ్ దర్బార్ విగ్రహాలను పాలరాతిలో తయారు చేయనున్నట్లు నృపేంద్ర పేర్కొన్నారు.
ఇందుకోసం రాజస్థాన్‌కు చెందిన నలుగురు శిల్పులతో చర్చలు జరిపారని.. టెండర్ ప్రక్రియ సైతం జారీ చేసినట్లు పేర్కొన్నారు. నెలాఖరులోగా టెండర్లు తెరువనున్నట్లు చెప్పారు. విగ్రహ తయారీకి శిల్పిని ఎంపిక చేస్తారన్నారు. ఇదిలా ఉండగా.. గర్భాలయంలో కొలువుదీరిన రామ్ ల్లాను దర్శించుకునేందుకు భక్తులు తరలి వస్తున్నారు. ప్రస్తుతం నిత్యం లక్షమందికిపైగా భక్తులు తరలివస్తున్నారు. ప్రాణప్రతిష్ఠ తర్వాత ఇప్పటిరకు దాదాపు రెండు కోట్ల మందికిపైగా దర్శనం చేసుకున్నారు.

# తెలుగు పరిమళం

>> క్రమం ప్రకారం రాష్ట్రాలకు చెందిన ఎంపీలు ప్రమాణం చేశారు.తొలుత ఎపి ఎంపీలకు అవకాశం రాగా..అందులోనూ కొందరు ఎంపీలు తెలుగులో ప్రమాణం చేశారు. వీరిలో మతుకుమిల్లి శ్రీభరత్ కలిశెట్టి అప్పల నాయుడు, దగ్గుబాటి పురందేశ్వరి, వల్లభనేని బాలశౌరి, కేశినేని శివనాథ్ (చిన్ని), లావు శ్రీకృష్ణ దేవరాయులు ఉన్నారు. మిగతావారు హిందీ, ఇంగ్లీష్‌లలో ప్రమాణం చేశారు. ఇక కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, తెలుగుదేశం ఎంపీ అప్పలనాయుడు తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా పంచెకట్టులో తొలిరోజు సభకు హాజరయ్యారు. విజయనగరం పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు సైకిల్‌పై పార్లమెంటుకు వచ్చారు. నేటి తరానికి అప్పుడెప్పుడో మన పుచ్చలపల్లి సుందరయ్య తదితర ప్రజా ప్రతినిధులు చట్టలకు సైకిళ్లపై వెళ్లిన గాధలు ఆశ్చర్యం కలిగించేవి. వారి అడుగు జాడల్లో యువ ప్రజాప్రతినిధులు లోక్‌సభ హాజరు కావడం అద్భుత దృశ్యం.

# ప్రభుత్వం అండ

>> ఎస్.రాధాకృష్ణ, దిల్ రాజు, ఎన్వీ ప్రసాద్, భోగపల్లి ప్రసాద్, డీవీవీ దానయ్య, సుప్రియ, బన్ని వాసు, నాగవంశీ, వంశీకృష్ణ, రవిశంకర్, నవీన్ యర్నేని తదితరులు ఉన్నారు. పవన్‌తో భేటీ అనంతరం అల్లు అరవింద్ మీడియాతో మాట్లాడుతూ 'డిప్యూటీ సిఎం పవన్‌ను సినీ పరిశ్రమ తరపున అభినందించాం. అందరం కలిసి సరదాగా కాసేపు మాట్లాడుకున్నాం. సిఎం చంద్రబాబు అపాయింట్‌మెంట్ ఇప్పించాలని పవన్‌ను కోరాం. అన్ని అసోసియేషన్లు కలసి వచ్చి సిఎం చంద్రబాబును అభినందిస్తామని చెప్పాం. త్వరలోనే అపాయింట్‌మెంట్ ఇప్పిస్తామని చెప్పారు. త్వరలో సినీ పరిశ్రమకు సంబంధించి సమస్యలపైర సిఎంతో చర్చిస్తాం, పరిశ్రమకు చాలా సమస్యలున్నాయి. సినిమా టికెట్లు రేట్ల పెంపు అనేది మాకు చాలా చిన్న విషయం. సీఎంను కలిసినపుడు రిప్రజెంటేషన్ రూపంలో మా సమస్యలు తెలియజేస్తాం" అన్నారు.

# మూడో దఫాలో మూడు రెట్లు అధికంగా పనిచేస్తాం

## - ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జూన్ 24:** 18వ లోక్‌సభ తొలి సమావేశాల కోసం మోడీ పార్లమెంటుకు చేరుకుని మీడియాతో మాట్లాడారు. దేశానికి మూడోసారి సేవచేసే భాగ్యాన్ని కల్పించినందుకు ప్రజలకు ఈ సందర్భంగా ధన్య వాదాలు తెలిపారు. రాజ్యాంగాన్ని గౌరవిస్తూ నిర్ణయం తీసుకుంటామని ప్రధాని అన్నారు. కొత్త పార్లమెంట్ భవనంలో 18వ లోక్‌సభ సమావేశమవుతుందని చెప్పారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన సభ్యులకు మోడీ స్వాగతం పలికారు. ప్రపంచంలో అతిపెద్ద ఎన్నికల ప్రక్రియ నిర్వహించాం. 65 కోట్ల మంది ఓటర్లు ఈ ప్రక్రియలో పాల్గొన్నారు. మా విధానాలను, అంకితభావానికి జనామోదం లభించింది. ప్రజలు మాకు వరుసగా మూడోసారి సేవచేసే అవకాశం కల్పించారు. ఇది చాలా పవిత్రమైన రోజు. కొత్త సభ్యులకు స్వాగతం. కొత్త ఆశలు, కొత్తఉత్సాహంతో ముందుకు సాగాలి. అందరి సహకారంతో భరతమాత సేవలో పాల్గొంటాం. కొత్త లక్ష్యాలను చేరుకోవడానికి మనమంతా కృషి చేయాలి అని మోడీ అన్నారు. ఇక 2047 వికసిత్ భారత్ సంకల్పం, లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా సాగుతామన్నారు. రాజ్యాంగానికి గౌరవం ఇస్తూ నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. కొత్త లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగుతామన్న ప్రధాని భారత ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా కృషి చేస్తామని చెప్పారు. అలాగే ఎమర్జెన్సీ ద్వారా ప్రజాస్వామ్యంపై పడిన మచ్చకు రేపటితో 50 ఏళ్లు అని ప్రధాని మోడీ ఈ సందర్భంగా గుర్తు చేశారు. అప్పట్లో ప్రజలను అన్యాయంగా జైల్లలో పెట్టారు. 50 ఏళ్ల కిందట జరిగిన తప్పు మరెవరూ చేయకూడదన్నారు. మూడో దఫాలో మూడు రెట్లు అధికంగా పనిచేస్తామని ఈ సందర్భంగా మోడీ తెలిపారు. జనహితం కోసం సభ్యులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు.

# 26 నుంచి పవన్ వారాహి అమ్మవారి దీక్ష

**అమరావతి, జూన్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ ఈనెల 26వ తేదీ నుంచి వారాహి అమ్మవారి దీక్ష చేపట్టనున్నారు. 11 రోజులపాటు ఆయన దీక్ష చేయనున్నారు. ఇందులో భాగంగా పాలు, పండ్లు,ద్రవహారం తీసుకుంటారు. గత ఏడాది జూన్ మాసంలో పవన్ వారాహి విజయయాత్ర చేపట్టారు.ఆ యాత్ర సందర్భంలోనూ వారాహి అమ్మవారికి పూజలు నిర్వహించి దీక్ష చేపట్టారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:24/06/24

DAY - SINGAM SERIES Dr No:245
1st Prize Rs.100000/- 082921
2nd Prize Rs.7000/- 74643
3rd Prize Rs.3500/-
04579 04755 10415 14651 15208
40946 45408 64990 88290 93941
4th Prize Rs.200/-
0244 0461 0533 0539 3278 3694 3809
6339 6974 7964
5th Prize Rs.100/-
2184 3074 3493 3779 3922 5360 6470
7116 9204 9367
6th Prize Rs.50/-
0054 0995 2409 3685 5343 8050 9363
0128 1047 2424 3878 5413 8061 9422
0133 1087 2478 3897 5730 8076 9452
0138 1161 2510 4194 6197 8390 9565
0156 1188 2587 4215 6293 8405 9588
0222 1195 2709 4351 6330 8477 9641
0232 1213 2969 4628 6658 8494 9655
0239 1287 2991 4754 6791 8520 9668
0272 1518 3143 5000 6911 8552 9716
0294 1536 3220 5085 7007 8601 9983
0311 1539 3332 5088 7105 8787
0451 1556 3510 5161 7248 8901
0542 1656 3556 5181 7360 8978
0727 1988 3558 5279 7384 9067
0883 2225 3601 5301 7408 9289

DAY - KUIL SERIES Dr No:245
1st Prize Rs.100000/- 324491
2nd Prize Rs.7000/- 32029
3rd Prize Rs.3500/-
01081 06298 19919 28500 28538
44490 57018 81240 91156 92176
4th Prize Rs.200/-
2032 2785 2931 4494 5216 6623 7605
8173 9217 9444
5th Prize Rs.100/-
0558 0844 2287 3080 3680 4176 4637
7084 7834 9835
6th Prize Rs.50/-
0013 1471 3378 4661 6129 7207 8479
0019 1478 3410 4736 6139 7407 8592
0061 1497 3497 4839 6341 7451 8604
0152 1631 3609 4893 6346 7551 8743
0174 1662 3642 4899 6533 7592 8893
0185 1812 3671 4907 6534 7620 8923
0249 2080 3768 5098 6589 7705 9169
0392 2119 3899 5220 6690 8010 9287
0394 2396 3990 5231 6850 8070 9457
0474 2598 4026 5257 6926 8139 9534
0640 2981 4141 5294 6935 8251
0897 3069 4147 5305 6953 8319
0940 3171 4256 5860 7076 8329
1299 3179 4349 5915 7116 8361
1325 3229 4557 6062 7170 8432

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:24/06/24

DAY - ROSA SERIES Dr No:245
1st Prize Rs.100000/- 992948
2nd Prize Rs.7000/- 88803
3rd Prize Rs.3500/-
01725 02869 04981 07232 23162
43712 52911 70609 76151 81088
4th Prize Rs.200/-
0154 1327 3119 3502 5280 5665 5763
7244 8700 9564
5th Prize Rs.100/-
0518 3512 3572 3660 3713 4975 6430
7329 7464 7571
6th Prize Rs.50/-
0024 1359 2786 4595 5941 7275 9141
0174 1522 2898 4609 6185 7277 9167
0220 1553 2903 4693 6261 7384 9360
0235 1586 2995 4710 6289 7408 9485
0304 1626 3087 4780 6329 7494 9506
0362 1636 3138 4792 6375 8013 9672
0399 1676 3228 4837 6404 8054 9763
0441 1813 3841 4910 6493 8181 9769
0555 1891 3959 4939 6545 8202 9908
0681 2081 4124 5023 6571 8203 9970
0930 2128 4191 5381 6606 8391
0953 2338 4272 5637 6663 8734
1157 2419 4474 5688 7051 8899
1203 2655 4563 5893 7230 8975
1210 2766 4568 5918 7246 9020

DAY - DEAR SERIES Dr No:245
1st Prize Rs.100000/- 131575
2nd Prize Rs.7000/- 03828
3rd Prize Rs.3500/-
17100 20107 37280 39670 45576
75127 82597 83991 92786 95015
4th Prize Rs.200/-
1586 1677 2425 2903 3635 3751 7888
7911 8483 8894
5th Prize Rs.100/-
0133 0910 2249 2771 3313 3379 4749
5082 7503 9037
6th Prize Rs.50/-
0024 1893 2824 4356 6235 7666 9121
0051 1956 3172 4495 6250 7667 9426
0083 2018 3231 4496 6385 7689 9482
0228 2059 3340 4561 6394 7854 9636
0425 2061 3448 4599 6434 8147 9789
0456 2180 3457 4702 6478 8149 9813
0643 2264 3712 4812 6530 8347 9922
0989 2270 3835 4846 6585 8379 9927
1131 2282 3851 4865 6589 8413 9989
1215 2312 3987 4878 6799 8476 9993
1216 2427 4080 4895 6847 8478
1279 2453 4091 5235 7095 8647
1360 2477 4097 5678 7178 8729
1370 2530 4117 5871 7216 8902
1459 2802 4300 5996 7610 8939

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:24/06/24

DAY - THANGAM SERIES Dr No:245
1st Prize Rs.100000/- 458284
2nd Prize Rs.7000/- 05690
3rd Prize Rs.3500/-
09545 22995 50610 53867 59875
72160 72896 81682 91608 99655
4th Prize Rs.200/-
0083 0251 0494 0645 1432 2132 3381
3705 4778 5430
5th Prize Rs.100/-
1417 1695 3650 4667 5179 6333 6843
7559 7648 8732
6th Prize Rs.50/-
0021 1818 3247 4406 5666 7503 9306
0193 1878 3290 4456 5681 7752 9416
0364 2035 3404 4494 5774 7768 9425
0655 2068 3411 4613 6284 7884 9538
0811 2076 3414 4882 6290 7950 9541
1004 2237 3541 4991 6305 8075 9603
1015 2295 3567 5225 6552 8271 9784
1098 2354 3772 5226 6592 8655 9799
1176 2470 3913 5244 6623 8663 9967
1211 2603 3957 5258 6716 8694 9983
1254 2654 3958 5267 6718 8734
1345 2661 4076 5289 6789 8778
1367 2671 4165 5296 6825 8916
1504 2706 4214 5495 7426 8933
1751 2888 4260 5610 7431 9005

DAY - VAIRAM SERIES Dr No:104
1st Prize Rs.50000/- 672324
2nd Prize Rs.7000/- 31471
3rd Prize Rs.3500/-
03411 03885 34003 54330 65107
70552 75337 78414 85502 95737
4th Prize Rs.200/-
0284 0652 2954 3275 3529 4600 5261
6673 9109 9305
5th Prize Rs.100/-
1216 2400 2960 4146 4741 6329 8175
9154 9441 9767
6th Prize Rs.50/-
0026 1145 3613 5323 6764 7733 9247
0202 1391 3663 5358 6805 7763 9350
0398 1626 3792 5399 6821 7805 9580
0419 1856 4133 5428 6822 7945 9635
0436 1944 4196 5865 6882 7992 9669
0518 1952 4235 5909 7080 8180 9761
0520 2016 4239 6140 7088 8206 9787
0522 2488 4244 6166 7106 8238 9872
0567 2536 4410 6219 7221 8286 9924
0648 2607 4431 6249 7272 8512 9990
0650 2716 5006 6350 7353 8873
0802 2767 5070 6396 7363 9003
0843 3130 5109 6477 7516 9023
0869 3423 5221 6510 7586 9062
0979 3490 5228 6645 7643 9112

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:24/06/24

DAY - NALLANERAM SERIES Dr No:245
1st Prize Rs.50000/- 967450
2nd Prize Rs.7000/- 59905
3rd Prize Rs.3500/-
06815 11634 14012 14646 20948
23688 69000 76007 95407 98571
4th Prize Rs.200/-
1107 1648 2031 3024 3743 4101 5256
7368 8558 9999
5th Prize Rs.100/-
0041 0346 1930 4598 5063 5340 5922
6519 7874 8585
6th Prize Rs.50/-
0215 1358 2732 4299 5257 6646 8642
0278 1416 2827 4300 5583 6668 8912
0302 1419 2977 4366 5700 7231 8931
0308 1491 3291 4402 5870 7451 8956
0505 1534 3380 4452 5876 7567 9032
0532 1718 3483 4496 5879 7580 9191
0584 1789 3516 4507 5902 7692 9411
0703 2113 3609 4597 5907 7840 9425
0722 2127 3667 4804 6021 7845 9486
0753 2218 3855 4821 6081 8012 9927
0807 2303 3879 4846 6428 8069
0965 2381 3894 4975 6436 8201
1057 2391 3932 4985 6495 8284
1083 2448 4085 5115 6580 8366
1118 2666 4217 5172 6608 8500

DAY - MANI SERIES Dr No:104
1st Prize Rs.50000/- 583638
2nd Prize Rs.7000/- 92518
3rd Prize Rs.3500/-
04145 06611 07998 22033 46399
47121 54234 54930 57029 78475
4th Prize Rs.200/-
0054 0064 2848 3307 4338 5883 6336
7117 7543 9062
5th Prize Rs.100/-
0344 1886 2591 4885 5371 6159 7670
9218 9227 9684
6th Prize Rs.50/-
0031 1322 3060 4140 5952 6921 8585
0034 1373 3182 4538 6027 6992 8601
0075 1385 3187 4598 6157 7262 8821
0147 1488 3203 4751 6353 7555 8851
0156 1953 3357 4830 6392 7713 8878
0223 1964 3575 4879 6449 7732 9185
0577 2110 3596 5165 6529 7955 9743
0587 2433 3677 5407 6634 8005 9819
0671 2549 3806 5601 6701 8114 9861
0833 2691 3822 5709 6724 8129 9884
0855 2722 3845 5746 6733 8160
0940 2730 3922 5819 6760 8266
1034 2859 3927 5875 6767 8374
1107 2936 3961 5903 6814 8387
1261 3055 4123 5913 6868 8393

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:24/06/24

DAY - KUMARAN SERIES Dr No:245
1st Prize Rs.50000/- 662447
2nd Prize Rs.7000/- 34998
3rd Prize Rs.3500/-
25516 30708 47280 56870 72487
74025 74077 82319 83074 97263
4th Prize Rs.200/-
0549 0995 1561 1579 3985 5277 5343
6403 7791 8908
5th Prize Rs.100/-
0641 1058 1458 1815 2055 4024 6903
7197 7918 8031
6th Prize Rs.50/-
0070 1578 3166 4432 5790 7710 9352
0120 1688 3202 4477 5946 7961 9384
0156 1697 3231 4566 6144 8126 9396
0275 1723 3263 4581 6307 8180 9420
0358 2054 3335 4723 6424 8221 9455
0443 2099 3412 4835 6447 8244 9727
0541 2495 3461 5107 6766 8257 9728
0627 2496 3597 5125 6863 8578 9816
0807 2526 3910 5225 6983 8686 9821
0857 2593 3926 5226 7018 8689 9936
1012 2611 3997 5240 7043 8854
1085 2962 4048 5263 7292 9080
1217 3040 4185 5360 7497 9157
1373 3087 4309 5386 7565 9257
1536 3104 4344 5673 7645 9332

DAY - VISHNU SERIES Dr No:245
1st Prize Rs.50000/- 237740
2nd Prize Rs.7000/- 56707
3rd Prize Rs.3500/-
09277 39161 41758 41996 49410
53332 63760 71859 83748 96618
4th Prize Rs.200/-
0468 0990 1716 3174 6372 6463 6762
7042 7137 9171
5th Prize Rs.100/-
1681 1945 2053 3586 3636 3865 4457
4786 5478 5561
6th Prize Rs.50/-
0032 1427 3039 5135 6318 7978 8967
0088 1457 3120 5148 6496 8039 9047
0148 1612 3277 5177 6525 8071 9332
0181 1644 3291 5222 6630 8165 9354
0233 1698 3606 5251 6667 8337 9640
0253 1877 3815 5347 6732 8348 9676
0542 2007 3966 5567 6851 8363 9695
0608 2159 4187 5642 6923 8431 9829
1010 2261 4232 5808 7016 8459 9874
1148 2386 4253 5940 7301 8657 9937
1163 2481 4298 5981 7341 8672
1211 2525 4307 6142 7587 8682
1218 2576 4365 6145 7697 8695
1266 2807 4427 6165 7803 8775
1420 2863 4651 6290 7891 8843

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:24/06/24

DAY - SWARNALAXMI SERIES Dr No:245
1st Prize Rs.50000/- 795513
2nd Prize Rs.7000/- 62426
3rd Prize Rs.3500/-
16483 27360 27951 49815 51855
62138 73547 84554 84845 95818
4th Prize Rs.200/-
3713 4359 4535 4949 4985 5505 5666
6129 6973 9404
5th Prize Rs.100/-
0257 0575 1824 2576 3724 5679 5912
6816 7049 9421
6th Prize Rs.50/-
0093 1617 3071 4127 5613 7150 9354
0123 1638 3215 4435 5665 7211 9518
0319 1644 3243 4619 5669 7552 9589
0392 1789 3311 4689 5761 7606 9627
0514 1821 3324 4714 5895 7944 9749
0664 1943 3478 4781 5919 8012 9750
0684 2194 3546 4926 5993 8051 9759
0935 2311 3571 4988 6006 8127 9784
0942 2439 3648 5198 6070 8244 9864
1175 2445 3771 5268 6144 8452 9940
1181 2493 3790 5338 6151 8642
1224 2563 3879 5345 6263 8653
1339 2624 3901 5375 6707 8754
1347 2805 3951 5399 6716 9138
1515 2926 3959 5524 7082 9237

DAY - LION SERIES Dr No:104
1st Prize Rs.50000/- 859981
2nd Prize Rs.7000/- 48954
3rd Prize Rs.3500/-
15116 26709 37825 48393 59338
61292 61774 72251 83574 94545
4th Prize Rs.200/-
0577 1375 2227 2560 3152 5239 6487
7079 7086 7721
5th Prize Rs.100/-
3805 4556 4704 4709 4726 5040 6313
6334 6707 7200
6th Prize Rs.50/-
0373 1523 3110 4442 5626 7969 9538
0378 1569 3253 4588 5774 7989 9552
0400 1721 3275 4677 5775 8040 9586
0415 1732 3418 4743 6004 8044 9601
0489 1867 3571 4837 6076 8318 9668
0624 1883 3686 4844 6085 8343 9735
0637 1976 3721 4957 6165 8386 9783
0815 2310 3793 5013 6695 8521 9892
1054 2329 3795 5062 6732 8530 9914
1133 2388 3798 5131 6763 8543 9984
1170 2550 3932 5191 7168 8756
1243 2759 4117 5218 7389 9079
1336 2854 4211 5572 7436 9195
1382 2911 4263 5574 7507 9474
1464 2988 4303 5593 7823 9488

# కొలువుదీరిన కొత్త సభ

>> ప్రమాణ స్వీకారాలకు సీనియర్ సభ్యులు రాధామోహన్‌సింగ్; ఫగ్గన్‌సింగ్ కులస్తేలు సహకరిస్తారని లోక్‌సభ సెక్రటేరియట్‌ప్రకటించింది. కాగా తొలిరోజు 280 మంది సభ్యులవరకూ ప్రమాణం చేయాల్సి ఉంది. అయితే అందరూ హాజరుకాలేదు. 26వ తేదీ స్పీకర్ ఎన్నికకు నామినేషన్లు వేస్తారు. 27న రాజ్యసభ కూడా ప్రారంభం అవుతుంది. 26నే పూర్తికాలపు స్పీకర్ ఎన్నిక తర్వాత సభా కార్యక్రమాలుయధావిధిగా సాగుతాయి లేదా తదుపరి తేదీకి వాయిదాపడతాయి. కాగా 27వ తేదీనే ఉభయసభలనుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. కాగా సోమవారంనుంచి ప్రారంభం అయిన సమావేశాలు వచ్చే జులై 3వరకూ కొనసాగుతాయి. రాష్ట్రపతి ప్రసంగానికి ధర్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలు వంటివి కొనసాగుతాయి. కాగా లోక్‌సభలో గంటకు 28 మంది ఎంపిలుప్రమాణం చేసేలా షెడ్యూలు ఖరారుచేసారు. తొలిరోజు 280 మంది తర్వాత రోజు మిగిలిన అందరిచేత ప్రమాణం చేయిస్తారు. ఉదయం 11నుంచి సాయంత్రం ఆరువరకూ ప్రమాణస్వీకరాలు జరుగుతాయి. స్పీకర్ ఎన్నిక, రాష్ట్రపతిప్రసంగం తర్వాత సభ వర్షాకాల సమావేశాలనిమిత్తం జులై 22వ తేదీ సమావేశం అవుతుంది. అప్పుడే కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం ఉంది.

**ప్యానెల్ చైర్‌పర్సన్లుగా హాజరుకాని విపక్ష సభ్యులు**

కాగా విపక్షాలకు సంబంధించి కాంగ్రెస్ సీనియర్‌సభ్యుడు కోడికున్నిల్ సురేష్‌నుకాదని మెహతాబ్‌ను ప్రొటెమ్‌స్పీకర్‌గా ప్రకటించడాన్ని ప్యానెల్ సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. అందువల్లనే విపక్షనేతలు సురేష్, టిఆర్‌బాలు, సుదీప్ బంధోపాధ్యాయ్‌లు నేటిప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్యానెల్ చైర్స్‌ర్సన్స్‌గా పాల్గొనలేదు. అంతేకాకుండా పార్లమెంటు ఆవరణలో ఇండియా కూటమి సభ్యులు పెద్ద ఎత్తుననిరసనకు దిగారు. ఎనిమిదిసార్లు ఎన్నికైన సురేష్‌ను కాదని బిజెపిరాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడిందని, ఎన్డీయే అనుసరిస్తునవిధానాలనువ్యతిరేకిస్తామని, రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతున్నదని కూటమి సభ్యులు తీవ్రనిరసన వ్యక్తంచేసారు. విపక్ష ఇండియా కూటమి ఎంపిలు పార్లమెంటు సముదాయంలోని పాతభవనం వద్ద కలుసుకుని అక్కడినుంచి కొత్తభవనం వరకూ ర్యాలీగా వచ్చారు. మొన్నటివరకూ మహాత్మాగాంధీ విగ్రహం ఉన్న ప్రాంతంలో రాజ్యాంగం చిరుప్రతులు చేతపట్టుకుని కొంతసేపు నిరసన ప్రదర్శనచేసారు. అనంతరం ఒకేసారి విపక్ష సభ్యులు లోక్‌షభలోకి వెళ్లారు. 293 మంది సభ్యులతో ఎన్డీయే పక్షం కొనసాగుతుంటే ప్రతిపక్ష ఇండియా కూటమికి 234 మంది సభ్యుల బలం ఉంది. వీరిలో కాంగ్రెస్‌బలం 99 మందివరకూ ఉన్నారు. అలాగే బిజెపికిఎ న్డీయే కూటమిలో 240 మందివరకూ మద్దతు ఉంది. దీన్నిబట్టిచూస్తే ప్రతిపక్షాలకు ఉపసభా పతి పదవి ఇవ్వాలన్న డిమాండ్ బలంగా వస్తోంది. లేనిపక్షంలో స్పీకర్ ఎన్నికకు ఏకాభిప్రాయసాధన వీలుపడదని, పోటీకి ఇండియా కూటమి అభ్యర్థిని దించాల్సిందేనని నేతలు నిర్ణయించారు. దీన్నిబట్టిచూస్తే 26వ తేదీ ప్రమాణస్వీకారాలుపూర్తయిన తర్వాత స్పీకర్ ఎన్నికపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# గనులు, ఎక్సైజ్ పూర్తి ప్రక్షాళన

>> 2040 సంవత్సరం వరకూ ఈ లైసన్స్ పునరుద్దరణ చేయడం జరుగుతుంది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ద్వారా రాష్ట్రంలో ఏర్పడిన నూతన ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజలకు స్వచ్ఛమైన పరిపాలన అందజేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో నూతన ఎక్సైజ్ విధానాన్ని రూపకల్పన చేసి, మద్యం లావాదేవీలు, డిస్టిలరీల నుంచి మద్యం పంపిణీ తదితర కార్యక్రమాలను అత్యంత పారదర్శకంగా అమలు చేయడం జరుగుతుందన్నారు.
అక్రమ ఇసుక రవాణాను నియంత్రించి, ప్రజావసరాల కనుగుణంగా ఇసుకను సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.అత్యంత కీలకమైన గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖలు తమకు కేటాయించడం ఒక గురుతర బాధ్యతగా భావిస్తూ, సమర్థవంతంగా పని చేసి, వాటి ద్వారా రాష్ట్ర ఖజానాకు పెద్ద ఎత్తున ఆదాయం చేకూర్చడానికి శాయశక్తులా కృషి చేస్తానని ఆయన తెలిపారు.
తమకు ఇటువంటి కీలకమైన శాఖలు అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి, మచిలీపట్నం నియోజకవర్గ ప్రజానీకానికి రాష్ట్ర ప్రజలకు శిరసాభినందనాలు చేస్తున్నట్లు తెలిపారు. నేడు రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన కొల్లు రవీంద్రను రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు గనుల శాఖ కార్యదర్శి డా. ఎన్. యువరాజ్ డైరెక్టర్ మైన్స్ ప్రవీణ్ కుమార్, ఎక్సైజ్ కమిషనర్ వివేక్ యాదవ్, డైరెక్టర్ చేతన్ ఇతర అధికారులు ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 25-06-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
చవితి రా.11.11,
శ్రవణం మ.2.32,
వర్జ్యం సా.6.17-7.47,
దు.ఉ.8.21-9.14, 2) రా.12.09-1.02
శుభసమయం : ఉ.6.20-7.20,
సా.5.30-6.35
రాహుకాలం : సా.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** ప్రయాణాలు లాభిస్తాయి. నూతన మిత్రులు పరిచయమై కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**వృషభం :** శ్రమధికం. పనులలో ఎదురైనా ఆటంకాలు తొలగుతాయి. జీవిత భాగస్వామి నుండి ధనలాభం.

**మిథునం:** అనుకోని అవకాశాలు మీ దగ్గరకు వస్తాయి. ముఖ్యవ్యక్తులను కలిసి సహాయం పొందుతారు.

**కర్కాటకం :** పూర్వపు మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. గృహనిర్మాణ ఆలోచనలు ఫలిస్తాయి.

**సింహం:** ఇంటర్వ్యూలలో తొందరపాటు వద్దు. వృత్తి వ్యాపారాలలో సమస్యలు ఎదురై చికాకులు పెట్టిన అధిగమిస్తారు.

**కన్య :** జీవిత భాగస్వామితో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**తుల :** మీలోని ప్రతిభాపాటవాలు వెలుగులోకి వస్తాయి. వివాహ యత్నాలు అనుకూలిస్తాయి.

**వృశ్చికం:** బంధువుల నుండి విలువైన సమాచారం అందుతుంది. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

**ధనుస్సు:** పనులు ఆటంకాలు ఎదురైనా సన్నిహితుల సహాయం అందుతుంది. ఆరోగ్య సమస్యలు కొంత వరకు తీరుతాయి.

**మకరం:** ఆర్థిక పరిస్థితి అంతత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది.

**కుంభం:** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**మీనం :** ప్రయాణాలలో తొందర పాటు వద్దు. వృత్తి, వ్యాపారాలలో ఏర్పడిన అవరోధాలు కొంత వరకు తొలగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## గుంతకల్లు-కర్నూలు మధ్య రద్దు చేసిన రైలు సర్వీసులను పునరుద్ధరించాలి

**- కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకోవాలి**

**గుంతకల్లు రైల్వే, జూన్ 24 ప్రభాతవార్త** రాష్ట్రంలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు-కర్నూలు-గుంతకల్లుల మధ్య రద్దు చేసిన రైలు సర్వీసులను తక్షణమే పునరుద్ధరించాలని ప్రయాణికుల కోరుతున్నారు. గతంలో గుంతకల్లు-కర్నూలు-గుంతకల్లు మధ్య నెంబర్ 77414/57467 పాసింజర్ రైలు సర్వీసులతోపాటు, గుంతకల్లు-కాచిగూడ- గుంతకల్లుల మధ్య 07671/70 రెండేసి చొప్పున పాసింజర్ రైలు సర్వీసులు తిరిగేవి. కోవిడ్-19 కారణంగా రైల్వే శాఖ ఈ రైళ్లను కూడా రద్దు చేసింది. కాలక్రమేణా గుంతకల్లు-కాచిగూడ-గుంతకల్లు రైళ్లను పునరుద్ధరించినప్పటికీ, గుంతకల్లు-కర్నూలు- గుంతకల్లు పాసింజర్ రైలు సర్వీసులను పునరుద్ధరించలేదు. సరికదా, హైదరాబాద్ డివిజన్ పరిధిలోని గద్వాల- మహబూబ్‌నగర్‌ల మధ్య జరుగుతున్న డబ్లింగ్/విద్యుత్ రైలు మార్గం పనులను సాకుగా చూపి వీటిని కూడా రద్దు చేశారు. దీంతో నిత్యం గుంతకల్లు-ద్రోణాచలం-కర్నూలు-గుంతకల్లు మధ్య రాకపోకలు సాగించే విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారస్తులు, దినసరి కూలీలు వివిధ వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున రైల్వే నిర్వహణ విభాగం అధికారులు ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కనీసం గుంతకల్లు-కర్నూలు-గుంతకల్లు మధ్య పాసింజర్ రైలు నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు.



# మంచిరోజులొస్తాయి.. భయపడొద్దు

**- కష్టాలను ధైర్యంగా ఎదుర్కొందాం**
**- మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి**

**పులివెందుల, జూన్ 24, ప్రభాతవార్త :** మనకు మంచిరోజులొస్తాయి, ఎవరూ భయపడకూడదని, కష్టాలను ధైర్యంగా ఎదుర్కొందామని మాజీ ముఖ్యమంత్రి, పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. పులివెందుల పర్యటనలో భాగంగా సోమవారం పట్టణంలోని తన కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్‌ను కలిసిన వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో ఎమ్మెల్యే జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో మనం చేసిన మంచి ఉందని, మనపట్ల ప్రజలకు విశ్వాసం ఉందన్నారు. మళ్లీ ప్రజల్లోకి వస్తానని, భవిష్యత్తు మనదేనని వైఎస్ఆర్‌సీపీ శ్రేణులకు జగన్ ధైర్యం చెప్పారు. వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, మాజీ నేతలతో కూడా చర్చించారు. కార్యకర్తలు, నాయకులు ఎవరూ అధైర్యపడవద్దని, పార్టీ అండగా ఉంటుందని, అందరం కలిసి కట్టుగా ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న కాలంలో ప్రతి కార్యకర్తకు తనతోపాటు వైఎస్ఆర్‌సీపీ తోడుగా ఉంటుందని, వైఎస్ జగన్ భరోసాఇచ్చారు. నిరంతరం ప్రజాశ్రేయస్సుకు అనుగుణంగా అడుగులు వేయాలని శ్రేణులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ఎమ్మెల్యే ఆకెపాటి అమర్‌నాథ్‌రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాసులు, కడప మేయర్ సురేష్‌బాబు, వైఎస్ మనోహర్‌రెడ్డి, వైఎస్ అభిషేక్‌రెడ్డి, జిల్లా, నియోజకవర్గంలోని ముఖ్యనేతలు పాల్గొన్నారు.

**- ఆప్యాయంగా పలకరింపు:** జగన్‌ను కలిసేందుకు జిల్లాలోని నలుమూలల నుండి భారీగా జనం తరలివచ్చారు. ఆప్యాయంగా పలకిరస్తూ వారి నుంచి వినతులు స్వీకరించారు. పులివెందులకు భారీగా తరలివచ్చిన వైఎస్ఆర్‌సీపీ శ్రేణులను ఓపికతో జగన్ పలకరించి సమస్యలు తెలుసుకున్నారు. ధైర్యంగా ముందుకు వెళ్లాలని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పులివెందులలోని క్యాంపు కార్యాలయం కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, ప్రజలతో కిక్కిరిసిపోయింది.

**- ముగిసిన వైఎస్ జగన్ పర్యటన :** మాజీ ముఖ్యమంత్రి, పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పులివెందులకు వచ్చి మూడు రోజుల పాటు అందుబాటులో ఉన్నారు. వైఎస్ఆర్‌సీపీ శ్రేణులు, అభిమానులతో ఆయన ఆప్యాయంగా పలకరిస్తూ వారి నుండి వినతులు స్వీకరించారు. జగన్‌ను కలిసేందుకు మూడు రోజుల పాటు ఉమ్మడి జిల్లాల నలుమూలల నుండి భారీగా అభిమానులు తరలివచ్చారు. సోమవారం మధ్యాహ్నం వరకు ప్రజాదర్బార్ నిర్వహించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఆయన సతీమణి భారతిలు ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా బెంగళూరులోని నివాసానికి చేరుకున్నారు.

**- ముఖ్య నాయకులపై ఆగ్రహం :** వైఎస్ఆర్‌సీపీ ముఖ్య నాయకులపై ఎమ్మెల్యే జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. పులివెందుల నియోజకవర్గం అభివృద్ధి కోసం కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని, కానీ కష్టపడిన వారికి కాకుండా వేరే వారికి పనులు కట్టబెట్టడం జరిగిందని పలువురు ఆరోపించడంతో ఈ విషయమై ముఖ్య నేతలను జగన్ మందలించినట్లు తెలుస్తోంది. అలాగే వందల కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్‌లో ఉంటే ఎందుకు తమ దృష్టికి తీసుకురాలేదని ఆ నేతలపై జగన్ అసహనం వ్యక్తం చేశారు.

# తిరుమల సమాచారం

## సుప్రభాత సేవనుండి ఏకాంతసేవ వరకు ఆలయంపై ఇఒ అవగాహన

**- భక్తులకు సమయపాలనపై ఆరా**



**తిరుమల.జూన్ 24ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో అనాదికాలం నుండి కొనసాగుతున్న స్వామివారి నిత్య కైంకర్యాలు, ఆర్జితసేవలు సుప్రభాత సేవనుండి ఏకాంతసేవ వరకు వివరాలను టిటిడి నూతన ఇఒ జె.శ్యామలరావు అవగాహన కల్పించుకున్నారు. స్వామివారి ఆలయం, చరిత్ర, విశిష్టత, వాస్తుశిల్పం, సంబంధిత విశేషాలపై సవివరంగా సమీక్షించారు. సోమవారం సాయంత్రం తిరుమలలోని గోకులం అతిధి గృహంలో జెఇఒలు వీరబ్రహ్మం, గౌతమి, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాధం, విఎస్ఒ నందకిశోర్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ2 జగదీశ్వర్‌రెడ్డి, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలిసి సమావేశం నిర్వహించారు. ఆలయ అధికారులు స్వామివారి సేవలు, దర్శన సమయం వివరాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్‌ద్వారా ఆలయ చరిత్ర, వైఖానస ఆగమం, జీయంగార్ల వ్యవస్థ, వివిధ ఆచార వ్యవహారాలు, నిత్య, వార, మాస ,వార్షిక సేవా కార్యక్రమాలు నిర్వహణపై అవగాహన కల్పించుకున్నారు. ఆలయంలో ఉదయం సేవలు, విఐపి దర్శనం, సర్వదర్శనం, ఆర్జితసేవలు ఇతర దర్శనాలు కల్పించే విషయంగా సమీక్షించారు. అమలవుతున్న దర్శనాల సమయం వివరాలను అడిగి తెలుసుకున్నారు. త్వరలో తిరుమల ఆల యంలో మరింత ప్రక్షాళన చేసి, సామాన్య భక్తులకు ఆలయంలోనికి చేరువగా వెళ్ళే మార్గాన్ని అన్వేషించి, వీలైనంత త్వరగా సంతోష దర్శనం చేయించనున్నారనేది తెలుస్తోంది.

## టిటిడి ట్రస్ట్‌లకు రూ.20లక్షలు విరాళం

**తిరుమల.జూన్ 24ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానమ్ నిర్వహిస్తున్న పథకాలు, ట్రస్ట్‌లకు దాతలు విరాళాలు సమర్పిస్తున్నారు. సోమవారం ఉదయం జార్ఖండ్‌కు చెందిన సరళ ఇంజనీరింగ్ లిమిటెడ్ సంస్థ యాజమాన్యం టిటిడి ట్రస్టులకు 20లక్షలు రూపాయలు డిడిలను విరాళంగా ఇచ్చారు. ఈ విరాళాల్లో ఎస్వీబిసి ట్రస్ట్‌కు 10లక్షలు, అన్నప్రసాదం ట్రస్ట్‌కు 10లక్షలు అందించారు. సంస్థ ప్రతినిధి రాఘవేంద్ర టిటిడి ఇఒ శ్యామలరావుకు డిడిలు అందజేశారు.



## వీలైనంత త్వరగా భక్తులకు స్వామి దర్శనం

**- రద్దీ సమయాల్లో క్యూలైన్లను నియంత్రించాలి: టిటిడి ఇఒ శ్యామలరావు**



**తిరుమల.జూన్ 24ప్రభాతవార్తప్రతినిధి:** దేశం నలుమూలల నుండి కలియుగవైకుంఠమ్ తిరుమలకు వస్తున్న భక్తులకు వీలైనంత వరకు గంటల తరబడి నిరీక్షణ లేకుండా, త్వరగా స్వామి దర్శనమ్ చేయించేందుకు ప్రణాళికలు రూపొందించే దిశగా టిటిడి ఇఒ జె.శ్యామలరావు పనితీరు సాగిస్తున్నారు. ఇప్పటికే వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లు, అదనపు క్యూలైన్లలో భక్తులు గంటల తరబడి నిరీక్షణ, భక్తుల ఇబ్బందులు గమనించిన ఇఒ తాజాగా సోమవారం తిరుమలలోని వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లలో కంపార్టుమెంట్లు, క్యూలైన్లు, నారాయణ గిరి ఉద్యానవనంలోని షెడ్లు, క్యూలైన్లను జెఇఒలు వీరబ్రహ్మం, గౌతమి, సివిఎస్ఒ నరసింహకిశోర్, విఎస్ఒ నంద కిశోర్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ2 జగదీశ్వర్‌రెడ్డితో కలసి తనిఖీ చేశారు. క్యూలైన్లలో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు, ఎంత సమయం వేచివుంటున్నారు,

ఎన్ని గంటలకు షెడ్లలోకి ప్రవేశించారు అనే వివరాలు ఆరాతీశారు. యాత్రికుల రద్దీని సమర్ధవం తంగా నిర్వహించాలని అధికారులకు నిర్ధేశం చేశారు. అంతేగాక క్యూలైన్లు కొంత ఇబ్బందికరంగా ఉండటాన్ని, భక్తులకు అన్న ప్రసాదాలు ఇచ్చే విధానం, అత్యవసర సమయాల్లో వెలుపలకు వచ్చే విధానాన్ని గమనించిన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ క్యూలైన్లలో మార్పులు చేయాలని ఇఒ ఇంజనీరింగ్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు.

## కొండపై వైఎస్సార్సీ నేతల మఠాలను స్వాధీనం చేసుకోవాలి :జనసేన

**తిరుమల.జూన్ 24ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమలకొండపై భక్తుల పేరుతో పలు మఠాధిపతులు, స్వామీజీలు నిర్మించిన మఠాలు వైసిపి నేతల చేతుల్లో ఉన్నాయని, వాటిని టిటిడి స్వాధీనం చేసుకోవాలని జనసేననేతలు డిమాండ్ చేశారు. తిరుమలలోని గోగర్భమ్‌డ్యామ్ సమీపంలో విశాఖ శారదాపీఠంకు చెందిన స్వరూపానందస్వామి మఠం అక్రమంగా నిర్మించారని, అంతేగాక అదనంగా స్థలం ఆక్రమించుకుని మరింతగా నిర్మాణలు చేశారని జనసేన నేతలు ఆరోపించారు. తిరుపతికి చెందిన జనసేన ఇన్‌ఛార్జి కిరణ్‌రాయల్, హరిప్రసాద్, లోకేశ్, జీవన్, సుమన్‌బాబు, కిషోర్, మంజుతో కలసి విశాఖ శారదాపీఠం మఠం, ఇతర మఠాలను తనిఖీ చేశారు. తిరుమలలో స్వరూపానందస్వామి నిబంధనలను, చట్టాన్ని అతిక్రమించి స్టార్ హోటళ్ళను తలపించేలా కొండపై అక్రమంగా కట్టడాలు నిర్మించారని ఆరోపించారు. వైసిపి నేతలు మఠాల పేరుతో పెద్ద ఎత్తున భక్తులను దోపిడీ చేస్తున్నారని, అక్రమ కట్టడాలకు పాల్పడుతున్నారన్నారు.



వీటన్నిటినీ జనసేన అడ్డుకుని అక్రమ కట్టడాలను తొలగించేలా టిటిడి ఇఒ శ్యామల రావు దృష్టికి తీసుకెళతామన్నారు. మఠాలు నిర్వహిస్తున్న వారు మాత్రం కొండపై భక్తుల వద్ద పెద్దఎత్తున దోపిడీకి పాల్పడు తున్నారని కిరణ్ ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అవినీతి అక్రమాలను అడ్డుకుని నియంత్రిస్తుందన్నారు.

## గవర్నర్ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన డా. హరి జవహర్‌లాల్

**విజయవాడ జూన్ 24 ప్రభాతవార్తప్రతినిధి:** గవర్నర్ కార్యదర్శిగా నియమితులైన ఎల్ఎఫ్‌బి, ఐఎమ్ఎస్ డిపార్ట్‌మెంట్ సెక్రటరీ డా.ఎం.హరి జవహర్‌లాల్ నియమితులయ్యారు.ఈ నేపథ్యంలో ఆయన సోమవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ కార్యదర్శిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పనిచేసి,మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బదిలీ అయిన అనిల్ కుమార్ సింఘాల్ స్థానంలో డా.హరి జవహర్ లాల్ నియమితులయ్యారు. సోమవారం రాజ్‌భవన్‌కు చేరుకున్న డా.హరి జవహర్‌లాల్‌కు గవర్నర్ సంయుక్త కార్యదర్శి పి.ఎస్. సూర్యప్రకాష్, ఉప కార్యదర్శి పి. నారాయణ స్వామి, గవర్నర్ ఎడిసిలు మేజర్ దీపక్ శర్మ, శ్రీ ఎన్.వి రామాంజనేయులు స్వాగతం పలికారు. అనంతరం శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం అర్చకులు డాక్టరు హరి జవహర్‌లాల్‌కు ఆశీర్వచనం అందజేశారు. రాజ్‌భవన్ అధికారులు, సిబ్బంది డాక్టర్ హరి జవహర్‌లాల్‌ను కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా హరి జవహర్‌లాల్ మాట్లాడుతూ గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నశీర్‌గా ఆధ్వర్యంలో వారి కార్యదర్శిగా బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తానని స్పష్టం చేసారు.



గవర్నర్ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరిస్తున్న డా. హరి జవహర్‌లాల్

## బిజెపిలో చేరాల్సిన కర్మ, అవసరం నాకు లేదు

**- వైఎస్సార్సీ ఎంపి పి.మిథున్‌రెడ్డి**



**విజయ వాడ, జూన్ 24, ప్రభాత వార్త ప్రతినిధి:** భారతీయ జనతా పార్టీలో చేరాల్సిన కర్మ, అవసరం తనకు లేదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు సభ్యుడు పి.మిథున్‌రెడ్డి అన్నారు.రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా పార్లమెంట్‌లో తాను పనిచేస్తానని తెలిపారు. లోక్‌సభ సభ్యునిగా ప్రమాణం చేసేందుకు పార్లమెంట్ సమావేశాలకు హజరైన మిథున్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ రాజంపేట ప్రజల మద్దతుతో మూడోసారి ఎంపీగా ఎన్నికయ్యానన్నారు. హ్యాట్రిక్ విజయాలతో పార్లమెంటులో అడుగుపెట్టడం సంతోషంగా ఉందన్నారు. మా పార్టీ అధినేత వైఎస్ జగన్‌కు ధన్యవాదాలన్నారు. జాతీయ,రాష్ట్ర ప్రయోజనాలు ఉండే బిల్లులకు మద్దతిస్తామన్నారు.రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా ఉంటే వ్యతిరేకిస్తామన్నారు. బిజెపిలో నేను చేరతానంటూ కూటమి నేతలు మైండ్‌గేమ్ ఆడుతున్నారన్నారు.గతంలో తాను విపక్షంలో ఉన్నప్పుడు ఇదే రకమైన ప్రచారం చేసారన్నారు.వైఎస్ జగన్ నన్ను సొంత తమ్ముడిలా భావిస్తారన్నారు.తిరిగి తమ పార్టీకి పూర్వవైభవం జగన్ నేతృత్వంలో వస్తుందన్నారు. రాజంపేటలో అత్యధికంగా రహదారులు నిర్మించిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు.మేము ప్రజలకు మంచి చేసామన్నారు.జగన్‌ను ప్రజలు ఇప్పటికి మాట మీద నిలబడే నేతగా అభిమానిస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలకు తమ ప్రభుత్వం షరతులు పెట్టలేదన్నారు.

కచ్చితంగా అతి కొద్ది కాలంలోనే ప్రజలు చంద్రబాబు మోసాన్ని గ్రహిస్తా రన్నారు. మళ్ళీ, మళ్ళీ తాము రాష్ట్ర ప్రయోజ నాలకే కట్టుబడి ఉన్నామని చెబుతున్నా మన్నారు. ఆ దిశలోనే తమ పార్టీ పార్ల మెంటులో వ్యవహరిస్తుందన్నారు.

## కసాయి భర్తను కడతేర్చిన భార్య

**శ్రీకాకుళం, జూన్ 24 ప్రభాతవార్త ప్రతినిధి** కన్న కొడుకును హతమార్చడన్న కోపం.. గతంలో తననే అనుమానిస్తూ వేధించాడన్న కక్ష కలిసి భర్తనే హత్య చేసేందుకు ఓ భార్యను ప్రేరేపించాయి. ఫలితంగా కొంక్ర కుప్పయ్య (55) అనే వ్యక్తి హత్యకు గురయ్యాడు. ఎచ్చెర్ల మండలం కుప్పిలి గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి జరిగిన ఈ దారుణానికి సంబంధించి పోలీసులు, గ్రామస్తుల కథనం ప్రకారం కుప్పిలి గ్రామానికి చెందిన కుప్పయ్య ఆదివారం రాత్రి ఇంటి డాబాపై నిద్రిస్తున్న సమయంలో అతని భార్య హరమ్మ (51) అర్ధరాత్రి సమయంలో కత్తితో అతనిపై దాడి చేసి తీవ్రంగా గాయపర్చడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. తర్వాత నిందితురాలు నేరుగా పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయింది. ఆమె ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు గ్రామానికి వెళ్లి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కుప్పయ్య, హరమ్మలకు నలుగురు సంతానం. ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. కాగా కుప్పయ్యకు భార్య ప్రవర్తనపై గతం నుంచి అనుమానం ఉండేది. పలుమార్లు ఆ విషయంలో భార్యను నిలదీసి గొడవలు పెట్టినా సొంత కుటుంబ సభ్యులు, ఊరిపెద్దలు తన భార్య హరమ్మనే సమర్ధిస్తూ తనను మందలించడాన్ని తట్టుకోలేకపోయాడు.దాంతో కుటుంబం మొత్తాన్ని అంతం చేయాలనుకున్నాడు. ఏడాది క్రితం జూన్ 27న అర్ధరాత్రి ఇంటిలో అందరూ నిద్రిస్తున్న సమయంలో కుప్పయ్య సరుగుడు తోటలు నరికే కత్తితో తొలుత పెద్దకుమారుడు తాతారావుపై దాడి చేసి నరికేశాడు. ఈ అలికిడికి మెలకువ వచ్చిన మిగతా కుటుంబ సభ్యులు అడ్డుకోవడానికి ప్రయత్నించినా ఏ మాత్రం వెనక్కి తగ్గని కుప్పయ్య రెండో కొడుకు కామరాజుపై దాడి చేసి గాయపరిచాడు. దాంతో భయాందోళనతో మిగతావారు కేకలు పెట్టడం, చుట్టుప్రక్కల వారు పెద్దసంఖ్యలో చేరుకోవడంతో కుప్పయ్య పారిపోయాడు. రంగంలోకి దిగిన పోలీసులు కొద్ది రోజుల్లోనే అతన్ని అరెస్ట్ చేసి జైలులో పెట్టారు. కేసు విచారణలో ఉండగానే కొన్ని నెలల క్రితం బెయిల్‌పై విడుదలయ్యాడు. కానీ స్వగ్రామమైన కుప్పిలికి వెళ్లకుండా కుటుంబాన్ని పట్టించుకోకుండా శ్రీకాకుళం నగరంలోని కూలి పనులు చేసుకుంటూ గడపసాగాడు. ఈ తరుణంలో కుప్పిలిలో జరిగే అసిరితల్లి అమ్మవారి పండుగలు ఉత్సవాల్లో పాల్గొనేందుకు కుప్పయ్య స్వగ్రామానికి వచ్చి ఇంటిలోనే ఉండడం ప్రారంభించాడు. అయితే పండుగలు పూర్తి అయినా కుప్పయ్య ఇంటి నుంచి కదలకపోవడాన్ని భార్య హరమ్మ ప్రశ్నించింది. తాను శ్రీకాకుళం తిరిగి వెళ్లనని ఇక్కడే ఉంటూ వ్యవసాయ పనులు చేసుకుంటానని కుప్పయ్య స్పష్టం చేశాడు. కానీ భర్త ఇంట్లో తనతో పాటు ఉండడం హరమ్మకు ఏమాత్రం ఇష్టం లేదు. గతంలో అనుమానాలతో తనను వేధించడం, అభ్యంతరం చెప్పిన కుమారుడిని హతమార్చాడన్న కారణంతో భర్త తమతో కలిసి ఉండడం హరమ్మకు ఇష్టం లేదు. దాంతో అర్ధరాత్రి నిద్రిస్తున్న కుప్పయ్యపై దాడి చేసి హతమార్చింది. స్వయంగా వచ్చి లొంగిపోయిన హరమ్మ ఇచ్చిన సమాచారం ప్రకారం సీఐ రామచంద్రరావు, పోలీస్ సిబ్బంది కుప్పిలి గ్రామానికి వెళ్లి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. వివరాలు సేకరించి మృతదేహాన్ని పోస్టుమార్టంకు పంపారు. కేసు నమోదు చేసారు.

## మృత్యుంజయస్వామికి అభిషేకాలు



**శ్రీకా ళ హస్తి, జూన్ 24 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వ రాలయం సోమవారం మృత్యుంజయ స్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు. ఆలయంలో మృత్యుంజయ లింగానికి విశేష ప్రాధాన్యత ఉంది. కష్ట కాలంలోనూ, కరువు కరాళ నృత్యం చేస్తున్న సమయంలోనూ మృత్యుంజయస్వామికి విశేష పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు.దాంతో శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు.కాగా ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతు దోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్య కళ్యాణం, మృత్యుంజయస్వామికి అభిషే కాలతో పునీతమౌతుంది. శ్రీకాళహస్తీశ్వ రాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది. ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆధ్మాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసారు.



# కొండపై హాకర్ల రాజ్యం!

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామికి తమ కష్టాలు చెప్పుకుని మొక్కులు తీర్చుకుందామని వచ్చే భక్తులకు హాకర్ల దోపిడీ ఎక్కువైంది. ఎంతో భక్తిభావంతో... పవిత్రమైన మనసుతో తిరుమలకు చేరుకున్న భక్తులను అక్కడా ఇక్కడా అనిగాకుండా కొండపై కాలుమోపగానే వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌ల నుండి స్వామివారి దర్శనం చేసుకుని వెలుపలకు వచ్చిన తరువాత ఆలయం పరిసరాల్లో హాకర్లు పలురకాలుగా వెంటపడి ఇబ్బందులు పెడుతున్నారు. వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ పరిసరాల్లో అనధికార హాకర్లు తమ ఇష్టారాజ్యంగా తయారై శీతల పానీయాలు, తినుబండరాలు, చివరకు స్వామి వారి పూజకు వినియోగించే వెండి వస్తువులు కూడా భక్తులకు బలవంతంగా అంటగడు తున్నారంటే వారి దోపిడీ ఏ పాటిదో అర్థమ వుతుంది. గత ఐదేళ్ళలో హాకర్లు ఎక్కువై వ్యాపారాల్లో గొడవలకు దిగి హత్యాయత్నాలకు పాల్పడిన ఘటనలు జరిగాయి. ఏకంగా సిఆర్ఒ, షాపింగ్ కాంప్లెక్స్ ప్రాంతాల్లో కూడా హాకర్లు ఘర్షణలు చోటుచేసుకున్నాయి. గత ఏడాది ఏకంగా ఆలయ ఉత్తరమాఢవీధిలో ఇద్దరు హాకర్లు గొడవకు దిగిన ఉదంతం తెలిసిందే. ఇలా హాకర్లను కట్టడిచేయడంలో టిటిడి విజిలెన్స్ గానీ, పోలీసులు గానీ సాహసం చేయడం లేదంటే రాజకీయ ఒత్తిళ్ళు భయం తోనేననేది వాస్తవం. హాకర్లను, అనధికార హాకర్లను కట్టడిచేయాలని రెండురోజుల క్రిందట తెలుగుదేశం పార్టీ తిరుపతి ఇన్‌ఛార్జి సుగుణమ్మ, తిరుమల కమిటీ నాయకులు రాజుయాదవ్, వెంకీ రాయల్ కలసి ఏకంగా టిటిడి ఇఒకు ఫిర్యాదు చేశారు. తిరుమల పవిత్ర పుణ్యక్షేత్రానికి ప్రతిరోజూ లక్షమంది వరకు భక్తులు వస్తున్నారు. ఇలా వస్తున్నవారిలో సర్వదర్శనం భక్తులు 40వేలమందివరకు ఉంటున్నారు. ఆన్‌లైన్‌లో ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు కలిగిన భక్తులు 25వేలమంది వరకు ఉంటారు. క్యూకాంప్లెక్స్ వద్దకు చేరుకుంటే సాంప్రదాయ దుస్తులు ధరించకపోతే పంచలు విక్రయాలు అధికార లైసెన్స్ ఉన్న వ్యాపారులే చేయాలి.

### అనధికార వ్యాపారాలపై కొరడా ఝుళిపిస్తారా?

# ఈ షాప్‌లపై విజిలెన్స్ దాడులు!

**- నిషేధిత సిగరెట్లు స్వాధీనం**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 24, ప్రభాతవార్త :** నిషేధిత పొగాకు ఉత్పత్తుల అక్రమ విక్రయాలపై విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల బృందం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో ఆకస్మిక దాడులు నిర్వహించి నిషేధిత సిగరెట్లను స్వాధీన పర్చుకున్నారు. నిందితులపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాల ప్రకారం.. నిషేధిత పొగాకు ఉత్పత్తుల అక్రమ విక్రయాలకు సంబంధించి విశ్వసనీయ సమాచారం మేరకు పట్టణంలోని వివిధ ప్రాంతాలలోని మూడు షాపులపై విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు, రెవెన్యూశాఖ, లీగల్ మెట్రోలజీ అధికారులు, కమర్షియల్ టాక్స్ అధికారులతో కలిసి సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. స్థానిక గొల్లగూడెంలోని రామకృష్ణ వీధిలో గల ఎంఎస్ నిషిక ఎంటర్‌ప్రైజెస్‌ను తనిఖీ చేసి ఏడు బ్రాండ్లకు చెందిన బ్రాండెడ్ కాని నిషేధిత సిగరెట్లు సుమారు రూ.14,33,600ల విలువైన వాటిని స్వాధీన పర్చుకున్నారు. తాళ్లరేవుకు చెందిన నున్నా వెంకట బుచ్చిరాజు గుంటూరుకు చెందిన వెంకట్ అనే వ్యక్తి నుంచి సిగరెట్ల ను సేకరించి, తన అల్లుడు ఎస్వీఆర్ఎన్ఎస్ సోబిత్ ద్వారా నిషిక ఎంటర్‌ప్రైజెస్ వ్యాపార ప్రాంగణంలో ఉంచి రిటైల్‌గా స్థానిక వ్యాపారులకు విక్రయిస్తున్నాడని అధికారులు తెలిపారు.సదరు షాపు నందు గల సిగరెట్ ప్యాకెట్లపై చట్టబద్ధమైన వివరాలను ప్రకటించనందుకు లీగల్ మెట్రాలజీ అధికారులు ఎల్ఎం యాక్ట్ - 2009 క్రింద నమోదు చేశారు.



అలాగే యర్రమిల్లి వారి వీధిలో గల మెస్సర్స్ వరలక్ష్మి జనరల్ మర్చంట్స్‌ను తనిఖీ చేసి బ్రాండెడ్ కాని హార్బర్ గోల్డ్, గోల్డ్ ఫిల్టర్, గోల్డ్ విమల్ మొదలగు నిషేధిత సిగరెట్ ప్యాకెట్లను గుర్తించారు.

వార్త

పేద జనానికి తిండి తిప్పలు సమకూర్చినప్పుడే నిజమైన నాగరికత ఉన్నట్టు లెక్క.

-జాన్సన్

# ప్రకృతితో పరాచకాలొద్దు!

విశ్వవ్యాప్తంగా మానవ తప్పిదాల వల్లనే విపత్తులు ఒకదానివెంట ఒకటి తోసుకువస్తున్నాయి. అపార ఆస్తి, ప్రాణ నష్టాలకు కారణాలవుతున్నాయి. వాతావరణంలో తలెత్తుతున్న అనూహ్యమైన మార్పులు ప్రకృతి వైపరీత్యాలకు దారి తీస్తున్నాయి.ఇందుకు తప్పు పట్టాల్సింది, నిందించాల్సింది మానవుడినే. పర్యావరణ విధ్వంస చర్యలే ఈ బీభత్సానికి, విపత్తులకు కారణాలవుతున్నాయని ఎన్నో అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా పర్యావరణ వినాశనం వల్ల వ్యవసాయరంగంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. పర్యావరణాన్ని కాపాడుకోకపోతే మానవుడి మనుగడ భవిష్యత్తులో ప్రశ్నార్థకంగా మారుతుందని ఎందరో పర్యావరణ శాస్త్రవేత్తలు, ప్రేమికులు దశాబ్దాల తరబడి పదేపదే ఆందోళన వ్యక్తం చేస్తున్నా పట్టించుకునే నాథుడే లేకుండా పోయాడు. పర్యావరణాన్ని కాపాడడం అటుంచి తూట్లు పొడవడం దురదృష్టకరం. అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు చేపడుతున్న కొన్ని కార్యక్రమాలు పర్యావరణానికి చేటుతెస్తున్నాయి. ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాల నుంచి మొదలు పెడితే కొండలు తొలచి రహదారుల నిర్మాణాలు, నగరీకరణ పేరుతో ప్రపంచవ్యాప్తంగా కోట్లాది ఎకరాల పంట పొలాలను జనావాసాలుగా మార్చడం ఒకటేమిటి ఎన్ని విధాలుగా పర్యావరణానికి నష్టం చేయగలుగుతారో అన్ని మార్గాల్లో చేసే నిత్యం అన్వేషణ కొనసాగుతూనే ఉన్నది. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం భారత్‌లో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా దేశంలోని సహజవనరులపై ఒత్తిడి విపరీతంగా పెరుగుతుందని ప్రధానంగా అటవీ సంపద అత్యంత వేగంగా కనుమరుగైపోతున్నదని స్పష్టంచేసింది. బొగ్గు గనులు, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, పరిశ్రమలు నదీలోయ ప్రాజెక్టుల కోసం యధేచ్ఛగా అడవులను నరికివేస్తున్నారు. ఇలాంటి కారణాలు ఎన్నో పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్నాయి. మరొకపక్క అడవుల నరికివేత కార్యక్రమం విపరీతంగా పెరిగిపోయింది. ఇలా ప్రకృతితో మనిషి ఆటలాడుకుంటుంటే అందుకు ప్రతీకగా ప్రకృతి కూడా తీవ్రంగా స్పందిస్తున్నది. పర్యావరణ సమతుల్యం దెబ్బతిన్న కారణంగా సకాలంలో వర్షాలు కురవకపోవడం, కురిస్తే ఒకేసారి, ఒకే ప్రాంతంలో కుంభవృష్టిగా కురవడం ఇటీవల కాలంలో పెరిగిపోతున్నది. అంతేకాదు వరదలు, తుఫాన్లతోపాటు భూకంపాలు కూడా తరచుగా చోటు చేసుకుంటున్నాయి. ప్రపంచవ్యాప్తంగా యేటా లక్షలాది మంది ఈ ఉపద్రవాలతో ప్రాణాలు వదులుతుంటే కోట్ల సంఖ్యలో బాధితులుగా మారుతున్నారు. మరెందరో రోగపీడితులు అవుతున్నారు. ఇక ఆస్తుల నష్టం గురించి చెప్పాల్సిన పనిలేదు. పాలకులు తీసుకుంటున్న ముందు జాగ్రత్త చర్యలతో ప్రాణ, ఆస్తుల నష్టం కొంతవరకు నియంత్రించగలుగుతున్నారు. మొన్న ఆ మధ్య చైనాలో ప్రకృతి సృష్టించిన విలయం ఇందుకు సజీవ సాక్ష్యంగా చెప్పొచ్చు. ఆర్థికంగానో, సాంకేతికపరంగానో ఎన్నో రంగాల్లో సాటిలేని అభివృద్ధి సాధించామని విర్రవీగే చైనీయులు కూడా ప్రకృతి ముందు తలవంచక తప్పలేదు. వెయ్యి సంవత్సరాల చరిత్రలో ఎన్నడూలేని విధంగా చైనాలోని సెంట్రల్ ప్రావిన్స్‌లో 2021లో ఒక్కరోజే ఏకంగా457.5 మిల్లీమీటర్ల కుంభవృష్టి కురిసింది. ఎల్లో నది ఉగ్రరూపు దాల్చి ముంచెత్తివేసింది. ప్రజాజీవనం అస్తవ్యస్తమైంది. ఒక్క చైనాయే కాదు ప్రపంచంలోని అనేక దేశాలు ఈ పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. భారత్‌లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. చిన్న, చితక వానలకే దేశంలోని అనేక నగరాల పరిస్థితి అస్తవ్యస్తంగా మారుతున్నది. ముంబాయి నగరానికి ప్రతి వర్షాకాలంలోనూ వరద ముంపు తప్పడం లేదు. రోజుల తరబడి జనజీవనం స్తంభించిపోతున్నది. అలాగే తుఫాన్ల బారి నుంచి తీర ప్రాంతాలు తప్పించుకోలేకపోతున్నాయి. దివి సీమలో గతంలో సంభవించిన తుఫాను సిరిధాన్యాలతో తులతూగే ఆ ప్రాంతం శవాల సీమగా మార్చేసింది. ఇప్పటికీ ఆ బీభత్సం గురించి కథలుకథలుగా చెప్పుకుంటారు. 1993లో మహారాష్ట్రలోని లాథూర్ భూకంపం ఎన్నో కుటుంబాలను చిదిమేసింది. 2004లో సునామీ, ఇలా ఎన్నో వైపరీత్యాలు అతలాకుతలం చేస్తున్నాయి. ఉత్తరా ఖండ్ పరిస్థితి అంచనాలకే అందదు. వరదలు ఎప్పుడు ఏ రూపంలో వస్తాయో, భూకంపాలు ఎప్పుడు ముంచు కొస్తాయో చెప్పలేని పరిస్థితి. తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే వాతావరణంలో అంచనా వేయలేని పరిస్థితులు నెలకొన్నాయి. ఈసారి ఖరీఫ్ ఆశాజనకంగా ఉంటుందని, సకాలంలో వర్షాలు కురుస్తాయని అటు పంచాంగ శాస్త్ర కర్తలు, ఇటు వాతావరణ శాస్త్రజ్ఞులు అందరూ అంచనా లు వేసారు. అందుకు తగ్గట్టుగానే రోహిణికార్తెలో వర్షాలు కురియడంతో చాలా ప్రాంతాల్లో జొన్న, మొక్కజొన్న, వేరుశనగ లాంటి మెట్టపంటలతో పాటు వరి వేసుకునేందుకు నారుమళ్లు కూడా తయారు చేసుకున్నారు. నైరుతి రుతుపవనాలు అదిగో వస్తున్నాయి, ఇదిగో వస్తున్నాయని, కేరళకు వచ్చేశాయంటూ పదేపదే చెప్పారు. అయితే ఏమైందోఏమోకానీ ఆ వర్షాలు అడ్రసు లేకుండాపోయాయి. వానల సంగతి అటుంచి ఉష్ణోగ్రతలు పెరిగిపోయాయి. రోహిణికార్తెలో ఉండాల్సిన ఎండలు మృగశిర కార్తెలో విజృంభించాయి. వడగాల్పులతో మరణాలు చోటుచేసుకుంటున్నాయంటే ఉష్ణోగ్రత ఏస్థాయిలో ఉందో ఊహించుకోవచ్చు. ఏదిఏమైనా పర్యావరణాన్ని పరిరక్షించేందుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాల్సిన తరుణమిది. ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా మానవ జీవనమే ప్రశ్నార్థకంగా మారుతుంది.

వాగ్దానం చేయడానికి వెనుకాడే వ్యక్తి చేసిన వాగ్దానాన్ని తప్పక నిలబెట్టుకుంటాడు.



డబ్ల్యు.ఎమర్సన్

ఇరవైయేళ్ల వయసుంటేనే యువకుడి కింద లెక్కకాదు. ప్రపంచంలో ఎక్కడ అన్యాయం జరిగినా స్పందించే వారే యువకులు.



థామస్ ఫుల్లర్

## ప్రజావాక్కు



### అవును అది గౌరవ సభ

ఇది గౌరవ సభ అని నూతన శాసనసభ నిరూపించింది. ఆంధ్రప్రదేశ్ కొత్త శాసనసభ కొలువు తీరిన వాతావరణం పరిశీలిస్తే ప్రజాస్వామ్య దేవాలయం ఇంకా పవిత్రంగా నూతన సభలోఉండటం చాలాసంతోషం. మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత శాసనసభ్యుడు జగన్మోహన్ రెడ్డిపై సభ చూపిన గౌరవం, మర్యాద గతశాసనసభకు పూర్తి భిన్నంగా ఉంది.గతసభలో ప్రతిపక్ష సభ్యులను వేధించిన విధానం, చంద్రబాబు, సతీమణిని, కుటుంబ సభ్యులను అవమానపరిచిన తీరు మనసులో పెట్టుకొని ప్రస్తుత ప్రతిపక్ష సభ్యులను, జగన్‌ని అవమానపరచడం కానీ, మాటలు, నినాదాలతో ఎటువంటి గలాభా చేయవద్దని చంద్రబాబు తమ సభ్యులకు సూచించడం వారి హుందాతాన్ని ప్రజాస్వామ్యదేశాలయాన్ని గౌరవించడం ఎంతో గొప్ప చర్య.

-డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి, రామగిరి వీధి, నల్గొండ

### రైళ్ల రద్దుతో అవస్థలు

ఈస్ట్‌కోస్ట్ రైల్వే పరిధిలోని వాల్తేరు రైల్వే డివిజన్‌లో వేలాది మంది నిత్యం ప్రయాణించే పేరొందిన రైళ్లను రద్దు చేస్తున్నారు. రైల్వేశాఖ ఆదాయమే ప్రధానమన్నట్టుగా వ్యవహరిస్తోంది. అధిక ఆదాయంవచ్చే వందే భారత్‌రైళ్ల నడపడం పైనే శ్రద్ధ చూపిస్తోంది. దక్షిణ మధ్య రైల్వేకు చెందిన విజయవాడ డివిజన్‌లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, భద్రతాపరమైన తనిఖీలు నిర్వహిస్తున్నారంటూ యేడాది కాలంగా సామాన్యులు ప్రయాణించే ప్రసిద్ధ రైళ్లను రద్దు చేస్తున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వపెద్దలు సాధారణ ప్రయాణీకుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పూర్తిస్థాయిలో రైళ్ల నడిచేలా చర్యలు తీసుకోవాలి.

-గొనప అప్పన్న, విశాఖపట్నం

### ఆటోలలో భద్రత ప్రశ్నార్థకం

విద్యార్థులను బడికి చేర్చే ఆటోలలో భద్రత ప్రశ్నార్థకంగా మారింది. ఆటోడ్రైవర్ల అత్యాశతల్లిదండ్రులను ఆందోళనకు గురిచేస్తోంది. ఒక్కొక్క ఆటోలో కనీసం పది నుంచి పన్నెండుమంది విద్యార్థులరు కుక్కేస్తున్నారు.ఆటో సమాచారాన్ని సంబంధిత పాఠశాలలకు తల్లిదండ్రులే అందించాలి. స్కూల్ యజమాన్యాలు, సిబ్బంది కూడా వారి స్కూళ్లకు ఎక్కువ మంది పిల్లలను తీసుకువచ్చే ఆటోలను అనుమతించకూడదు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### పన్నుల మోత

గత కొంతకాలంగా కేంద్రప్రభుత్వం వారు దాదాపు ప్రతి వస్తువుపై పన్నుల మోత మోగిస్తుండటంతో సామాన్య ప్రజలు బేజారెత్తిపోతున్నారు. ముఖ్యంగా ప్యాక్ చేయని వస్తువులను మినహాయిస్తే ప్యాకింగ్ అయిన ప్రతివస్తువుపై కేంద్రప్రభుత్వం ఎడాపెడా జిఎస్టీ విధిస్తూ సామాన్య ప్రజల అరకొర ఆదాయంపై చాలా తీవ్రస్థాయిలో కొరడా ఝుళిపిస్తుండటంతో వారు దిక్కుతోచనిపరిస్థితులలోకి నెట్టివేయబడుతున్నారు. ఒక విడ్డూరమైన, విచిత్రమైన విషయం ఏమంటే విదేశాలలో సంపన్నులు, ధనవంతులు చెల్లించే పన్నులతో సామాన్యులు అభివృద్ధి సాధిస్తుంటే, మనదేశంలోనేమో సామాన్యుల నుంచి వసూలు అయిన పన్నులతో ధనికులు మరింత సంపన్నులుగా అభివద్ధి చెందుతుండటం కడుశోచనీయం. అంటే మనదేశంలోని సామాన్యుల స్థితిగతులు ఇతరదేశాలతో పోలిస్తే చాలా అధ్వాన్నంగా, కడు దయనీయంగా ఉంటున్నాయి. మన దేశంలో బ్యాంక్‌పాస్ బుక్ తీసుకోవాలన్నా 18శాతం జిఎస్టీ వడ్డన తప్పదు.

-బుగ్గన మధుసూదనరెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### మాతృభాషపై మక్కువ

నిజాయితీగా మాట్లాడితే మాతృభాష వద్దు అన్నా అందరికీ వస్తుంది. పూర్వంరోజుల్లో బ్రాహ్మణులు పంతుళ్లు,కర్ణాలు ఇళ్లకి వెళ్లి ఎక్కాలు, శతకాలు, వారు సంస్కృతంలో మాట్లాడితే చాలా బాగుంటుందనే భావనతో వారి భాష నేర్చుకోవాల్సిన అవసరం సామాన్య ప్రజలకు పల్లె ప్రజలకు ఉండేది. ఇప్పుడు వాటి అవసరంలేదు. ప్రతిఇంట్లో చదువుకునే వాళ్లు పెరిగినారు.మాతృభాష మాట్లాడగలరు.అనుమానం ఏమీలేదు. లగ్జరీస్ లైఫ్ గడపడానికి ఎదుటి వాళ్లను మోసం చేయడానికి మాత్రమే ఇంగ్లీష్ భాష మాట్లాడడం అవసరం. నిజానికి ఇప్పుడు అవసరమైనది అందరూ మాట్లాడవలసిన భాష హిందీ.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

### పెరిగిపోతున్న నేరాలు

ఇటీవల కాలంలో కొన్ని చోట్ల మనదేశంలో నేర ప్రవృత్తి ప్రజలలో పెరగడం ఆందోళనకరం. చిన్నచిన్న విషయాలకే ఆత్మహత్యలు చేసుకోవడం లేకపోతే హత్యలు చేయడం, అమ్మాయిలను వేధించడం చూస్తుంటే మనదేశ పరిస్థితి ఇలా కావడం బాధాకరం.రాజకీయ నాయకులు డబ్బులు ఖర్చుపెట్టి, ఎలక్షన్లలో గెలిచి పదవులు పొంది, తిరిగిడబ్బు సంపాదన కొరకే ఆలోచిస్తున్నారు. ఇటువంటి నేరాల మీద ఫోకస్ పెట్టడం లేదు.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# పోలీసులకు ప్రాథమిక సూత్రాలు

**చట్టానికి మాత్రమే జవాబు దారులం అన్న ప్రాథమిక సూత్రాన్ని ఎట్టి పరిస్థితులలో విస్మరించకూడదు. అక్రమ అరెస్టులు, మితిమీరిన జోక్యం, చట్టాన్ని దాటి ప్రవర్తించటం లేనప్పుడు పోలీసుల మంచితనాన్ని సమాజం గుర్తిస్తుంది. ప్రభుత్వం చట్టప్రకారం చెప్పే విధులను నిర్వర్తించాలేకానీ చట్టాలను ఉల్లంఘించే విధులు నిర్వర్తించే బాధ్యతను కాదని చెప్పే నైతికత, ధైర్యం ఉన్నప్పుడే రాజకీయ నాయకులు, పాలకులు పోలీసుల పారదర్శకతకు గౌరవం ఇవ్వడమే కాకుండా చట్టాలను వారు కూడా పాటించడం, చట్ట ప్రకారం ప్రభుత్వం నడవడం బాధ్యతగా నిర్వహిస్తారు.**



రావులపాటి సీతారాంరావు

ఎన్నికలు ముగిసిన వేళ పోలీసులు ఒకే ఒక మౌలికసూత్రాన్ని ఆలంబనగా చేసుకొని రాజ్యాంగ బద్ధంగా విధులను నిర్వహించడం ఇక నుంచైనా మొదలు పెట్టే ప్రజలు సంతోషిస్తారు. పోలీసుల విధులను గౌరవిస్తూ సహకారం అందించడానికి ప్రయత్నిస్తారు. ఆ ఒక్క మౌలిక సూత్రం ఏమిటంటే పోలీసులు చట్టానికి మాత్రమే జవాబుదారీగా ఉండటమే. అయితే కొందరు మేధావులు 'మరి ప్రభుత్వానికి పోలీసుల జవాబుదారీతనం ఉండదా? అని తెలివిగా అడగవచ్చు. పోలీసులు చెప్పాల్సిన జవాబు 'తప్పకుండా' అని మాత్రమే! ఎందుకంటే ప్రభుత్వాలు చట్టబద్ధంగా ప్రజాస్వామ్యం పరధులలో ప్రజల అభీష్టం మేరకు అంటే ఓటు ద్వారా వచ్చినవే! ప్రభుత్వాలూ చట్టానికి జవాబుదారీగా ఉండక తప్పదు. మరి పోలీసులు చట్టాలను కాదని అక్రమ అరెస్టులు ఎందుకు చేస్తున్నారు? పోలీసులు (కొంతమంది) జవాబుగా ప్రభుత్వం శాసిస్తున్నది. అందుకే సక్రమం అనుకొని ఆ అరెస్టుల్లాంటివి చేస్తున్నాం అని చెబుతున్నారు. ప్రభుత్వం చట్టప్రకారం పోలీసులను శాసిస్తే విధి నిర్వహణలో భాగంగా పోలీసులు చేయక తప్పదు. అలా కాకుండా చట్టపరిధిని అతిక్రమించి శాసనాలను ఉల్లంఘించే చర్యలను వారి స్వలాభం కోసం చేయమంటే చేయడం కుదరదు అని విధుల నిర్వహణలో భాగంగా చెప్పక తప్పదు. పోలీసులు చట్టాలను అమలు చేయడానికి నియమించబడ్డవారు.ఉల్లంఘించడానికి కాదు. ఈ ప్రస్తావనా, విశ్లేషణా ప్రస్తుత పరిస్థితులలో పోలీసులు తమ పరధులు దాటి,చట్ట ఉల్లంఘనకు తలపడ్తుండటం వల్ల చేయక తప్పడం లేదు. వాస్తవాలు, చట్టాలూ, విధులూ అన్నీ ఒక పేజీలో భాగమే! ఆ పేజీనే పోలీసులు పదేపదే గుర్తు చేసుకోవాలి.సుప్రీంకోర్టు 2024 ( మే నెలలో ప్రజల స్వేచ్ఛకు సంబంధించి కీలకమైన తీర్పులు ఇచ్చింది. మొదటగా ఒక తీర్పును పరిగణనలోకి తీసుకున్నప్పుడు ముద్దాయిని కస్టడీలోకి, చార్జిషీటు వేయకముందు కొన్ని క్రిమినల్ కేసులలో తీసుకోవాల్సిన అవసరం లేదని స్పష్ట పరిచింది. కింది కోర్టులు ఈ జడ్జిమెంటులోని డైరెక్టివ్‌ను ఆచరిస్తే, నిజంగా కేసులు దర్యాప్తు చేసే పోలీసులకు పెద్ద ఊరట లభిస్తుంది. అరెస్టు రాద్ధాంతాన్ని సృష్టించే రాజకీయ నాయకుల నోళ్లకు తాళాలు వేసినట్లు అవుతుంది. ప్రతి ముద్దాయినీ అరెస్టు చేసే అవసరం లేదన్న ప్రాథమిక సూత్రం నిజాయితీగా పోలీసులు ఆచరిస్తే సగం బెడద తగ్గుతుంది. ప్రజలు పోలీసులతో సన్నిహితంగా మెలిగే అవకాశాలు మెండవుతాయి. పోలీసులు చట్టాన్ని అమలుపరుస్తుండటం కేవలం ప్రజల రక్షణ కోసమే. ముద్దాయి శిక్షించబడేంతవరకూ, అమాయకుడిగానే పరిగణించక తప్పదని చట్టం చెబుతున్నది. రెండవ తీర్పు అరెస్టు ముందుకు రాతపూర్వకంగా ఎందుకు అరెస్టు చేయవలసి వస్తున్నదో కారణాలు అరెస్టు చేయబడు



తున్న వ్యక్తికి తెలపాలి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 22ను ఉటంకిస్తూ ఈ విషయాన్ని వెల్లడించడం జరిగింది. పిఎంఎల్‌ఏ (ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్)కు సంబంధించిన ఈ తీర్పులో ఈ నిబంధన స్పష్టపరచబడి ఉంది. ఆర్టికల్ 22(1) ప్రకారం అరెస్టు చేయబడ్డ వ్యక్తి అరెస్టుకు కారణాలు కస్టడీ ముందుకానీ తర్వాత కానీ తెలపక తప్పదు. చార్జిషీట్ వేసేటప్పుడు ముద్దాయిని కోర్టులో హాజరు పర్చాల్సిన అవసరం లేదని కూడా చట్టాలు చెబుతున్నాయి. పోలీసులతో ప్రజలకు కానీ, పోలీసులకు ప్రభుత్వాలతో కానీ పేచీ వచ్చేది ఈ అరెస్టుల మూలంగానే అని చెప్పక తప్పదు. అక్రమ అరెస్టులు ఎవరో చెప్పారని, ఎవరినో సంతోషపర్చడానికో పోలీసులు తలపెట్టే పోలీసుల వృత్తి ధర్మాన్ని అతిక్రమించినట్లే. కేవలం ప్రజలను ఇబ్బంది పెట్టడానికి పోలీసులు అన్న భావనను తొలగించాల్సిన అవసరం పోలీసు శాఖకుఉంది. పోలీసులు 'రక్షకులు' మానత్రమే అన్నఆలోచనను వారి నడవడిక ద్వారా,చేతల ద్వారా చట్టప్రకారం విధులు నిర్వర్తించడం ద్వారా,ప్రజలకు బలం కలిగించే అవకాశాన్ని, వారికి దగ్గరయ్యే అవకాశాన్ని పోలీసులు వృత్తి ధర్మాన్ని చట్టాలనూ మర్చిపోవడం వల్ల కోల్పోతున్నారు. సంఘంలో చట్టాలను కఠినంగా పోలీసులు కేవలం 10శాతం మంది వ్యక్తుల మీద మాత్రమే అమలు పర్చాల్సిన అవశ్యకత ఉంది. మిగతా 90 శాతం ప్రజలకు పోలీసులతో సంబంధాలు కేవలం నామమాత్రంగానే ఉంటాయి. చిన్న చిన్న పెట్టీ కేసులలో మరీ కఠినంగా వ్యవహరించడం ఈనాటి సమాజం హర్షించదు.వారిలో చాలా మందికి చట్టాలు ఏమిటో, ఏవిధంగా వాటిని పోలీసులు అమలు పర్చాలనో, విద్యాబుద్ధులు నేర్చుకోవడం వల్ల తెలుసుకోగలుగుతున్నారు. అందుకే పోలీసుల ప్రవర్తనను నిశితంగా పరిశీలించడమేగాకుండా విచక్షణారహితంగా పోలీసులు ప్రవర్తిస్తే గర్హిస్తున్నారు. పోలీసులు ఆ విషయాన్ని గమనంలోకి తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రజలకు మేలు చేసేపోలీసు వ్యవస్థగా మారాలంటే పోలీసులు విధాయకంగా కొన్నినిబంధనలను పాటించక తప్పదు. స్నేహపూర్వకంగా పోలీసు స్టేషన్‌కు వచ్చేవారితో మెలగడం చాలా అవసరం. ఫ్రెండ్లీ పోలీసు అనిమాటల్లో చెప్పడంకాదు చేతల్లోచూపాలి. సివిల్ తగాదాల్లో, ఆస్తుల తగాదాల్లో తలదూర్చటం కూడదని చట్టాలు చెబుతున్నాయి. అలాంటి తగాదాలు శాంతి భద్రతలకు భంగం కలిగించే ప్రమాదం ఉన్నప్పుడే జోక్యం చేసుకోవాలి.ప్రస్తుతం పోలీసుల అనవసర జోక్యం (అనేక కారణాల వల్ల) వారికి చెడ్డపేరు తెస్తుంది. చట్టానికి మాత్రమే జవాబు దారులం అన్న ప్రాథమిక సూత్రాన్ని ఎట్టి పరిస్థితులలో విస్మరించకూడదు. అక్రమ అరెస్టులు, మితిమీరిన జోక్యం, చట్టాన్ని దాటి ప్రవర్తించటం లేనప్పుడు పోలీసుల మంచితనాన్ని సమాజం గుర్తిస్తుంది. ప్రభుత్వం చట్టప్రకారం చెప్పే విధులను నిర్వర్తించాలేకానీ చట్టాలను ఉల్లంఘించే విధులు నిర్వర్తించే బాధ్యతను కాదని చెప్పే నైతికత, ధైర్యం ఉన్నప్పుడే రాజకీయ నాయకులు, పాలకులు పోలీసుల పారదర్శకతకు గౌరవం ఇవ్వడమే కాకుండా చట్టాలను వారు కూడా పాటించడం, చట్ట ప్రకారం ప్రభుత్వం నడవడం బాధ్యతగా నిర్వహిస్తారు. ●

# రుణమాఫీతో రైతులంతా సాఫీ



సాదం వెంకట్

ఎవరన్నా మంచి పని చేస్తే ఆ రుణం తీర్చలేంది అంటాం. అరచేతిలోకూర పెడితే ఆరునెలలు గుర్తు ఉంటది అంటారు. కూరకే ఆరు నెలలు గుర్తు పెట్టుకుంటే అధికారం అనే మహా అవకాశం ఇచ్చిన రైతుల రుణమాఫి 66 లక్షలనుంచి 26 లక్షలకు కుదించాలనుకోవటం, అసమంజస అడ్డంకులు రేషన్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకాలు పెట్టాలనుకుంటేఎలా? వ్యతిరేకతను అనుకూలం చేసుకోవడమే జీవితం. పాలన వ్యవస్థ కూడా అంతే. అలా చేస్తే మీ పురోగమనాన్ని చేతులారా తిరోగమానపర్చన్నట్లే వ్యతిరేకతకు స్వాగతం పలికినట్లే. హామీలు వాగ్దానాల వల్ల అందనత అధికారాన్ని ఇస్తే ఎక్కినా తొక్కుతాము అంటే చరిత్ర క్షమించని దాఖలాలే ఎక్కువ. కొంత వెనుకా ముందుఅంతే. పెడతానంటే ఆశ కొడతానంటే భయం అనే చందంగా రుణమాఫీ చేస్తారనే ఆశతో సగానికి సగం తగ్గిస్తారనే భయంతో రుణమాఫీ కోసం అన్నదాతలు కళ్లల్లో ఒత్తులు వేసుకుని ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వ తీరు గందరగోళ అగమ్య గోచరంగా ఉంది.ప్రభుత్వం రుణమాఫీ కోసం అధికారులతో రివ్యూ మీటింగుల కన్నా నేరుగా ప్రజల నుంచే తెలుసుకోవడం మంచిది. ఎన్నికల ప్రచారంలో అధికారానికి వచ్చే నెల రోజులు ముందు వరకు కాంగ్రెస్ ఈ రోజే రుణం తీసుకోండి అధికారానికి వచ్చిన వెంటనే రద్దు చేస్తామని ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఈ ఆరు గ్యారంటీలు కాకుండా 130కిపైగా ప్రజలకు హామీలిచ్చారు. వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీల కోసం ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకుంది. ప్రజల్లోకి ఆశలు రేకెత్తించింది. ఆరు నెలలు అయినా మోక్షం లేకపోవడంతో ప్రజలు ఆలోచనలో పడ్డారు. దానికి ప్రభుత్వం ఎన్నికలు రావడం తదితర కారణాలు చెబుతుంది. ఈ ఆరు గ్యారంటీలు కాకనే 130 హామీలు ఇచ్చారు. నేడు ప్రధానంగా రైతుల్లో వ్యవసాయ రుణమాఫీ గురించి విపరీతంగా చర్చ జరుగుతుంది. ఎప్పుడెప్పుడా అని రైతులు ఎదురుచూస్తున్నారు. రుణమాఫి చేసేందుకు ప్రభుత్వం మల్లగుల్లాలు పడుతున్నట్లు కనిపిస్తుంది. వాస్తవానికి ప్రభుత్వానికి ఇబ్బందులు ఉన్న





మాట కూడా వాస్తవమే. రైతు రుణమాఫీలో కొన్ని లోటుపాట్లు ఉన్నది వాస్తవమే. ఉద్యోగులకు, టాక్స్ పేయర్స్ కి భూస్వాములకు, ఎమ్మెల్యే, ఎంపిల తదితరులకు రద్దు చేయడం సమంసజమే. ప్రభుత్వ ఖజానాలో డబ్బులేదు కనుక ఐదు ఎకరాల నిబంధన పెడితే కూడా పెట్టండి. కానీ పనిలో పనిగా రేషన్‌కార్డు, పట్టాదారు పాసుపుస్తకం ఉండాలని సవాలక్ష సాంకేతిక కారణాలు చూపడం సమంజసం కాదు. పేదరికమే ప్రధాన నిబంధనగా ఐదు ఎకరాల భూమి క్రైటీరియగా తీసుకుని రుణమాఫీ చేయాలి. రుణమాఫీ చేస్తేనే రైతులు ఆర్థికంగా సాఫీ అవుతారు. ప్రభుత్వానికి సహకరిస్తారు. ఎన్నికల ముందు నోటికొచ్చిన హామీలు ఇచ్చి అమలు చేయకపోతే సమంజసంగా ఉండదు. కానీ రేషన్‌కార్డు పట్టాదారు పాసుపుస్తకం ఉన్నోళ్లకే ఇస్తాం అనడం వ్యతిరేక చర్య అవుతుంది. పెడితే ఐదు ఎకరాలు నిబంధన పెట్టండి. దానితో పేదరికమే గిటురాయిగా ఉంటుంది. ఇంకా ఏ నిబంధనలు అవసరం లేదు. రేషన్‌కార్డుకు దరఖాస్తు చేసుకొని ఆరు నెలలు అవుతుంది. అవి ఇవ్వకుండా ఆ కార్డు కావాలని నిబంధన ఎలా పెడతారు. ఇది ఎలా ఉంది అంటే వ్యాపారాల్లో ప్రకటనలో పెద్ద ఆడ్ ఇచ్చి చిన్నగా టర్మ్స్ అండ్ కండిషన్స్ ఆప్లై అన్నట్టుగా ఉంది. ఈ నిబంధనల తీరు పేదరికం ఆధారంగా ఐదు, ఆరు ఎకరాలు నిబంధన పెట్టొచ్చు. మొన్నటిదాకా కెసిఆర్ 66 లక్షలాది మందికి ఏ నిబంధనలేకుండా ఇచ్చారు. దాన్ని సగానికిపైగా కుదించుతానంటే ప్రతిపక్షాలు దుమ్ము ఎత్తిపోస్తాయి. రైతుల్లో కాంగ్రెస్ వ్యతిరేకత మూట కట్టుకుంటుంది. ఈ నిబంధనలు పెట్టి సగానికిపైగా రుణమాఫీ ఇవ్వమని ఓటు అడగలేదుగా అని పౌరసమాజం నుండి ప్రశ్నలు ఎదుర్కోవాల్సివస్తోంది. 1980 తర్వాత ప్రాంతీయ పార్టీల హావా పెరిగింది. జాతీయ పార్టీలు, ప్రాంతీయ పార్టీల స్థాయికి కుదించబడ్డాయి. దాంతో కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వాల శకం ఏర్పడింది. అక్కడ స్థానం సంపాదించుకోవడం కోసం ప్రాంతీయ పార్టీలు ఒకరికిమించి ఒకరు ప్రజలను ఆకర్షించడం కోసం వాగ్దానాలు చేస్తుంటారు. సహజంగా ప్రజలు హామీలకు ఆకర్షితులై ఓట్లువేస్తుంటారు. కాంగ్రెస్ రుణమాఫీ అందులో భాగమే. ఇంతకుముందు కాంగ్రెస్‌కి కమ్యూనిస్టులు ఇతర చిన్నచితక పార్టీలు నామమాత్రపు పోటీ ఉండేది. అందుకే కాంగ్రెస్ సుదీర్ఘకాలం అధికారంలో ఉంది. వాగ్దానాలు హద్దుమీరి అమలు చేయలేనిస్థితికి పార్టీలు దిగజారుతున్నాయి. అందువల్ల చెప్పింది ఒకటి చేసేది మరొకటి అనే స్థితికి నెట్టబడుతున్నాయి. ●

# ఆ సమస్యల చీకటి జీవోకు మూడేళ్లు!

దాసరి శంకర్

రాష్ట్రంలో పరిపాలన సౌలభ్యం కోసమని ఉద్యోగులు ఉపాధ్యాయుల కేటాయింపులో భాగంగా గత ప్రభుత్వం ఆగమేఘాల మీద డిసెంబరు 6-2021 సంవత్సరంలో రాష్ట్రపతి ఉత్తర్వులు 317వ జీవోను తేవడం జరిగింది. నూతన జోన్ల విభజనలో భాగంగా స్థానికత అనే అంశాన్ని మర్చిపోయి కేవలం సీనియార్టీకి పెద్దపీట వేసి అనేక సమస్యలను కేంద్ర బిందువుగా తయారు చేసుకుంది అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం. ఏ స్థానికత కోసమైతే ఏ ఉద్యోగాల కోసమైతే నీళ్లు, నిధులు నియామకాల కోసం 60 యేళ్ల సుదీర్ఘపోరాటంతో అలసిపోయిన తెలంగాణ ప్రజానీకానికి అప్పటి కాంగ్రెస్ కేంద్రప్రభుత్వం నుంచి శుభవార్తఅందించి, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చింది. ఇకనైనా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వస్తే ఉద్యోగుల జీవితాలు మారుతాయి అనే ఆశతో తెలంగాణ ఉద్యమ సమయంలో భాగంగా తెలంగాణ సకలజనుల సమ్మె సైరన్, పెన్‌డౌన్, అనేక కార్యక్రమాలు చేసిన ఉద్యోగులకు బిఆర్ఎస్ ప్రభుత్వం తీరని అన్యాయం చేసింది. 317వ జీవోతో ఉద్యోగులను నమ్మించి వెనక నుండి జీవితంలో ఊహించని వెన్నుపోటు పొడిచింది.ఎవరి స్థానంలో వారు ఉండి సాఫీగా ఉద్యోగం చేసుకుంటున్న క్రమంలో ఆ రోజు రాత్రికిరాత్రే నూతనజోన్ల విభజనుల పేరుతో ఉద్యోగుల మొబైల్ నెంబర్‌కి ఆర్డర్ కాపీలను రాత్రికిరాత్రే సిద్ధం చేసి బదలీల ఆర్డర్ కాపీలను పంపివ్వడం తెలంగాణలోని ఉద్యోగ లోకమంతా ఒకేసారిగా ఉలికిపడింది. 317 చీకటి జీవోను గత బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకురావడంతో అన్యాయంగా మా స్థానికతను మేము జీవితాంతం కోల్పోవాల్సిందేమోనని కొంత మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు మనస్థాపంతో అకాల మరణం చెందారు. గత ప్రభుత్వ పాలకుల వల్ల 317 జీవోతో అనేక మంది ఉద్యోగులు వందల కిలోమీటర్ల దూరప్రాంతాలకు వెళ్లవలసి వచ్చింది. ఈ జీవోవల్ల బాధిత ఉద్యోగుల బతుకులు చీకటిగా మారాయి. అందుకే ఇప్పటికీ ఈ 317 జీవోను చీకటి జీవోగానే పిలుస్తున్నారు. ఆనాడు ఈ 317 జీవో రావడం వలన ఉద్యోగులు ఒక చోట, కుటుంబ సభ్యులు మరొక్క చోట, గుట్టకొక్కరు, పుట్టకొక్కరైనారు. అయినప్పటికీ బాధిత ఉద్యోగులం ప్రభుత్వ పేరును నిలబెట్టడం కోసం అనేక పథకాలు అమలుపరచడంలో భాగంగా కృషి చేశారు. 317 జీవో రావడంతో మేము మనోధైర్యానికి గురికాకుండా కుటుంబాలను విడిచిపెట్టి మరీ, ఉద్యోగ నిమిత్తం ప్రతిరోజు వందల కిలోమీటర్ల మేరకు సుదీర్ఘప్రాంతాలకు నిత్యం ప్రయాణం చేసి ఉద్యోగాన్ని కాపాడుకుంటున్నారు. గత మూడు సంవత్సరాల నుండి ఇప్పటివరకు నిత్యం ప్రయాణం చేయడం ద్వారా శారీరక, మానసిక, సమస్యలతో బాధపడుతూ బలవంతంగా విధులను నిర్వహిస్తున్నారు. ఈ 317 జీవో వలన వేలాది ప్రభుత్వ ఉద్యోగులు స్థానికతను కోల్పోవడాన్ని గుర్తించిన కాంగ్రెస్ పార్టీ 317 జీవో సమస్యను పరిష్కరిస్తామని 2023 సంవత్సరంలో జరిగిన శాసనసభ సాధారణ ఎన్నికల సమయంలో వారి ఎన్నికల





మేనిఫెస్టోలో పొందుపర్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తిరిగి మీ స్థానికతను మీకు కల్పిస్తామని హామీ ఇవ్వడం వల్ల 317 జీవో బాధిత ఉద్యోగులు వారి వంతుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మద్దతు ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడం కోసం రాష్ట్ర ప్రభుత్వం 317 జీవో సవరించడానికి ముగ్గురు రాష్ట్ర మంత్రులతో కూడిన ఒక సబ్ కమిటీని నియమించి నూతన వెబ్‌పోర్టల్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఇలా వెబ్‌పోర్టల్‌ను క్రియేట్ చేయడం వలన బాధిత ఉద్యోగులలో ఆశలు చిగురించాయి. కాంగ్రెస్ ప్రభుత్వం తప్పక 317 జీవోను ఉద్యోగులను ఇచ్చిన హామీని నిలబెట్టుకుందని ఉద్యోగుల్లో ఆనందం స్పష్టంగా కనబడుతుంది. సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం బాధిత ఉద్యోగులకు స్థానికతను కల్పించాలని సబ్ కమిటీ పలుమార్లు సమావేశమై తీర్మానం చేసుకొని ఒక నూతన వెబ్‌పోర్టల్ ఏర్పాటు చేసి బాధిత ఉద్యోగుల నుండి ఈ నెల 14వ తేదీ నుంచి 30వ తేదీ వరకు దరఖాస్తులు సమర్పించుకోవాలని కోరడం జరిగింది.ఆ వెబ్‌పోర్టల్ ద్వారా ఉద్యోగుల నుండి అప్లికేషన్లను తీసుకోవడం కోసం ఆ వెబ్ పోర్టల్‌లో గ్రౌండ్‌లో మెడికల్, స్పౌజ్, మ్యూచువల్, అదర్స్ అనే ఆప్షన్‌తోపాటు స్థానికత అనే ఆప్షన్ పొందుపరిచారు. స్థానికత అనేఆప్షన్‌లో ఉద్యోగి ఒకటో తరగతి నుంచి ఏడో తరగతి వరకు ఎక్కడ చదువుకొని ఉంటే ఆ జిల్లా, ఆజోన్, ఆ మల్టీజోన్, కిందికి వస్తారని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఒకపక్క ఈ ప్రక్రియ అంత జరుగుతున్నప్పటికీ మరోపక్క అన్ని శాఖలలో సాధారణ బదలీలు చేపట్టాలనే కొత్త అంశం తెరమీదికి కొన్ని ఉద్యోగసంఘాల నాయకులు, కొన్ని శాఖల లీడర్లుతీసుకురావడం వలన 317జీవో బాధిత ఉద్యోగుల్లో ఆందోళన మొదలైంది. 317వ జీవోను పరిష్కరించడానికి ప్రభుత్వం కృషిచేస్తున్న క్రమంలో 317జీవో బాధిత ఉద్యోగుల మీద విషంచిమ్మడానికి కొంతమంది ఉద్యోగ సంఘాల లీడర్లు కొన్నిశాఖల యూనియన్ నాయకులు, సాధారణ బదలీలు చేపట్టాలని ప్రభుత్వాన్ని ఒత్తిడి చేశారు. ఇప్పటికీ చేస్తున్నారు. ఇలా ప్రభుత్వాన్ని ఒత్తిడిచేయడం వలన విద్యాశాఖలో, మొదటిసారిగా ఉపాధ్యాయుల్లో ఇప్పటికే సాధారణ బదలీలు చేపట్టారు. ఉపాధ్యాయుల్లో కూడా 317వ జీవో స్థానికత సమస్య ఇప్పటికీ అలాగే ఉన్నప్పటికీ కూడా కొంత మందిగుర్తింపు కలిగిన ఉద్యోగసంఘాల లీడర్లవల్లప్రభుత్వం విద్యాశాఖలో సాధారణ బదలీలు చేపట్టడం బాధాకరం, కొంతమంది ఉద్యోగ సంఘాల లీడర్లు సాధారణ బదలీలు వెంటనే చేపట్టాలని ప్రతిరోజూ రాష్ట్ర సచివాలయానికి పరుగులు పెడుతున్నారు.ప్రభుత్వం అన్ని శాఖలలో సాధారణ బదలీలు కొంత సమయం వరకు వేచి ఉండి, ముందుగా 317వ జీవోను పరిష్కరించి బాధిత ఉద్యోగులందరికి తిరిగి స్థానికతను కల్పించినట్లయితే ప్రస్తుతంరాష్ట్రంలో ఉన్న ఖాళీలను 317వ జీవో బాధిత ఉద్యోగులతో భర్తీ చేసినట్లయితే బాధిత ఉద్యోగులందరికీ తగిన న్యాయం జరుగుతుందని బాధిత ఉద్యోగులందరూ కోరుకుంటున్నారు. ఇకనైనా ప్రభుత్వం 317వ జీవో బాధిత ఉద్యోగుల సమస్యను గుర్తించి త్వరలోనే బాధిత ఉద్యోగులకూ సొంత జిల్లాలకు, సొంత జోన్లకు సొంత మల్టీజోన్లకు బదలీ చేసిన తర్వాతే అన్ని శాఖలలో సాధారణ బదలీలు చేపట్టాలి. ఒకవేళ ప్రభుత్వం సాధారణ బదలీలు చేపట్టినట్లయితే 317వ జీవోతో బదలీపై వెళ్లిన ప్రస్తుతం ఉన్న ఆఖాళీలు దక్కకుండాపోతాయని జీవో బాధిత ఉద్యోగులందరూ భయాందోళన చెందుతున్నారు. ●

# శక్తిమంతమైన పార్టీగా బిజెడి

## రాజ్యసభ సభ్యులతో ఒడిశా మాజీ సిఎం



**భువనేశ్వర్,జూన్ 24:** రాజ్యసభలో పటిష్టమైన శక్తివంతమైన పార్టీగా కొనసాగాలని మనం ఎవ్వరికీ మద్దతు ఇవ్వవద్దని ఒడిశా మాజీ సిఎం నవీన్ పట్నాయక్ తన ఎంపిలకు ఉద్భోదించారు. పార్టీనుంచి కొనసాగుతున్న తొమ్మిది మంది రాజ్యసభ ఎంపిలతో ఆయన సోమవారం సమావేశం అయ్యారు. వచ్చే పార్లమెంటు సమావేశాల్లో మనం శక్తివంతమైన బిజెడి ఎంపిలుగా కొనసాగాలని ఆయన సూచించారు. సమావేశాలు ఈనెల 27వ తేదీనుంచి ప్రారంభం కానున్నాయి. సమావేశంలో పట్నాయక్ మాట్లాడుతూ రాష్ట్రప్రయోజనాలకు ప్రాధాన్యతనిచ్చే అంశాలను ఎక్కువ ప్రస్తావించాలని సూచించారు. సమావేశం తర్వాత ఎంపి సస్మిత్‌పాత్రా మాట్లాడుతూ బిజెడి ఎంపిలు ఈసారి కేవలం అంశాలపై మాట్లాడటమే కాకుండా అవసరమైతే బిజెపి ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వంపై ఒడిశా ప్రయోజనాలు నిర్లక్ష్యంచేస్తే పోరాటంచేస్తామని చెప్పారు. ఒడిశాకు ప్రత్యేక హోదా ఇవ్వాలన్న డిమాండ్‌తోపాటు మొబైల్ కనెక్టివిటీ సామర్థ్యం పెంచడం, బ్యాంకు శాఖలు ఎక్కువగా లేకపోవడం వంటి వాటిని లేవనెత్తాలని నిర్ణయించినట్లు చెప్పారు. అలాగే బొగ్గుపై ఇచ్చే రాయల్టీని సమీక్షించాలని, గత పదేళ్లుగా ఒకే రాయల్టీ కొనసాగుతోందని, దీనివల్ల రాష్ట్రానికి భారీ నష్టం కలుగుతోందని చట్టపరంగా వచ్చే వాటాను సాధించుకోలేకపోతున్నామని చెప్పారు.

పార్లమెంటులో ఒడిశా ప్రజల హక్కుల పరిరక్షణకు పోరాటంచేసే శక్తివంతమైన పార్టీగా బిజెడి సభ్యులు కొనసాగాలని నవీన్ పట్నాయక్ సూచించారని సస్మిత్ పాత్రా చెప్పారు. బిజెడి గతంలో కొనసాగించిన వైఖరినే ఇపుడు కూడా కొనసాగిస్తుందని, బిజెపిఆధ్వర్యంలోని ప్రభుత్వానికి ఇకపై ఎలాంటి మద్దతు ఉండదని కేవలం ప్రతిపక్షంగా మాత్రమే కొనసాగుతామని చెప్పారు. ఒడిశా ప్రయోజనాలకోసం ఏస్థాయికయినా వెళతామన్నారు. బిజెపికి మద్దతిచ్చే ప్రశ్నేలేదని బిజెడి అధ్యక్షుడు పటిష్టమైన శక్తివంతమైన ప్రతిపక్షంగా కొనసాగాలనే సూచించారన్నారు. ఒడిశా డిమాండ్లను నిర్లక్ష్యంచేస్తే ఖచ్చితంగా పోరాడతామని చెప్పారు. రాజ్యసభలో బిజెడికి తొమ్మిది మంది ఎంపిలున్నారు. అయితే ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో ఒక్కస్థానం కూడా సాధించలేకపోయింది. 1997లో పార్టీ ఆవిర్భవించిన తర్వాత మొట్టమొదటిసారి పార్టీ భారీ నష్టం చవిచూసింది.

రాష్ట్రంలో కూడా బిజెడి అధికారం కోల్పోయింది. 24ఏళ్ల బిజెడి పాలనను ఈసారి బిజెపి చేజిక్కించుకుంది. గడచిన కొన్నేళ్లుగా బిజెడి పార్లమెంటులో కొన్ని అంశాలపై బిజెపికి మద్దతివ్వలేదు. అయితే 2019, 2024లో అశ్వినివైష్ణవ్ రాజ్యసభకు ఎన్నికయ్యేందుకు మాత్రం సహకరించింది. మెజార్టీ మార్కుకు అదనంగా నాలుగు సీట్లు గెలుచుకున్నదని అసెంబ్లీలోప్రభుత్వం ఏర్పాటుచేసిన బిజెపి కేంద్రంలోకూడా సొంతంగా మెజార్టీలేదని అందువల్ల మనం మరింత సమైక్యంగా కష్టపడి పనిచేయాలని పార్టీని మరింతశక్తివంతంచేయాలని కోరారు.



సోమవారం న్యూఢిల్లీలోని పార్లమెంటు భవనంవద్ద ప్రధాని మోడీకి స్వాగతం పలుకుతున్న పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి అర్జున్ రామ్ మేఘువాల్, మరికొందరు మంత్రులు

# క్షీణిస్తోన్న అతిశీ ఆరోగ్యం!



**న్యూఢిల్లీ, జూన్ 24:** హరియాణా ఢిల్లీకి నీటిని విడుదల చేయాలని ఒత్తిడి చేస్తూ నిరాహార దీక్ష చేస్తున్న ఆప్ నేత అతిశీ ఆరోగ్యం క్రమంగా క్షీణిస్తోందని వైద్యులు పేర్కొన్నారు. ఢిల్లీ తీవ్ర నీటి సంక్షోభాన్ని ఎదుర్కొంటుంది. ఈ నేపథ్యంలో హరియాణా ప్రభుత్వం దేశ రాజధానికి నీటిని విడుదల చేయాలన్న డిమాండ్‌పై ఒత్తిడి తెస్తూ ఢిల్లీ మంత్రి అతిశీ చేపట్టిన దీక్ష నాలుగోరోజుకు చేరుకుంది. సోమవారం ఆమెకు వైద్యపరీక్షలు నిర్వహించిన వైద్యులు దీక్ష వల్ల ఆమె ఆరోగ్యం క్రమంగా క్షీణిస్తోందని పేర్కొన్నారు. వెంటనే ఆసుపత్రిలో చేరాలని కోరారు. అతిశీ మీడియాతో మాట్లాడుతూ 'నా రక్తపోటు, చక్కెరస్థాయిలు పడిపోతున్నాయి. బరువు తగ్గాను. దీని వల్ల భవిష్యత్తులో ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుంది. అయినా నేను ఢిల్లీ ప్రజల తరఫున పోరాడతాను. హరియాణా నీటిని విడుదల చేసే వరకు నిరాహార దీక్షను కొనసాగిస్తాను' అని పేర్కొన్నారు. ఎంత వేడుకున్నా హరియాణా ప్రభుత్వం రోజుకు 100 మిలియన్ గ్యాలన్ల నీటిని కూడా విడుదల చేయట్లేదని ఆవేదన వ్యక్తంచేశారు. దీనివల్ల దేశ రాజధానిలో 28 లక్షల మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అతిశీ దీక్షను మద్దతుగా క్యాండిల్ లైట్ మార్చ్ నిర్వహిస్తామని ఆప్ పేర్కొంది. హరియాణా సీఎం నయాబ్ సింగ్ సైనీని కలిసి తమ సమస్యను పరిష్కరించాలని కోరామని, ఆయన సానుకూలంగా స్పందించారని ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా తెలిపారు.

## 10 రోజులు నీళ్లతో ప్రాణాలు కాపాడుకొని..!

### శాంతాక్రజ్ పర్వతాల్లో నడవడానికి వెళ్లి దారితప్పాడు

**న్యూయార్క్, జూన్ 24:** సరదాగా మూడు గంటలపాటు హైకింగ్‌కు (కొండల్లో నడవటం) వెళదామనుకొని బయల్దేరాడు ఆ వ్యక్తి. కానీ, అతడి టైమ్ బాగోలేదు.. మార్గం తప్పాడు. తిరిగి అతడు ఆ పర్వతాల నుంచి బయటకు రావడానికి 10 రోజులు పట్టింది. రోజుకు కొంత నీరు, అక్కడక్కడా దొరికే వైల్డ్ బెర్రీలతో మాత్రమే ప్రాణాలు నిలుపుకొన్నాడు. అమెరికాలోని కాలిఫోర్నియాకు చెందిన లూకాస్ మెక్లిష్ అనే వ్యక్తి ఈ నెల 11న సరదాగా ది శాంటక్రజ్ పర్వతాలపైకి ఓ మూడుగంటలపాటు హైకింగ్‌కు వెళదామనుకొన్నాడు. అతడు కొద్దిసేపు నడిచాక దారి తప్పాడు. ముఖ్యంగా ఆ మార్గంలో ఉండాల్సిన గుర్తులు కార్చిచ్చు కారణంగా ధ్వంసమయ్యాయి. దీంతో అతడు తీవ్ర గందరగోళానికి గురయ్యాడు. అతడి కుటుంబసభ్యులు ఈ నెల 16 వరకు ఎదురుచూసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. తప్పిపోయిన మెక్లిష్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. కొన్ని రోజులపాటు గాలించినా ఫలితం లేకపోయింది. ఈ నేపథ్యంలో గత వారం పలు డ్రోన్ల సాయంతో గాలింపు చేపట్టారు. అతడు పురాతన బిగ్ బేసిన్ రెడ్‌ఉడ్ స్టేట్ పార్క్‌లో చిక్కుకుపోయినట్లు గుర్తించారు. అత్యంత నీరసంగా ఉన్న పరిస్థితుల్లో అతడిని రక్షించారు. అమెరికాలోని ఇలాంటి చిక్కడి అడవుల్లో తప్పిపోతే ప్రాణాలతో బయటపడటం చాలా కష్టం.

## ఫుట్ పాత్ ఆక్రమణలను అధికారులు ఎందుకు పట్టించుకోరు?

### ముంబయి అధికార యంత్రాంగంపై హైకోర్టు చురకలు



**ముంబయి, జూన్ 24:** ప్రధానమంత్రి ఇతర ప్రముఖులు వచ్చే సమయంలో ఆ ఒక్కరోజు పర్యటనకోసం ఫుట్‌పాత్‌లు, మార్కెట్‌వీధులు అన్నీ ఖాళీచేయించే అధికారులు ప్రతినిత్యం అలా ఎందుకు చేయరని బాంబే హైకోర్టు చురకలువేసింది. స్పష్టంగా నిర్జనంగా ఉన్న ఫుట్‌పాత్‌పై సురక్షితంగా నడిచేవిధంగా చేయడం ప్రజలకున్న ప్రాథమిక హక్కు అని రాష్ట్ర అధికారులు విధిగా ఈ ఏర్పాట్లుచేయాలని హైకోర్టు డివిజన్ బెంచ్‌జస్టిస్‌లు ఎంఎస్ సోనక్, కమల్‌ఖాతాలు పేర్కొన్నారు. అలాగే అనధికారిక హాకర్లు ఫుట్‌పాత్‌లను ఆక్రమిస్తున్నారని, నగరంలో ఈ విధానంపై అధికారులు ఎందుకు స్పందించరని న్యాయమూర్తులుప్రశ్నించారు. గత ఏడాది హైకోర్టు సుమోటోగా దాఖలయిన పిటిషన్‌ను స్వీకరించింది. అక్రమంగా, అనధికారికంగా ఫుట్‌పాత్‌లను హాకర్లు, వెండార్లు నగరంలో ఆక్రమిస్తుండటంపై పిటిషన్ దాఖలయినసంగతి తెలిసిందే. సోమవారం బెంచ్ పిటిషన్ విచారణలోన్యాయమూర్తులు స్పందిస్తూ ఈ సమస్య తీవ్రమైనదని తెలుసునని, రాష్ట్ర ఇతర ఉన్నతాధికారులు స్థానిక మునిసిపల్ అధికారులు అలా వదిలివేస్తే సమస్య మరింత తీవ్రం అవుతుందని, అందువల్లనే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి లేదా మరికొందరు వివిఐపిలు వస్తున్న సమయంలో వీధులు,ఫుట్‌పాత్‌లను వెంటనే ఖాళీచేయిస్తారని, వారున్నతంసేపు రోడ్లపై ఈగలు కూడా తిరగనీయనంతగా బందోబస్తు ఉంటుందని, అప్పుడు చేయగలిగిన అధికారులు ప్రతినిత్యం ఎందుకు చేయలేకపోతున్నారని ప్రశ్నించారు. ప్రజలు పన్నులు చెల్లించేవారని వారికి నడిచేందుకు సరైన ఫుట్‌పాత్, నడిచేందుకు రక్షణపూర్వక వాతావరణం ఉండాలని సూచించారు. బృహన్‌ముంబయి మున్సిపసల్‌కార్పొరేషన్ తరఫున సీనియర్ కౌన్సెల్‌ఎస్‌యు కాందార్ వాదనలు వినిపించారు.

ఒక నిర్దిష్ట ప్రణాళికప్రకారం చర్యలు తీసుకుంటున్నారరని, వెండార్లు, హాకర్లను ఖాళీచేయించినా మళ్లీ అక్కడికే వస్తున్నారన్నారు. అందుకోసమే ఇపుడు బిఎంసి అండర్‌గ్రౌండ్ మార్కెట్లు ఏర్పాటుకు యోచిస్తోందన్నారు. బెంచ్ ఈవివరణపై స్పందిస్తూ మున్సిపల్ కార్పొరేషన్ ఈసమస్యను అండర్‌గ్రౌండ్‌లో సమాధి చేస్తున్నదన్నారు. అలాగే వెండార్లు, హాకర్లపై విధిస్తున్న జరిమానా సహేతుకంగా లేదని, రోజువారి వారి విక్రయాలు ఎక్కువే ఉంటాయని, అందుకు తగినట్లుగా జరిమానా వేయాలని సూచించారు.

చిన్న మొత్తాలు వారికిలెక్కలేదని, జరిమానా చెల్లించి మళ్లీ వ్యాపారాలు చేస్తారన్నారు. ఇలాంటి హాకర్లు, వెండార్ల డేటా బేస్‌ను ఏర్పాటు చేయాలని ఒకసారి ఖాళీచేసిన తర్వాత మళ్లీ ఆప్రాంతానికి రాకుండా కఠిన చర్యలు తీసుకోవాలనిసూచించారు. తదుపరి విచారణను జులై నెల 22వ తేదీ కొనసాగిస్తామని బెంచ్ వాయిదా వేసింది.

# హజ్‌యాత్రలో 1,301 మంది మృతి..

## అధికారికంగా ప్రకటించిన సౌదీ



**కైరో, జూన్ 24:** ముస్లింల పవిత్ర హజ్‌యాత్ర సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు మృతి చెందారు. ఎండ తీవ్రత కారణంగా వడదెబ్బకు వేల సంఖ్యలో యాత్రికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రమంలో యాత్రకు వచ్చిన వారిలో 1,301 మంది చనిపోయారని సౌదీ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. వారిలో 83 శాతం మంది అనధికారికంగా హజ్ చేయడానికి వచ్చారని తెలిపింది. కాగా, అస్వస్థతకు గురైన 95 మంది ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని వెల్లడించింది. చనిపోయిన వారిలో 98 మంది భారతీయులు ఉన్నారు.

ఈ యేడాది హజ్ యాత్రకు దాదాపు 22 దేశాల నుంచి పది లక్షల మంది యాత్రికులు రాగా.. సౌదీ అరేబియా పౌరులు 2 లక్షల మందికిపైగా హాజరయ్యారు. ఈజిప్టునుంచి మరో 10 లక్షలకు పైగా ముస్లింలు తరలివచ్చారని ప్రభుత్వం తెలిపింది. అయితే అధిక ఎండలు, వేడి గాలుల వల్ల యాత్రికులు ఉక్కపోతతో ఇబ్బంది పడ్డారని పేర్కొంది. ఉక్కపోతతో ఊపిరాడక వారంతా చనిపోయారని వెల్లడించింది. మరణాలు సంభవించిన రోజున రికార్డు స్థాయిలో 125 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు అధికారులు చెప్పారు. హజ్ యాత్రలో 98 మంది భారతీయులు ప్రాణాలు కోల్పోయినట్లు విదేశీ మంత్రిత్వ శాఖ ప్రకటించిన విషయం తెలిసిందే. మొత్తంగా ఈ యేడాది 1,75,000 మంది భారతీయులు హజ్ యాత్రకు వెళ్లినట్లు తెలిపింది. అనారోగ్యం, వృద్ధాప్యం వంటి సహజ కారణాల వల్లే వీరంతా మరణించారని వెల్లడించింది. అయితే గతంలో కన్నా ఈ యేడాది మృతుల సంఖ్య తగ్గిందని, గత యేడా 187 మంది మరణించినట్లు పేర్కొంది.

## పన్నారైతుకు దొరికిన రూ.25 లక్షల వజ్రం!

**భోపాల్, జూన్ 24 :** వజ్రాలకు ప్రఖ్యాతి గాంచిన మధ్యప్రదేశ్‌లోని పన్నాలో ఓ రైతుకు తాను లీజు తీసుకున్న గనిలో విలువైన వజ్రం దొరికింది. రాత్రికి రాత్రి రూ.25 లక్షలు కలిసిరావడంతో ఆ రైతు ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. పట్టి బజారియా గ్రామానికి చెందిన దేశ్‌రాజ్ అనే రైతుకు లీజుకు తీసుకున్న గనిలో 6.65 క్యారెట్ల ఈ డైమండ్ దొరికింది. వెంటనే ఆ వజ్రాన్ని పన్నా డైమండ్ ఆఫీసులో దేశ్‌రాజ్ డిపాజిట్ చేశాడు. త్వరలో జరగనున్న వజ్రాల వేలంలో దీనిని ఉంచుతామని పన్నా డైమండ్ ఆఫీసుల అధికారులు తెలిపారు. వేలంలో ఈ వజ్రం సుమారు రూ.25 లక్షల వరకు పలుకుతుందని అంచనా వేశారు.

# బెండ రూ.650, కాకర రూ.1000

## బ్రిటన్‌లో కూరగాయల ధరలు




**లండన్, జూన్ 24:** కాకరకాయలు కేజీ రూ.1000, బెండకాయలు కేజీ రూ.650, ఆరు ఆల్ఫోన్సో మామిడికాయలు రూ.2,400.. ఈ ధరలు వింటుంటే గుండె హడలిపోతుందా? రేట్లు ఇలా మండిపోతుంటే తినేది ఎలా అని భయమేస్తుంది కదా? ప్రస్తుతం భారత్‌లోనూ నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటుతున్నా ఈ పరిస్థితి ఉన్నది మాత్రం బ్రిటన్‌లోని భారతీయ స్టోర్స్‌లో. ఢిల్లీకి చెందిన చావి అగర్వాల్ ప్రస్తుతం లండన్‌లో నివసిస్తున్నారు. ఇండియన్ స్టోర్స్‌లో ఉన్న ధరలు చూసి, ఆమె ఆశ్చర్యపోయారు. ఒక స్టోర్‌లో సరుకుల రేట్లు చూపిస్తూ ఇన్‌స్టాగ్రాంలో ఒక వీడియో పోస్టు చేశారు. లేస్ మాజిక్ మసాలా ప్యాక్ భారత్‌లో రూ.20 ఉంటుందని, కానీ లండన్‌లో మాత్రం దాని ఖరీదు రూ.95గా ఉందని చెప్పారు. పన్నీర్ రూ.700 ఉందన్న ఆమె కూరగాయల ధరలను వెల్లడించారు.

ఈ వీడియో ఆన్‌లైన్‌లో చక్కర్లు కొడుతోంది. ఆ ధరలకు నెటిజన్ల మైండ్ బ్లాంక్ అయింది. అక్కడి కరెన్సీని మన రూపాయల్లో పోల్చి చూస్తే ధరలు ఎక్కువగానే ఉంటాయని, అయితే రేట్లు మాత్రం కాస్త ఎక్కువేననే అభిప్రాయం వ్యక్తమైంది. బ్రిటన్ ప్రజలు ద్రవ్యోల్బణంతో ఇబ్బందిపడుతున్న మాట వాస్తవమే కానీ, ఈ వీడియో కాస్త అతిగా ఉందని ఓ నెటిజన్ స్పందించారు. అక్కడ వ్యాపారం ప్రారంభిస్తే బెటరేమో అని మరికొందరు ఫన్నీగా బదులిచ్చారు.

వచ్చే నెలలో బ్రిటన్‌లో ఎన్నికలు జరగనున్నాయి. జీవన వ్యయ సంక్షోభం అక్కడి ప్రజలను ఇబ్బందిపెడుతోంది. బ్రిటన్ ఆర్థిక వ్యవస్థను గాడిన పెడతామన్న హామీతో గద్దెనెక్కిన రిషి సునాక్‌కు మాంద్యం పరిస్థితులు ఎన్నికల వేళ తలనొప్పిగా మారాయి.


# బిజెపిరాజ్యసభా పక్షనేతగా జెపి నడ్డా



**న్యూఢిల్లీ,జూన్ 24:** రాజ్యసభలో అధికారపక్ష నాయకుడిగా కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జెపినడ్డా నియమితులయ్యారు. అలాగే వైద్యఆరోగ్య శాఖతోపాటు జెపినడ్డా కేంద్ర కేబినెట్‌లోని రసాయనాలు ఎరువుల శాఖను కూడా చేపట్టారు. పియూష్‌గోయల్ స్థానాన్ని ఇపుడు జెపినడ్డాతో కేంద్రం భర్తీచేసింది. ప్రధాని మోడీ రెండో హయాంలో గోయల్ రాజ్యసభా పక్ష నేతగా కొనసాగిన సంగతి తెలిసిందే. కేంద్ర మంత్రిగా ప్రమాణస్వీకారంచేసిన వెంటనే జెపినడ్డా బిజెపి జాతీయ అధ్యక్షపదవినుంచి తప్పుకుంటారని జోరుగా ప్రచారం జరిగింది. ప్రస్తుత హోంమంత్రి అమిత్‌షానుంచి 2020లో ఆయన జాతీయ అధ్యక్షపదవిని చేపట్టారు. అయితేప్రస్తుతానికి నడ్డా బిజెపి అధ్యక్షపదవిలో కొనసాగుతారని చెపుతున్నారు. సంస్థాగత ఎన్నికలు 50శాతానికిపైగా అన్ని రాష్ట్రాల్లోను పూర్తయిన తర్వాత మాత్రమే జాతీయ అధ్యక్షుడి ఎన్నిక ఉంటుంది. ఈ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ మరో ఆరునెలల్లో పూర్తవుతుందని అంచనా. కొత్త అధ్యక్షుడి ఎన్నిక వచ్చే డిసెంబరు జనవరి నెలల్లో ఉండవచ్చని అంచనా. నడ్డా న్యాయవిద్యలో పట్టభద్రుడయ్యారు కూడా. ఆయన రాజ్యసభకు 2012లో హిమాచల్‌ప్రదేశ్ నుంచి ఎన్నికయ్యారు. బిజెపి పార్లమెంటరీ బోర్డు 2014లో ఎన్నికయ్యారు. అమిత్‌షా పార్టీ అధ్యక్షుడుగా ఉన్న కాలంలోనే ఆయన బిజెపి పార్లమెంటరీబోర్డు సభ్యునిగా ఎంపికయ్యారు. అంతకుముందు నడ్డా హిమాచల్‌ప్రదేశ్‌లో ఎమ్మెల్యేగాకూడా కొనసాగారు. బిలాస్‌పూర్ స్థానంనుంచి మూడుసార్లు అంటే 1993, 1998,2007 ఎన్నికల్లో గెలిచారు. 1998 నుంచి 2003 మధ్యకాలంలో ఆయన ఆరోగ్య శాఖ మంత్రిగాకూడా పనిచేసారు. ఈ ఏడాది ఏప్రిల్‌లోనే ఆయన గుజరాత్‌నుంచి రాజ్యసభకు ఎంపిగా ఎన్నికయ్యారు.

# ప్రశ్నపత్రం ప్రెస్ నుంచే లీక్

## యుపిలో మరో ఘటనలో విస్తుగొలిపే వాస్తవాలు




**న్యూఢిల్లీ, జూన్ 24:** కష్టపడి చదివి పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు నిరాశే మిగులుతోంది. వివిధ పోటీ పరీక్షల ప్రశ్నపత్రాలు లీకై, పరీక్షలు రద్దవుతుండటంతో తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. ఓ వైపు నీట్ యుజి 2024 ప్రవేశపరీక్షపై గందరగోళం నెలకొన్న వేళ ఉత్తరప్రదేశ్‌లో ఫిబ్రవరి 11న జరిగిన రివ్యూ ఆఫీసర్, అసిస్టెంట్ రివ్యూ ఆఫీసర్ ప్రశ్న పత్రం లీకేజీలో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. మొత్తం నలుగురు ఇంజనీరింగ్ గ్రాడ్యు యేట్లు లీక్ చేసినట్లు విచారణలో తేలింది. పేపర్ లీకవ్వలేదని తొలుత అధికారులు చెప్పినప్పటికీ టాస్క్‌ఫోర్స్ ముమ్మర దర్యాప్తులో నాలుగు నెలల తర్వాత అసలు నిజాలు బయట పడ్డాయి. మొత్తం రెండు చోట్ల పేపర్ లీకైనట్లు విచారణలో తేలింది. ప్రయాగ్‌రాజ్‌లోని బిషప్ జాన్సన్ గర్ల్స్ హైస్కూల్ కేంద్రంలో పరీక్ష ప్రారంభానికి 4 గంటల ముందే ప్రశ్నపత్రం బయటికొచ్చినట్లు అధికారులు తేల్చారు. అర్పిత్ వినీత్, యశ్వంత్ అనే ఇద్దరు వ్యక్తులు ఫొటోలు తీసి కొందరు అభ్యర్థులకు చేరవేసినట్లు విచారణలో రుజువైంది.దీంతో అర్పిత్‌తోపాటు మరో అయిదుగురిని పోలీసులు అరెస్టు చేశారు. మరింత లోతుగా దర్యాప్తు చేపట్టిన అధికారులు విస్తుపోయే నిజాలను వెల్లడించారు.

ప్రశ్నపత్రం ప్రింటింగ్ కేంద్రంలోనే లీకేజీ జరిగినట్లు గుర్తించారు. దీనికి నలుగురు ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు రాజీవ్ నారాయణ్ మిశ్రా, సునీల్ రఘువంశీ, విశాల్ దుబే, సుభాష్ ప్రకాశ్‌లను కారకులుగా తేల్చారు. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌కు 950కి.మీలదూరంలోని ఓ ప్రింటింగ్ కేంద్రంలో ప్రశ్నపత్రాలను ముద్రిస్తున్నట్లు ప్రధాని నిందితుడు రాజీవ్ నారాయణ్‌కు సమాచారం అందింది. ఎలాగైనా లీక్ చేయాలనుకున్నాడు. దీని కోసం తన స్నేహితుడు విశాల్ దుబే సాయం తీసుకున్నాడు. అదే ప్రింటింగ్ ప్రెస్‌లో పనిచేస్తున్న సునీల్ రఘువంశీ, విశాల్ స్నేహితులు కావడం రాజీవ్‌కు కలిసొచ్చింది. ఇద్దరూ కలిసి సునీల్‌ను ప్రలోభపెట్టారు. గతంలో విశాల్ దుబే, సునీల్ ఒకే కాలేజీలో చదువుకోవడం వల్ల అతడిని ఒప్పించడం చాలా సులువైంది. వృత్తిరీత్యా ఓ కన్సల్టేషన్ కార్యాలయంలో పనిచేస్తున్న విశాల్, సుభాష్ ప్రకాశ్‌తో కలిసి వివిధ ఇంజనీరింగ్ కళాశాల్లో విద్యార్థులను చేరుస్తుండేవారు. ఈ నలుగురు పేపర్ లీక్ చేసేందుకు పన్నాగం పన్నారు.

ఆర్‌వో, ఏఆర్‌వో ప్రశ్నాపత్రం ప్రింటింగ్‌కు రాగానే సునీల్ మిగతా ముగ్గురికి సమాచారం అందించాడు. కాపీలు కావాలంటే రూ.10 లక్షలు డిమాండ్ చేశాడు. క్వశ్చన్ పేపర్లు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యే అవకాశం ఉన్నందున అభ్యర్థులు వాటి ఫొటోలు తీసుకోరాదని షరతు విధించాడు. ప్రింటింగ్ మధ్యలో ఏదైనా సమస్య వస్తే ఆ పేపర్‌ను చించేస్తారు. పక్కా ప్రణాళిక ప్రకారం మెషీన్‌లో సునీల్ సమస్య సృష్టించి పేపర్‌ను చించేసినట్లు నటించి అధికారుల కళ్లుగప్పి రహస్యంగా ఇంటికి తీసుకొచ్చేశాడు. మిగతా ముగ్గురికి సమాచారం అందించాడు. ఈ లోగా ఉత్తరప్రదేశ్‌కు చెందిన వివేక్ ఉపాధ్యాయ, బీహార్‌కు చెందిన అమర్జీత్ అనే ఇద్దరు ఏజెంట్లు అభ్యర్థులను గుర్తించి వారి ఉద్యోగ హామీ ఇచ్చి ఒక్కొక్కరి నుంచి రూ.12 లక్షలు వసూలుచేశారు. ఫిబ్రవరి 8న ఓ హోటల్‌కు వారిని పిలిపించి కొంత సమయం తరువాత కీ తయారుచేయించాడు. కీ ఫొటోలను మాత్రమే అభ్యర్థులకు ఇచ్చి వారందరినీ హోటల్‌లో ఉండమన్నాడు. పరీక్ష రాసిన వారిలో సుభాష్ ప్రకాశ్ కూడా ఉన్నాడు. రాజీవ్ నారాయణ్ మిశ్రా.. ప్రశ్నపత్రం ఫొటోలను రవి అత్రి మరో వ్యక్తికి ఫార్వర్డ్ చేశాడు. అతడు మరికొందరికి పంపడంతో సామాజిక మాధ్యమాల్లో ఈ ఫొటోలు వైరల్ అయ్యాయి. ఈ కేసులో ఇప్పటి వరకు ఆరుగురిని అరెస్టు చేశామని, దర్యాప్తు ఇంకా కొనసాగుతోందని యుపి పోలీసులు తెలిపారు.

యుపి పోలీస్ కానిస్టేబుల్ ప్రశ్నప త్రాన్ని కూడా రాజవ్ నారాయణ్‌మిశ్రా, రవి అత్రిలే లీక్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. రివ్యూ ఆఫీసర్, అసిస్టెంట్ రివ్యూ ఆఫీసర్ పరీ క్షకు 10 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 60 వేల యుపి పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకోసం 47లక్షలమంది దరఖాస్తు చేసు కున్నారు. ఈ రెండు పరీక్షల ప్రశ్నాపత్రాలు లీకైనట్లు రుజువు కావడంతో ప్రభుత్వం వాటిని రద్దు చేసింది. మళ్లీ పరీక్ష నిర్వహించాలని నిర్ణయించింది. దీంతో ఉద్యోగం కోసం ఎన్నో ఏళ్లుగా చదివిన విద్యార్థుల భవితవ్యం అగమ్యగోచరంగా మారింది.

# కేరళ పేరును మార్చేందుకు అసెంబ్లీ తీర్మానం



**తిరువనంతపురం, జూన్ 24:** కేరళ పేరును కేరళంగా మార్చాలని కేంద్రాన్ని కోరుతూ కేరళ అసెంబ్లీలో సోమవారం ఏకగ్రీవంగా తీర్మానించారు. ఇందుకు అవసరమైన రాజ్యాంగ సవరణ చేయాలని కోరుతూ కేరళ శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఇకపై కేరళను కేరళంగా మార్చాలని ఏడాదికాలంగా కేరళ ప్రభుత్వం కృషిచేస్తోంది. స్వల్ప దిద్దుబాట్లతో కేరళ అసెంబ్లీ మళ్లీ తీర్మానాన్ని ఆమోదించింది. అంతకు ముందు చేసిన తీర్మానాన్ని కేంద్రం వెనక్కి తిప్పి పంపించింది. కొన్ని సవరణలు తప్పులు ఉన్నాయంటూ కేంద్రం కేరళకు స్పష్టం చేసింది. ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. రాజ్యాంగంలోని 3వఅధికరణం ప్రకారం కేరళ పేరును అధికారికంగా కేరళంగా మార్చాలని, రాజ్యాంగంలోని మొదటి అధికరణలో చేర్చాలని కోరుతూ తీర్మానం సభలో చదివారు. ఐయుఎంఎల్ ఎమ్మెల్యే ఎన్ షంశుద్దీన్ మాట్లాడుతూ మరింత స్పష్టత ఇచ్చేందుకు కేరళంలోని పదాలపై శ్రద్ధ తీసుకోవాలని కోరారు. అయితే సభ ఆయన ప్రతిపాదనలను తిరస్కరించింది. తొలుత గత ఏడాది ఆగస్టులో ప్రవేశపెట్టిన తీర్మానం అసెంబ్లీలో ఆమోదం పొందిన తర్వాత కేంద్రం తప్పులు లోపాలను చూపిస్తూ సరిచేసి మళ్లీ పంపించాలని తిప్పి పంపించింది. తాజాగా మళ్లీ సవరణలుచేసిన కేరళ ప్రభుత్వం మరోసారి ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించింది. మళయాళంలో కేరళ పదాన్ని కేరళం అని పిలుస్తారని అందువల్లనే కేరళ సామాజిక స్వభావాలకు అనుగుణంగా కేరళం అని మార్చాలని ప్రతిపాదించినట్లు సీఎం పినరయి విజయన్ తెలిపారు.

## పామిడి పెన్నానది పరీవాహక ప్రాంతంలో యధేచ్ఛగా

# ఇసుక అక్రమ రవాణా

### - పెన్నానది పరివాహక ప్రాంతంలో ట్రిప్పర్ల జాతర
### - అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయటంలో అధికారయంత్రాంగం విఫలం



.పెన్నానది పరివాహక ప్రాంతం ఇసుక తవ్వకాలతో గుంతలమయమైన దృశ్యం.

**అనంతపురం, జూన్ 24 ప్రభాతవార్త ప్రతినిధి** పామిడి పెన్నానది పరివాహక ప్రాంతంలో ఇసుక అక్రమ రవాణా యథేశ్చగా కొనసాగుతోంది. ఫలితంగా పెన్నానది పరివాహక ప్రాంతం ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రిప్పర్లతో జాతరను తలపిస్తోందన్నది పలువురి వాధన. ఇసుక అక్రమరవాణాపై ప్రభుత్వం పటిష్టమైన విధానాన్ని అమలు చేయకపోవటం కారణంగా మామూళ్ళ మత్తులో తూలుతున్న సంబందిత అధికారుల అండదండలతో అక్రమ ఇసుకాసురులు ట్రాక్టర్లతో యథేశ్చగా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారన్న విమర్శలు బలంగానే వినిపిస్తున్నాయి. మండల కేంద్రమైన పామిడి పెన్నాపరివాహక ప్రాంతాన్ని కేంద్రంగా చేసుకున్న ఇసుకాసురులు పదులసంఖ్య ట్రాక్టర్లతో ఇసుకను యథేశ్చగా తరలిస్తున్నప్పటికీ సంబందిత అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుండటంలో ఆంతర్యమేమిటో అంతుపట్టని విధంగా తయారైంది. రెవెన్యూ, పోలీస్ శాఖల సిబ్బందికి మామూళ్ళను ముట్టజెప్పి పెన్నానది పరివాహక ప్రాంతాల్లో ఇసుక అక్రమ రవాణాను యథేశ్చగా కొన సాగించిన ఇసుకాసురులు ప్రస్తుత నేపద్యంలో ఏకంగా ట్రిప్పర్లతో ఇసుక అక్రమ రవాణా వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా కొనసాగిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ప్రకృతి ప్రసాదించిన ఇసుక కనుమరుగైతే భూగర్భజలాలు అడుగంటిపోయి రాబోవు కాలంలో త్రాగునీటి పథకాలకు ముప్పు వాటిల్లి చుక్కనీటి కోసం అష్టకష్టాలు పడాల్సిన పరిస్థితులు నెలకొనడం ఖాయమని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. పెన్నా నది పరివాహక ప్రాంతం నుండి ఇసుకను అక్రమంగా తరలించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని, ఇసుక కోసం పెన్నానదిలోనికి ప్రవేశం లేదని గతంలో ప్రకటించిన అధికారులు పర్యవేక్షణను మరిచారాన్నది జగమెరిగిన సత్యం. పెన్నానది పరివాహక ప్రాంతంలో ఇసుక అక్రమ నెలవారిగా రవాణాదారులు రాత్రికి రాత్రి ట్రాక్టర్లతో భారీగా ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నా నియత్రించాల్సిన అధికార యంత్రాంగం మీనవేశాలను లెక్కిస్తుందని పలువురు వాఖ్యానిస్తుండటం గమనార్హం. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి పామిడి పెన్నానది పరివాహక ప్రాంతంలో ఇసుక అక్రమంగా తరలిపోకుండా చర్యలు చేపట్టి భవిష్యత్తులో త్రాగునీటి ఎద్దడి నెలకొనకుండా అభివృద్ధికి పాటుపడాల్సిన అవసరం ఎంతైనావుందని మండల ప్రజలు కోరుతున్నారు. పామిడి పెద్దవడుగూరు పోలీసుల దాడులు.. 16 ట్రిప్పర్ల స్వాదీన పామిడి పెన్నానది పరివాహక ప్రాంతం నుండి గత వారం రోజులుగా రోజుకు వంద ట్రిప్పర్ల ఇసుకను యథేశ్చగా కర్ణాటక ప్రాంతానికి తరలిస్తున్నారని ఇసుక అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలంటూ స్థానిక ప్రజలు వత్తిడి తీసుకురావటంతో పామిడి పెద్దవడుగూరు పోలీసులు ఆదివారం రాత్రి దాడులు నిర్వహించి ఇసుకను తరలిస్తున్న 16 ట్రిప్పర్లను స్వాదీనం చేసుకుని 9 ట్రిప్పర్లను పామిడి, 7 ట్రిప్పర్లను ఆయా పోలీస్‌స్టేషన్లకు తరలించారు.

# జులై 14న దుర్గమ్మకు బోనాలు

### - ఇఒను కలిసిన మహంకాళి బోనాల ఉత్సవాల దేవాలయాల కమిటీ

**ఇంద్రకీలాద్రి, జూన్ 24, ప్రభాత'వార్త' :** జూలై 14న అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మకు భాగ్యనగర్ శ్రీ మహంకాళి జాతర బోనాల ను సమర్పిస్తామని శ్రీ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ అధ్యక్షులు గాజుల అంజయ్య, కమిటీ సభ్యులు అన్నారు. సోమవారం శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ కెఎస్ రామారావును వారు కలిసి ఈ మేరకు ఏర్పాట్లు చేయాలని కోరారు. జూలై 14 ఆదివారం ఉదయం బ్రాహ్మణవీధిలో 1000 మందిపైగా బృందంతో అత్యంత వైభవంగా, కన్నులపండువగా బోనాల జాతర ఊరేగింపుగా శ్రీ కనకదుర్గమ్మవారి దేవస్థానం చేరుకుంటామని అక్కడ దుర్గమ్మకు సామూహిక బోనాలు సమర్పిస్తామన్నారు. గత 15 సంవత్సరాలుగా ఆనవాయితీగా తాము ఈబోనాలను అందిస్తున్నామన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో విస్తారంగా వర్షాలు పడి పాడిపంటలతో సస్యశ్యామలంగా వర్ధిల్లాలనే ఆకాంక్షతో దుర్గమ్మ పట్టువస్త్రాలు బోనాలు సమర్పిస్తున్నామన్నారు.



హరిజవహర్‌లాల్‌కు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం



ఎలక్షన్ కమిషనర్ ముఖేష్‌కుమార్ మీనా కు దుర్గమ్మజ్ఞాపిక అందజేస్తున్న దృశ్యం

దుర్గమ్మను సోమవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. రాష్ట్ర ఎలక్షన్ కమీషనర్ ముఖేష్‌కుమార్ మీనా దంపతులు, రాష్ట్ర గవర్నర్ కార్యదర్శి ఎం హరి జవహర్‌లాల్ లు దుర్గమ్మను దర్శించుకోటానికి ఆలయానికి రాగావారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసి, దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మ ఆలయంలో ప్రతి నిత్యం జరిగే ధర్మపథంలో భాగంగా సోమవారం శ్రీ అమ్మవారి కొండపైన కళావేదిక వద్ద సుందరాకాండ పారాయణ వైభవంగా జరిగింది. హనుమాన్‌జంక్షన్‌కు చెందిన ఎం సులోచన నేతృత్వంలో భజన బృందాలు శ్రావ్యయుక్తంగా ముక్తకంఠంతో శ్రావ్యంగా సుందరాకాండ పారాయన చేశారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వ్యవసాయ ఉచితవిద్యుత్ పథకాన్ని మెరుగుపర్చేందుకు చర్యలు : మంత్రి గొట్టిపాటి



విద్యుత్ సరఫరా తీరుపై సమీక్షిస్తున్న విద్యుత్‌శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్

**విజయవాడ, జూన్ 24, ప్రభాతవార్త :** వ్యవసాయానికి ఇస్తున్న 9గంటల ఉచిత విద్యుత్ పథకాన్ని మెరుగుపరచేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఇంధనశాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. శనివారం పదవీబాధ్యతలు తీసుకున్న ఆయన సోమవారం ఉదయం సచివాలయంలో విద్యుత్ ఉత్పత్తి, సరఫరా పై ఉన్నతస్థాయిలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రైతాంగానికి ఇస్తున్న 9గంటల విద్యుత్ సరఫరాలో అంతరాయలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆరుకాలం కష్టించి పండించిన పంటలు ఎండిపోకుండా కాపాడాల్సిన బాద్యత అందరిపై ఉందన్న ఆయన వ్యవసాయవిద్యుత్ సరఫరాలో లోపాలు తలెత్తితే వెంటనే పరష్కరించాలని ఆదేశించారు. రైతులకు మెరుగైన విద్యుత్‌ను అందిస్తే వారి కష్టానికి తగిన ఫలితం దక్కుతుందని, వ్యవసాయం లాభసాటిగా మారుతుందని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా గృహాలకు, పరిశ్రమలకు విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా చూడాలన్నారు. లోవోల్టేజి సమస్యను పరిష్కరించటంతోపాటు, దెబ్బతిన్న విద్యుత్ స్తంబాలను తక్షణమే మార్చాలని, విద్యుత్ తీగలు కిందకు వేలాడకుండా చూడాలని, అవసరమైన ప్రాంతాల్లో కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌లు ఏర్పాటు చేసి వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించాలని ఆదేశించారు. వినియోగదారుల నుండి వచ్చే ఫిర్యాదులను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని ఆదేశించారు. గిరిజన ప్రాంతాల్లోని అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరాను అందించాలన్నారు. ఇంధనశాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ రాష్ట్రంలో వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు లైన్‌మెన్ నుండి చైర్మన్ వరకు అందరూ అంకితభావంతో పనిచేస్తున్నారని తెలిపారు. చాలా వరకు గిరిజన గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించామని కొన్ని చోట్ల విద్యుత్ లైన్‌ల నిర్మాణం ఇబ్బందికరంగా మారటంతో అటువంటి గ్రామాలకు సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసి విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నామని వివరించారు. తుఫాన్‌ల వల్ల ఇబ్బంది కలుగకుండా విశాఖపట్నంలో భూగర్భ కేబుళ్ళు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కేంద్రప్రభుత్వ పథకాల గురించి మంత్రికి వివరించారు. ఈకార్యక్రమంలో జెన్‌కో యండి. కెవిఎన్.చక్రధరబాబు, ఏపిఈపిడిసిఎల్ సియండి ఐ.పృధ్వీ, సంతోషరావు తదితరులు పాల్గొన్నారు.


# శ్రీశైల మల్లన్నను దర్శించిన తెలంగాణ మంత్రులు భట్టి, జూపల్లి



**శ్రీశైలంప్రాజెక్టు,జూన్24,ప్రభాతవార్త:** అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహాపుణ్యక్షేత్రంను సోమవారంనాడు తెలంగాణా ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క దంపతులు,మరియు మంత్రి జూపల్లి కృష్ణరావు శాసన సభ్యులు వంశీకృష్ణ, రాజేష్ రెడ్డి, వేంఘరారెడ్డి, కసి రెడ్డి నారాయణ రెడ్డిలు శ్రీశైల మల్లన్న దర్శనార్థమై ఆలయం వద్దకు చేరుకున్నారు.వారికి ముందుగా ఆలయ రాజగోపురం వద్ద ఆలయ మర్యాదలతో ఈఓ డి.పెద్దిరాజు,ఏఈఓ హరిదాసు, అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు.అనంతరం శ్రీస్వామిఅమ్మవారి ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.అనంతరం వారికి అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ప్రాకార మండపంలో ఈఓ డి.పెద్దిరాజు శ్రీస్వామివారి శేషవస్త్రములతో ఘనంగా సత్కరించి లడ్డు ప్రసాదాలను అందజేసారు.అనంతరం విలేఖర్లతో ఉపముఖ్యమంత్రి మాట్లడుతూ రెండు తెలుగు రాష్ట్రల ప్రజలు సుఖశాంతులుతో ఉండాలని సమృద్ధిగా పాడిపంటలు పండాలని ఆ దేవుని ప్రార్ధించడం జరిగిందన్నారు.తెలుగు వారు ఎక్కడ ఉన్నా ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పాటు అందించాలని వ్యాక్యనించారు.ఋతుపవనాలు రాకముందే శ్రీశైలం హైడల్ ప్రాజెక్టును సమీక్షించి తద్వారా పెద్ద ఎత్తున విధ్యుత్ ఉత్పత్తికి కావాల్సిన చర్యలు చేపట్టడమే తన పర్యటన ఉద్దేశం అన్నారు.నాటి కాంగ్రెస్ పెద్దల ముందుచూపుతో నిర్మించిన బహుళార్ధక సాదక ప్రాజెక్టుతో మన జీవితాల్లో వెలుగులు నిండాయన్నారు.శ్రీశైలం హైడల్ ప్రాజెక్టు ద్వారా అత్యదిక స్థాయిలో విధ్యుత్ ఉత్పత్తికి చర్యలు తీసుకుంటునా న్నమన్నారు.తెలంగాణా రాష్ట్రంలో రెప్పపాటు కూడా కరెంటు కోతలు లేవని పేర్కన్నారు.తెలుగు రాష్ట్రల అబివృద్ధికి అందరం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.

# ప్రజలకు పూర్తి భరోసాను ఇచ్చే దిశలో రాష్ట్ర ప్రభుత్వం

### - సమాచార శాఖ మంత్రి కొలను పార్థసారధి
### - ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, పెన్షను పెంపు ద్వారా ప్రభుత్వంపై రూ.810కోట్లు భారం



**విజయవాడ,జూలై24,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలు స్వేచ్ఛగా తమ హక్కులకు అనుగుణంగా అడుగులు ముందుకు వేసేందుకు సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం నిర్ణయాలను తీసుకుంటుందని రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి కొలసు పార్ధసారధి స్పష్టం చేసారు.సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పేరుతో భయంకరమైన చట్టాన్ని తీసుకునివచ్చిందన్నారు.ఈ యాక్ట్ పేరు చెబితే భూయాజమానులు తమపై పిడుగుపాటు పడ్డట్లు ఫీలయ్యారు. నీతి ఆయోగ్ ప్రతిపాదించిన చట్టానికి గత ప్రభుత్వం తెచ్చిన చట్టానికి తీవ్ర వైరుధ్యాలున్నట్లు తెలిపారు.సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మంత్రివర్గం సమావేశంలో వివరించారు.ల్యాండ్ టైటింగ్ యాక్టులను కేబినేట్ రద్దు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుందన్నారు.జూలై1నుంచి నెలకు రూ.4వేలుకు పెన్షన్‌ను పెంచి ఇవ్వడం వలన ఏడాదికి రూ.33,709కోట్లు ఇస్తామన్నారు.నెలకు 810కోట్లు భారాన్ని ప్రభుత్వ భరి స్తోందన్నారు. పెన్షన్లను గ్రామ సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్ళి లబ్దిదారులకు అందజేస్తుందన్నారు.జూలై1న బకాయిలతో కలిపి పెన్షన్ దారులకు రూ.7వేలు ఇస్తామన్నారు.ఆగస్టు నుంచి రూ.4వేల పెన్షన్ అందుతుందన్నారు.అన్న క్యాంటీన్‌లను గత ప్రభుత్వ 203ని మూసి వేసిందని, వీటి ద్వారా రూ.5కే పౌష్టికాహారాన్ని తమ ప్రభుత్వం అందించిందన్నారు.దమ్మాలపాటి శ్రీనివాస్‌ను హైకోర్టులో అడ్వోకేట్ జనరల్‌గా తీసుకున్నామన్నారు.రాష్ట్రంలో వివిధ రంగాల్లో గత ప్రభుత్వం అవినీతికి పాల్పడిందన్నారు. ఎన్నికల్లో అధికారంలోకి వస్తే ఏ పథకాలను అయితే అమలు చేస్తామన్నారు.ప్రజల ప్రతి సమస్యపై నేరుగా ప్రభుత్వానికి ఫిర్యాదు చేయ వచ్చునన్నారు. వెంటనే వాటిని పరిష్క రిస్తామని స్పష్టం చేసారు.

గత ప్రభుత్వం సంక్షేమం ముసుగులో ప్రజలను మోసగించిం దన్నారు.అన్ని వర్గాలను తెలివిగా పక్కద్రోవ పట్టించాలని సూచించారన్నారు. మద్యం విషయంలో పలు దుర్మార్గాలకు గత ప్రభుత్వం పాల్పడిందన్నారు. సీఎం చంద్రబాబు నేతృ త్వంలో ప్రజా ప్రభుత్వం మంచి అభివృద్దిని సాధిస్తోందన్నారు.

# జగ్గయ్యపేట ప్రభుత్వాసుపత్రిలో కొత్తగా 11 డయేరియా కేసులు

### చిల్లకల్లు, షేర్‌మహ్మద్‌పేట, మక్కపేట గ్రామాల్లో కొనసాగుతున్న వైద్యశిబిరాలు



ప్రభుత్వవైద్యశాలలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శిస్తున్న జిల్లా వైద్యాదికారిణి డాక్టర్ సుహాసిని

**జగ్గయ్యపేట, జూన్ 24, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని నీటి కాలుష్యం, పారిశుద్ధ్య నిర్వహణ లోపాలతో విస్తరించిన డయేరియా కేసులు ప్రభుత్వాసుపత్రికి చేరుతూనే ఉన్నాయి. సోమవారం జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి కొత్తగా 11 మంది డయేరియా లక్షణాలతో చేరారని వారికి మెరుగైన వైద్యం అందిస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఎం సుహాసిని తెలిపారు. తాను జగ్గయ్యపేటలోనే ఉండి ఎప్పటికప్పుడు బాధితుల చికిత్స, కేసుల నమోదు అంశాలను పర్యవేక్షిస్తున్నట్లు ఆమె తెలిపారు. చిల్లకల్లు, షేర్‌మహ్మద్‌పేట, మక్కపేట గ్రామాల్లో వైద్యశిబిరాలను కొనసాగిస్తున్నామని, పరిస్థితి అదుపులో ఉందని ఆమె స్పష్టంచేశారు. ఇప్పటికే జగ్గయ్యపేట ప్రభుత్వవైద్యశాలలో చికిత్స పొందుతున్న వారిలో 18 మందికి స్వస్థత చేకూరిందని, వారిని సోమవారం డిశ్చార్జి చేశామని వివరించారు. అన్ని విభాగాలను సమన్వయం చేసుకుంటూ డయేరియా నివారణ చర్యలు చేపట్టామన్నారు. డిసిహెచ్‌ఎస్ డాక్టర్ బిసికె నాయక్, డిసిఎంఓ డాక్టర్ నవీన్, ఏపి డిమియాలజిస్ట్ డాక్టర్ స్నేహ సమీర, డాక్టర్ బాలాజీ, డాక్టర్ వాసంతి, డాక్టర్ నోముల అనిల్‌కుమార్, డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ హరీష్, ఆర్‌ఆర్‌టి బృందం, జిల్లా ఏపిడిమిక్ విభాగ సిబ్బంది ప్రత్యేక విధుల్లో ఉన్నారని తెలిపారు. డయేరియాతో పలు గ్రామాల ప్రజలు వాంతులు, విరోచనాలతో ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యశాలల్లో చికిత్స పొందుతుండగా సోమవారం సిపిఎం, సిపిఐ నాయకులు బాధితులను పరామర్శించి వారికి అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. షేర్ మహ్మద్ పేట గ్రామంలోని మండలపరిషత్ పాఠశాలను, గ్రామ వీధుల్లోని డ్రైనేజీ, మంచినీటి సరఫరాలను సిపిఎం పార్టీ బృందం పరిశీలించింది. అలాగే జిల్లా సిపిఐ నాయకులు దోనేపూడి శంకర్ డయేరియా బాధితులను పరామర్శించారు. డయేరియా మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారాన్ని ప్రభుత్వం అందించాలన్నారు.



# సెయింట్ మాథ్యూస్ ఓల్డ్ స్టూడెంట్స్ అధ్యక్షునిగా జగదీష్

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త** ఎన్ సెయింట్ మాథ్యూస్ పబ్లిక్ స్కూల్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా నల్లూరి వెంకట జగదీశ్ ఎన్నికయ్యారు. విజయవాడలో సోమవారం పాఠశాల ప్రాంగణంలో అసోసియేషన్‌కు జరిగిన ఎన్నికల్లో నూతన కార్యవర్గం ఎన్నికైంది. సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా కురేటి జయనారాయణ, జూనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా అర్జా జైదీప్, సెక్రటరీగా గుర్జిత్ సింగ్ సహాని, సీనియర్ సెక్రటరీగా ఏషా, జూనియర్ సెక్రటరీగా సుహృత్ దుర్భ, కోశాధికారిగా కోవతా వెంటక సుబ్బారావు ఎన్నికయ్యారు. పాఠశాల ప్రిన్సిపల్ రెవరెండ్ రాయప్పరెడ్డి కార్యవర్గ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు, ఈ నూతన కార్యవర్గం 2027 సంవత్సరం మార్చి 31వ వరకూ అమల్లో ఉంటుంది. సభ్యుల నమోదు కార్యక్రమాన్ని 31 మార్చి 2025 వరకూ నిర్వహించనున్నారు. దేశ విదేశాలోల్లోని ఓల్డ్ స్టూడెంట్స్‌ను సభ్యులుగా చేర్చుకోవాలని నిర్ణయించారు. కాగా అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన వార్షికోత్సవంలో పూర్వపు విద్యార్థులతో స్పోర్ట్, కల్చరల్ తదితర కార్యక్రమాలను నిర్వహించారు.

# సింగరేణి ఉత్తర తెలంగాణ గుండెకాయ

### బొగ్గు గనుల వేలాన్ని విరమించుకోవాలి.. లేదంటే ఉద్యమిస్తాం
### వైఖరి మార్చుకునేలా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఒప్పించాలి
### టిజెఎస్ అధ్యక్షుడు ప్రొ.కోదండరాం డిమాండ్



**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త :** సింగరేణి బొగ్గు గనుల వేలం ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొ.కోదండరాం డిమాండ్ చేశారు. ఉత్తర తెలంగాణకు గుండెకాయ అయిన సింగరేణిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సోమవారం నాంపల్లిలోని టీజేఎస్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా ప్రతినిధుల సమావేశంలో టీజేఎస్ నేతలు ప్రొ.పీఎల్ విశ్వేశ్వరరావు, బైరి రమేశ్‌తో కలసి ఆయన మాట్లాడుతూ బొగ్గు గనుల మాఫియాను నియంత్రించడానికి 1973లో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ పార్లమెంటు చట్టం ద్వారా జాతీయం చేశారన్నారు. సింగరేణి గనులతో వేలాది మంది జీవితాలు బాగుపడ్డాయనీ, కోల్‌బెల్ట్ ఏరియాలో వేల మందికి ఉపాధి అవకాశాలు లభించాయన్నారు. సింగరేణి బొగ్గు గనుల ద్వారా అత్యధిక ఆదాయాన్ని ఆర్జించడమే కాకుండా రూ.7000 కోట్లను సెస్సులు, రాయితీల రూపంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెల్లిస్తున్నదని చెప్పారు. సింగరేణి చరిత్రను అర్థం చేసుకుని కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనుల వేలం ప్రతి పాదనను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బొగ్గు గనుల తవ్వకాన్ని సింగరేణి సంస్త సమర్థవంతంగా నిర్వహిస్తోందనీ, అందువల్ల ఆ సంస్థనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ అస్థిత్వాన్ని దెబ్బతీసే విధంగా నిర్ణయాలు తీసుకోవద్దని కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. గనుల్ని కచ్చితంగా సుప్రీం కోర్టు చెప్పలేదనీ, సింగరేణిని ఈ చట్టం నుంచి మినహాయించాలని సింగరేణి గనులను ప్రైవేటీకరణ చేస్తే తీవ్రంగా నష్టపోతుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ బిడ్డ అయిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సింగరేణి బొగ్గు గనుల వేలం ప్రతిపాదనను విరమించుకునేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో సింగరేణి పరిరక్షణ కోసం ఆచార్య జయశంకర్ స్ఫూర్తితో ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# కళాశాల, సాంకేతిక విద్య కమిషనర్‌గా శ్రీదేవసేన బదలీ

### పాఠశాల విద్య డైరెక్టర్‌గా ఇవి నరసింహారెడ్డి నియామకం

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో భారీ ఎత్తున ఐఏఎస్ అధికారుల బదలీలు జరిగాయి. భారీగా జరిగిన బద లీల్లో పాఠశాల విద్య కమిషనర్‌గా కొనసాగుతున్న శ్రీదేవసేనను బదలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పాఠశాల విద్య కమిషనర్‌గా కొనసాగుతున్న 2008 ఐఏఎస్ బ్యాచ్‌కి చెందిన శ్రీదేవసేనను కళాశాల, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్‌గా బదలీ చేశారు. ఇప్పటి వరకు గిరిజన సంక్షేమ శాఖ డైరక్టర్‌గా కొనసాగుతున్న ఈవీ నరసింహారెడ్డిని పాఠశాల విద్య డైరక్టర్‌గా బదలీ చేశారు. 2017 బ్యాచ్‌కి చెందిన ఐఏఎస్ అధికారి అయిన ఈవీ నరసింహారెడ్డి పాఠశాల విద్య డైరెక్టర్ బాధ్యతలతో పాటు సమగ్రశిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరక్టర్‌గా, టీజీఈడబ్ల్యూఐడీసీ ఎండీ బాధ్యతలను కొనసాగిస్తారు. ఇప్పటి వరకు ఈ బాధ్యతల్లో ఉన్న మల్లయ్య భట్టును తన పేరెంట్ శాఖ అయిన బీసీ సంక్షేమ శాఖకు బదలీ చేశారు. పాఠశాల విద్య డైరక్టర్‌గా బదలీపై వచ్చిన ఈవీ నరసింహారెడ్డి ఒకప్పుడు స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేశారు. 1989లో జడ్పీహెచ్‌ఎస్ మునిగడప, జగదేవ్‌పూర్‌లో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేశారు. అనంతరం 1997లో గ్రూప్-1 అధికారిగా ఎంపికయ్యారు. వివిధ శాఖల్లో వివిధ హోదాల్లో పనిచేసిన ఆయన 2017లో కన్ఫర్డ్ ఐఏఎస్‌గా ఎంపికయ్యారు. ఇప్పటి వరకు గిరిజన సంక్షేమ శాఖ డైరక్టర్‌గా ఉన్న ఆయనను పాఠశాల విద్య డైరక్టర్‌గా బదలీ చేశారు.

## టూరిజం శాఖ భూములను రియల్‌ఎస్టేట్ అక్రమార్కుల నుంచి కాపాడాలి

### సిఎం రేవంత్‌కు సిపిఐ జాతీయ కార్యవర్గసభ్యుడు చాడ లేఖ

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని టూరిజం శాఖకి చెందిన భూములను రియల్ ఎస్టేట్ అక్రమార్కుల నుంచి కాపాడాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన లేఖ రాశారు. గత అనేకసంవత్సరాల క్రితం హైదరాబాద్ పట్టణంలోని బాబుఘాట్, లంగార్ హౌజ్ వద్ద ఉన్న సర్వే నంబర్ 5/2, 15/2, 13/2లో గల ఒక ఎకరం 8 గుంటల భూమిని టూరిజం అభివృద్ధి నిమిత్తం ప్రభుత్వం టూరిజం శాఖకు కేటాయించారని చాడ తన లేఖలో గుర్తు చేశారు. ఆ భూమిని దేవుని గుడి పేరు చెప్పి కొంత మంది వ్యక్తులు ఆక్రమించుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారని.. అట్టి వారిపై టూరిజం అధికారులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని పేర్కొ న్నారు.



మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వినతిపత్రం ఇస్తున్న గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు

## మార్కెట్ కమిటీల పదవులు ప్రకటించలేదు

### పుకార్లు నమ్మకండి: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**గజ్వేల్, జూన్ 24, ప్రభాతవార్త:** గజ్వేల్ నియోజకవర్గంలోని నాలుగు మార్కెట్ కమిటీలకు సంబంధించి పదవులు ఇంకా ఎవరికి ఇవ్వలేదని, అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అందరిని సంప్రదించిన తర్వాతనే మార్కెట్ కమిటీ చైర్మన్‌లను, డైరెక్టర్లను అధికారికంగా ప్రకటిస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు పేర్కొన్నట్లు టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్‌రావు తెలిపారు.
ఈ సందర్భంగా బండారు శ్రీకాంత్‌రావు ఆధ్వర్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు గజ్వేల్ నియోజకవర్గానికి సంబంధించి నామినేటెడ్ పోస్టుల గురించి ప్రతిపాదించిన పేర్లను అందించారు.
అనంతరం బండారు శ్రీకాంత్‌రావు మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులతో కలుపుకుపోయి నామినేటెడ్ పోస్టుల గురించి చర్చించాలన్నారు. సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి తన అనుచర వర్గానికే నామినేటెడ్ పోస్టులను కట్టబెడుతున్నారని, అందుకే మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, దామోదర్ రాజనర్సింహలకు వినతిపత్రం అందించినట్లు తెలిపారు.
ఆయన వెంట టిపిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి, కప్పర భానుప్రకాష్‌రావు, బయ్యారం మల్లారెడ్డి, కొమ్ము విజయ్, వెంకట్రాంరెడ్డి, రాచకొండ ప్రశాంత్, శ్రీనివాస్‌గుప్త, వడ్లకొండ రవీందర్‌గౌడ్, అనిల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## రైతుల రుణమాఫీ ఇష్టపడని కెసిఆర్, కెటిఆర్

సన్న,చిన్నకారు రైతులకు రైతుబంధు ఇవ్వని గత పాలకులు
ధరణి పోర్టల్‌తో లక్షల మందిని రోడ్డున పడేసిన కెటిఆర్
జగదీశ్‌రెడ్డి వందల ఎకరాలు కబ్జా చేశాడు
కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం కెసిఆర్, కెటిఆర్‌లకు ఇష్టం లేనట్లు ఉంది మంచి విషయాన్ని కూడా జీర్ణించుకోలేక పోతున్నారని కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి విమర్శించారు. సోమవారం గాంధీభవన్‌లో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ కేటిఆర్ ఒక కోతల మాస్టర్ కోతిలాగ మాట్లాడుతుండు అని ఎద్దేవాచేశారు. ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రుణమాఫి చేసిండు అని ఆయన అన్నారు. ఇది నిజానికి చారిత్రాత్మక నిర్ణయం అధికారం కోల్పోయినా కెటిఆర్ నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. మీ నిర్వాకం వల్ల 18లక్షల ఎకరాల భూమిని పార్ట్ బిలో పెట్టిండ్రు అనిఆయన గుర్తుచేశారు. కెటిఆర్ మంత్రిగా ధరణిపోర్టల్ రూపొందించి ఆయన చేసిన నిర్వాకం వల్లే లక్షల కుటుంబాలు బజారులో పడ్డాయని అన్నారు. కెసిఆర్ నిజమైన సన్నాచిన్నకారురైతులకు రైతుబంధు ఇవ్వలేదు ఆ నిర్వాకానికి కెటిఆర్ కూడా బాధ్యుడే అని ఆయన ఆపాదించారు. రైతుభరోసా లబ్ది కలిగించేందుకు వాస్తవాలనుతెలుసుకోవడానికి కమిటీ వేస్తే కెసిఆర్ కెటిఆర్‌లకు ఏం ఇబ్బంది అని ఆయన ప్రశ్నించారు. వేల కోట్ల ప్రజాసొమ్మును దుర్వినియోగం చేసిండ్రు అని ఆయన ఆరోపించారు. నల్లగొండ మాజీమంత్రిజగదీష్ రెడ్డి ధరణిలో పెట్టి నల్లగొండ జిల్లాలో వందల ఎకరాలను కబ్జాపెట్టిండు త్వరలో జగదీష్ రెడ్డి బండాం బయటపెడుతాం అనిఆయన హెచ్చరించారు. ధరణిలో జరిగిన అక్రమాలను బయటకు తీస్తాం అని ఆయన తెలిపారు.

## విద్యార్థులు బిజెపిని బొందపెట్టుడు ఖాయం

### రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు



**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** టిఎస్‌పిఎస్‌సి అక్రమాలను సహించని నిరుద్యోగులు బిఆర్ఎస్‌ను మొన్నటి ఎన్నికల్లో బొందపెట్టారని ఇక నీట్ అక్రమాలకు విద్యార్థుల సమాధానం చెప్పడమే కాదు బిజెపిని దేశంలో బొంద పెడుతారని తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత అన్నారు.
తెలంగాణ మహిళా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం సోమవారం ఇందిరాభవన్‌లో మొగిలి సునీతరావు అధ్యక్షత జరిగింది. నీట్ పరీక్ష అక్రమాలను అరికట్టడానికి ఈ నెల 27న ఢిల్లీలో జరిగే పార్లమెంట్ ముట్టడిలో తెలంగాణ మహిళలు పోరాటం చేసి విద్యార్థులకు న్యాయం చేస్తారని ఆమె తెలిపారు.

**బిజెపి కార్యాలయం ముట్టడికి ప్రయత్నం.. తీవ్రఉద్రికత్త**

నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలను నిలదీసి విద్యార్థులకు న్యాయం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు నాయక త్వంలో కొంగునడుము చుట్టుకొని బిజెపి కార్యాయలం ముట్ట డికి మధ్యాహ్నం బయలు దేరారు. అంతకు ముందు ఇందిరా భవన్‌లో మహిళా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం జరిగింది.
33 జిల్లాల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాళ్లు, సెక్రటరీరలు, మండల, బ్లాక్ స్థాయి నాయకులు పెద్ద ఎత్తున ఇందిరా భవన్ నుంచి బిజెపి ఆఫీసుకు బయలుదేరారు. పోలీసులు పెద్ద ఎత్తున ఇందిరాభవన్ వద్దకుచేరుకొని మహిళా కాంగ్రెస్ నాయకులను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా తీవ్ర ఉద్రికత్తత నెలకొంది.

## అన్యాయమెక్కడ జరిగితే అక్కడ నేనుంటా

### మాజీ పిసిసి చీఫ్ విహెచ్

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లాలో చెంచుల గూడెం రేపు వెళ్ళుతున్నా అక్కడ చెంచులకు జరిగిన అన్యాయం పై వాస్తవాలు తెలుసుకుంటా ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ నేనుంటా అని పిసిసి మాజీ అధ్యక్షుడు, మాజీ ఎంపి వి.హనుమంతరావు అన్నా రు. సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ త్వరలో దేశవ్యాప్తంగా తిరుగుతా తెలంగాణ,ఆంధ్రాలో ముందుగాల పర్యటిస్తా రాహుల్‌గాంధీ భారత్‌జోడో భారత్‌న్యాయ్‌యాత్రసందేశాన్ని అందరికిచేరవేస్తా అని హనుమంతరావు తెలిపారు. కొద్దితేడాతోనే ఇండియా కూటమి కేంద్రంలో అధికారంలోకి రాలేకపోయిందని అయినా బడుగుబలహీన వర్గాల కోసం రాహల్‌గాంధీ ఆలోచన విధానం మరింతపెదను పెడుతున్నదని ఆయన వ్యాఖ్యానించారు. అధికారంలోకి వస్తే కులగణ మొదటచేపట్టేవారని ఇప్పటికైనా కులగణ చేపట్టాలని రాహుల్‌గాంధీ పార్లమెంట్‌లో నిలదీయాలని నేను ఆయనకు లేఖరాస్తున్నానని హనుమంతరావు తెలిపారు. రాహుల్‌గాంధీ తప్పకుండా కులగణ బిల్లుకోసం పోరాడుతాడని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగాలంటే అది కేవలం రాహుల్ గాంధీతోనే సాధ్యమని ఆయన అన్నారు.

## నీట్ పరీక్షను రద్దుచేసి మళ్లీ నిర్వహించాలి

### యూత్ కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి సురభిద్వివేది

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** నీట్ పరీక్షను రద్దుచేసి ఎన్‌టిఏను రద్దుచేసి మళ్ళీ ఏదైనా ప్రఖ్యాత యూనివర్సిటీ ఆధ్వర్యంలో పరీక్షను మళ్ళీ నిర్వహించాలని అఖిల భారత యూత్ కాంగ్రెస్ నాయకురాలు తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ సురభి ద్వివేది డిమాండ్ చేశారు. గాంధీభవన్‌లో సోమవారం విలేఖరులతో మాట్లాడుతూ నీట్ మెడకల్ విద్యను అభ్యసించాలనుకొనే విద్యార్థులకు అతి ముఖ్యమైన ప్రవేశ పరీక్ష ఆ పేపర్ లీకేజి అయినట్లు తెలిసి కూడా ఇప్పటికి చర్యలు తీసుకోకపోవడం బాధకరం అని ఆమె అన్నారు. విద్యార్థులు తమకు న్యాయం చేయాలని నేడు నిరసనచేస్తుంటే పోలీసులు లాఠీలు ప్రయోగించి వారిని అణిచివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ ప్రధాని చదువుకోలేదు అందుకే విద్య ప్రాధాన్యత విద్యార్థుల ఆవేదన పట్టించుకోవడం లేదని సురభిద్వివేది ఆరోపించారు.
చలో ఢిల్లీతో దేశంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో విద్యార్థులను దేశరాజధానికి తరలించి నీట్ అక్రమాలపై నిగ్గుతేల్చడానికి పోరాటం చేస్తామని ఆమె తెలిపారు. తెలంగాణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి మాట్లాడుతూ ఈనెల 27న ఢిల్లీలో పార్లమెంట్‌ను ముట్టడించి నీట్ విద్యార్థులకు న్యాయం జరిగేలా పోరాటం చేశారు. తెలంగాణ నుంచి భారీగా ఢిల్లీకి తరలి పోతున్నామని ఆయన తెలిపారు.
విద్యార్థులను అనేక ఇబ్బందులు పెడుతూ విద్యావ్యవస్థను నాశనం చేసిన బిజెపిని గద్దెదించాలని 24లక్షల మంది విద్యార్థులు తిరుగబాటు చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. మతాలను రెచ్చగొట్టిఅధికారంలోకి వచ్చిన బిజెపి అన్ని వ్యవస్థలను దెబ్బతీస్తూ కార్పొరేటు శక్తులకు ధనవంతులకు అన్ని అవకాశాల వచ్చేలా కుట్రలు చేస్తున్నదని శివసేనా రెడ్డి ఆరోపించారు.

## ఘాన్సీమియాగూడలో చిరుత?

### హైనాగా కొందరి అనుమానం
### ఆందోళనలో గ్రామస్తులు

**హైదరాబాద్ (శంషాబాద్), జూన్ 24, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగర శివరులోని శంషాబాద్ మండల పరిధిలోని ఘాన్సీమియా గూడలో సంచరి స్తున్న వింత జంతువు చిరుతపులి అని గ్రామస్తులు అనుమానిసస్తుండగా అయినా అది చిరుతపులి కాదు హైనా అని అటవీశాఖ అధికారులు పేర్కొం టున్నారు. ఆదివారం ఘాన్సీమియా గూడలో గ్రామ శివారులోని ఓ లేగ దూడపై, మరో కుక్కపై వింత జంతువు దాడిచేసి హతమార్చింది. విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఇది చిరుత పులి అని పేర్కొంటూ అటవీ శాఖ అదికారులకు ఫిర్యాదు చేశారు. లేగదూడ కుక్కపిల్ల మరణించిన పరిసర ప్రాంతాలను సిసి కెమెరాలు పరిశీలించగా అక్కడికి వచ్చిన జంతువు అసంపూర్తిగా కనిసిస్తున్నది. జంతువు రూపం పూర్తిగా కనిపించకపోవడంతో అది చిరుతపులా? లేక హైనా నా అని అయోమయానికి గురవుతున్నారు. ఇటీవల రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో చిరుత పులి సంచరించడంతో ఐదు రోజులపాటు వల పన్నీ అటవీశాఖ అధికారులు దానిని బంధించారు. కాగా ఆ సమ యంలో చిరుత పులితో పాటు మరో రెండు కూనలు కూడ ఉన్నట్లు ప్రచారం జరిగింది. అటవీ శాఖ అధికారులు మాత్రం ఆ సమయంలో చిరుత పులిని మాత్రమే బంధిం చారు. అప్పట్లో తప్పిం చున్న చిరుత కూనలు అటవీ ప్రాంతంలో సంచ రిస్తూ ఘాన్సీమియా గూడ గ్రామానికి చేరుకున్నాయని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయమై అటవీశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఇది హైనా అయి ఉండవచ్చునని వారు అనుమానిస్తున్నారు.



పులి ఆనవాళ్లను పరిశీలిస్తున్న అటవీ అధికారులు

## సరకుల వ్యాపారం పేరిట రూ.4.09 కోట్ల టోకరా

### సిసిఎస్‌కు చిక్కిన నేరగాడు

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** నిత్యావసర వస్తువుల వ్యాపారం నిర్వహిస్తున్న తమ కంపెనీల్లో పెట్టుబడులు పెడితే దండిగా లాభాలు వచ్చేలా చూస్తామని పలువురిని నమ్మించి నాలుగు కోట్ల తొమ్మిది లక్షల రూపాయలు మోసం చేసిన ఓ కేడీని సిసిఎస్ పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిసిఎస్ డిసిపి శ్వేత సోమవారం మీడియాకు వెల్లడించారు. హైదరాబాద్‌కు చెందిన సింధూజతో పాటు మరికొందరిని కర్నాటకలోని ఉడిపి ప్రాంతానికి చెందిన మడివాల రాజేష్ అనే వ్యక్తి నిత్యావసర సరుకుల వ్యాపారంలో వున్న తమ కంపెనీలు దీక్షా ట్రేడర్స్, ప్రహనేషా ట్రేడర్స్‌లో పెట్టుబడులు పెట్టాలని నమ్మించాడు. తమ కంపెనీలు మంచి లాభాలు గడిస్తున్నాయని, అతి తక్కువ వ్యవధిలోనే 50 శాతం లాభాలు వచ్చేలా చూస్తామని నమ్మించాడు. ఈ లాభాలను ఐదు నెలల వ్యవధిలో 20 విడత లుగా ఇస్తామని నమ్మించాడు. కాగా ఇతని మాటలను నమ్మిన సింధూజ సహా ఇతరులు నాలుగు కోట్ల తొమ్మిది లక్షల రూపాయలను గత ఏడాది డిసెంబర్ నెల నుం చి ఈ ఏడాది ఏప్రిల్ వరకు పలు దఫాలుగా పెట్టుబడులుగా పెట్టారు. అయితే దీని తరువాత రాజేష్ పత్తా లేకుండా పోయాడు. దీంతో బాధితులు ఏప్రిల్ నెల ఒకటవ తేదీన సిసిఎస్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేబట్టిన సిసిఎస్ వైట్ కాలర్ ఎసిపి కిరణ్ కుమార్ నేతృత్వంలోని పోలీసు బృందం సదరు నేరగాడు రాజేష్‌ను ఆదివారం నాడు హైదరాబాద్‌లోని హబ్సిగూడలో అరెస్టు చేసింది. నిందితుడిపై తెలంగాణ డిపాజిటర్ల రక్షణ చట్టం కింద కేసు నమోదు చేశారు. ఇతగాడు బాధితుల డబ్బులను ఏం చేశాడనే కోణంలో విచారిస్తున్నారు.



సిసిఎస్‌కు చిక్కిన నేరగాడు

## బిఆర్ఎస్‌కు ఇచ్చిన 11 ఎకరాలు స్వాధీనం చేసుకోవాలి

### ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ గతంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను చేర్చుకొని భట్టి విక్రమార్కకు ప్రతిపక్షహోదా కూడా లేకుండా కుట్ర చేసిందని ఇప్పుడు కాంగ్రెస్‌లో ఆపార్టీ ఎమ్మెల్యేలు చేరడాన్ని తప్పుపట్టడం ఏంటని తెలంగాణ ప్రభుత్వసలహాదారు మహ్మద్‌షబ్బీర్ అని ప్రశ్నించారు. సోమవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ శాసనమండలిలో కూడా నా ప్రతిపక్షహోదాను తగ్గించారని గతంను గుర్తుచేసుకున్నారు. మాపార్టీ ఎంఎల్ఏలను ఎమ్మెల్సీలను చేర్చుకొని ఇప్పుడు అనర్హత వేటు గురించి మాట్లాడుతున్నారని షబ్బీర్ మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఎనిమిది లోక్‌సభ నియోజకవర్గాల్లో డిపా జిట్లు కోల్పోయిందని బిఆర్ఎస్ ఖతమైందని కోకాపేటలో ఆ పార్టీకి ఇచ్చిని 11 ఎకరాల భూమిని వెనక్కితీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆ భూమిని వెనక్కితీసుకొని జర్నలిస్టులకు పంపిణీ చేయాలని లేదా ఆ భూమిని వేలంపాటలో విక్రయించి రుణమాఫి చేయాలని ఆయన సూచించారు. బిఆర్ఎస్‌కు ఇప్పుడు ఉన్న ఆఫీసు ఎక్కువ కాంగ్రెస్‌పార్టీకి ఇప్పటికి ఆఫీసులేదని ఆయన అన్నారు. తెలంగాణని అంగరి బజారులో అమ్మకానికి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ పెట్టారని షబ్బీర్ దుయ్యబట్టారు.

## మల్లన్న ఆలయంలో ఉద్యోగుల ఘర్షణ

### ఇఓ ఎదుటే కొట్టుకున్న వైనం
### మెమో జారీ చేసిన ఇఓ

**కొమురవెల్లి, జూన్ 24, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లన్న అలయం వివాదాలకు నిలయంగా మారింది. భక్తుల సౌకర్యాలు కల్పించడంలో అలయ అధికారులు, సిబ్బంది విలఫమవుతున్నారు. అక్రమార్జననే లక్ష్యంగా కొంత మంది అధికారులు అందిన కాడికి దోచుకుంటున్నారన్న అరోపణలు సైతం ఘాటుగానే వినిపిస్తున్నాయి. తాజాగా ద్వితీయ శ్రేణి ఉద్యోగులు సకాలంలో హాజరు కాకపోవడం నెలలో పది. పదిహేను రోజులకు మించి హాజరు కావడం లేదని తెలుస్తుంది. ఈ విషయంలో ఇద్దరు ఉద్యోగుల మధ్య ఘర్షణ జరిగింది. ఇదంతా అలయ ఈవో ఎదుటే జరిగిన అయన ప్రేక్షక పాత్ర వహించడం పట్ల పలు అనుమానాలకు తావిస్తోంది. తాజాగా అదివారం మల్లికార్జున స్వామి వారి అలయంలో పని చేస్తున్న అలయ ఉద్యోగి ఏఈ బ్రహ్మాండ్లపల్లి అంజన్నపై ఏఈవో గంగ శ్రీనివాస్ ప్లంబర్ సార్ల విజయ్‌కుమార్ దాడి చేశారు. అని అంజయ్య అన్నారు. తెలిపిన వివరాల ప్రకారం మల్లన్న అలయంలో ఏఈవోగా పని చేస్తున్న తనను ఏఓ గంగ శ్రీనివాస్, ప్లంబర్ సార్ల విజయ్‌కుమార్‌లు కలిసి కొట్టారను. అలయ అధికారి అలూరి బాలాజీ శర్మ ముందే నాపై దాడి చేశారన్నారు. 30 యేండ్లుగా దేవాదాయశాఖలో పని చేస్తున్నానన్నారు. తనపై ఇప్పటి వరకు ఎలాంటి అరోపణలు లేవన్నారు. ఇప్పుడు అలయంలో జరుగుతున్న విషయాలన్ని పత్రిక ప్రతినిధులకు నా ద్వారా తెలుస్తుందని అనుమానంతో నాపై దాడి చేశారన్నారు. ఇద్దరు వ్యక్తులు ఇదంతా అలయ అధికారి బాలాజీశర్మ ముందే అయన కార్యాలయంలో జరిగిన సంఘటన అని ఇదంతా జరుగుతున్నప్పటికే కూడా చూస్తూ కూర్చున్నారు తప్ప వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అవేదన వక్తం చేశారు. అలయంలో పని చేస్తున్న తనకు ఎలాంటి రక్షణ లేకుండా పోయిందని వాపో యారు. వారిపై చర్యలు తీసుకోవా లన్నారు.



మల్లన్న ఆలయం

**మెమో జారీ చేసిన అలయ ఇఓ**

ఏఈఓ గంగ శ్రీనివాస్, ఏఈ అంజయ్య, ప్లంబర్ సార్ల విజయ్‌కుమార్‌కు దుర్భాషలాడుతూ దాడి చేసుకున్న విషయంలో సంజాయిషీలు కోరుతూ మెమోలు జారీ చేశామని

## సైదాబాద్‌లో గాల్లోకి పోలీసు కాల్పులు

**హైదరాబాద్ (సైదాబాద్), జూన్ 24, ప్రభాతవార్త:** పాత నేరస్తుడైన చైన్ స్నాచర్ తిరుగుతున్నాడన్న సమాచారం మేరకు పోలీసులు అక్కడకు వెళ్లి నేరస్తుడిని పట్టుకోవడానికి ప్రయత్నించగా పోలీసులను నెట్టివేసి పారిపోవడానికి ప్రయత్నించాడు. దీంతో పారిపోతున్న నేరస్తుడిని పట్టుకోవడానికి పోలీసులు వెంటపడ్డారు. ఈ క్రమంలో పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో కలకలం సృష్టించిన ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.
ఆదివారంరాత్రి 11 గంటల ప్రాంతంలో శంకేశ్వర్ బజార్‌లో పాత చైన్ స్నాచర్ అమీర్ అనుమానాస్పద స్థితిలో తిరుగుతున్నాడన్న సమాచారం సైదాబాద్ పోలీసులకు అందింది. దీంతో ఇద్దరు కానిస్టేబుళ్లు వెంటనే అక్కడకు చేరుకున్నారు.
అనుమానాస్పద స్థితిలో తిరుగుతున్న అమీర్‌ను గుర్తించి తనిఖీ చేయడానికి ప్రయత్నించగా పోలీసులను నెట్టి వేసి అక్కడ నుంచి పరుగెత్తాడు. దీంతో వెంటనే అప్రమత్తమైన పోలీసులు అతడిని వెంబడించి పట్టుకోవడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలోనే హెచ్చరికగా పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. కాగా సంఘటన అనంతరం పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లుగా సమాచారం.

## ఈశ్వరమ్మ కేసును ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా విచారించాలి

### మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** నాగం కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలానికి చెందిన చెంచుమహిళ ఈశ్వరమ్మను చిత్రహింసలుపెట్టి అత్యాచారం, హత్యాయత్నం చేసిన నిందితుల కేసును పాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా విచారించి కఠినంగా శిక్షించాలని ,భవిష్యత్‌లో ఆదివాసీ, దళితులు, మహిళలపై దాడులు జరగకుండా చూడాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు సోమ వారం నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలిని పరామర్శిచి కుటుంబసభ్యులతో మాట్లాడారు. నిందితులు వారి భూమి కాజేడానికి ఈ ఘాతుకానికి పాల్పడ్డట్లు తెలిసిందని నిందితులు ఆక్రమించిన చెంచుల భూములతో పాటు నిందితుల భూములు స్వాధీనం చేసుకుని బాధిత కుటుంబానికి ఇవ్వాలని చెన్నయ్య డిమాండ్ చేశారు.

## రెండు లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వాలంటూ టిజిపిఎస్సీ ముట్టడి

రాజారాంయాదవ్, ఎల్చాల దత్తాత్రేయను అరెస్టు చేసిన ఒయు పోలీసులు

**హైదరాబాద్ (తార్నాక), జూన్ 24, ప్రభాతవార్త :** కాంగ్రెస్ హామి ఇచ్చిన ప్రకారం రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాల భర్తీకి ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఓ.యూ నిరుద్యోగ సమాఖ్య ఆధ్వర్యంలో ఓ.యూ విద్యార్థి నాయకులు, సంఘాల ఆద్వర్యంలో టీజీపీఎస్సీ కార్యాలయాన్ని ముట్టడించారు. ఓ.యూ నుంచి ర్యాలీగా వెళుతుండగా వారిని ఓ.యూ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి నిరుద్యోగ సమాఖ్య రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు రాజారాంయాదవ్, ఓ.యూ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు ఎల్చాల దత్తాత్రేయ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఓట్లకోసమే కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు చేసి నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని సీఎం రేవంత్ ఇచ్చిన హామి ఏమైందని ప్రశ్నించారు. ప్రజా ప్రతినిధులను కొనుగోలు చేసే కార్యక్రమంలో బిజీగా ఉన్న రేవంత్ నిరుద్యోగులను పట్టించుకోవడంలేని పరిస్థితిలో ఉన్నారని ఆరోపించారు. మెగా డీఎస్సీ, గ్రూప్..2, డీఎల్ ఉద్యోగాల భర్తీ ఏమైందని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కొంపెల్లి రాజు, విద్యార్థి జేఏసీ నాయకులు మన అశోక్ యాదవ్, లింగం, శాలివాహన, జక్కుల మధుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఆదివాసీ మహిళ కుటుంబానికి ప్రభుత్వం అండ

నిందితులపై కఠినచర్యలు తీసుకుంటాం..
మంత్రి జూపల్లితో కలసి బాధిత మహిళను పరామర్శించిన డిప్యూటీ సిఎం భట్టి

**హైదరాబాద్ (పంజగుట్ట), ప్రభాతవార్త:** ఆదివాసీ బాధిత మహిళను, ఆమె కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందించి ఆదుకుం టుందని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. మంత్రి జూపల్లితో కలసి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన ఆదివాసీ బాధితురాలిని, ఆమె కుటుంబ సభ్యులను ఇరువురు మంత్రులు పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం మొల చింతలపల్లికి చెందిన చెంచు ఆదివాసీ మహిళపై జరిగిన అత్యాచార ఘటన అమాన వీయమని యావత్ సమాజం దీనిని ఖండించాలన్నారు. బాధితురాలిన పరామర్శించిన అనం తరం మంత్రి జూపల్లితో కలసి మీడియాతో మాట్లాడారు. ఘటన సమాచారం తెలిసిన వెంటనే మంత్రిజూపల్లి కృష్ణారావు బాధితురాలిని నాగర్‌కర్నూల్ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారని మెరుగైన చికిత్సకోసం నిమ్స్ ఆసుపత్రికి తరలించారని వివరించారు. ఘటన విషయాన్ని మంత్రి జూపల్లి ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకు వెళ్ళారని వివరించారు. ఎంత ఖర్చు అయినా సరే బాధితురాలు పూర్తిగా కోలుకునే వరకుఉచితంగా ప్రభుత్వం వైద్య సహాయం అందిస్తుందని డిప్యూటీ సీయం తెలిపారు. ఇల్లు లేని పక్షంలో ఇందిరమ్మ ఇల్లు, ఇద్దరు పిల్లలను ఆశ్రమ పాఠశాలలో వారు ఎంతవరకు చదువుకుంటు అంతవరకు చదివిస్తామన్నారు. సాగుకు వ్యవసాయ భూమి కేటాయించడం వంటి అన్నిచర్యలు చేపడతామన్నారు. ఈ ఘటనలో సమీపబంధువులైన బావ, అక్కతో పాటు బయట ఒకరి ద్దరు ఉన్నట్లు సమాచారం ఉందన్నారు. నిందితులను ఇప్పటికే రిమాండ్‌కు తరలించారని, ఈ ఘటనలోపూర్తి సమాచారం సేకరించి బాధ్యు లైన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని ఆదేశం చినట్లు తెలిపారు. మీడియా సమావేశానికి ముందు ఆసుపత్రిలో బాధితురాలితో పాటు ఆమె కుటుంబసభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ప్రస్తుతం అందుతున్న వైద్య సహాయం గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స అందించాలని, పూర్తి ఆరోగ్యంగా కోలుకున్న తర్వాతే డిశ్చార్జ్ చేయాలని వైద్యులకు సూచించారు.

## ఎమ్మెల్యే నాగేందర్ అనర్హత వేటుపై ఉత్కంఠ

### 27న హైకోర్టులో విచారణ
### న్యాయం జరగకపోతే సుప్రీంకు..
### బిఆర్ఎస్ కీలక నిర్ణయం

**హైదరాబాద్ (పంజగుట్ట), ప్రభాతవార్త:** ప్రజల తీర్పుకు వ్యతిరేకంగా తమ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరుతున్నఎమ్మెల్యేల అనర్హత విషయంలో బీఆర్ఎస్ సీరియస్‌గా దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఖైరతాబాద్ శాసనసభ్యుడు దానం నాగేందర్ విషయంలో బీఆర్ఎస్ అధిష్టానం ప్రత్యేక దృష్టిపెట్టి ఆయనను అనర్హుడుగా చేయడానికి న్యాయ పరంగా ఉన్న అన్ని అవకాశాలను పరిశీలించడానికి ప్రత్యేక సన్నాహాలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇప్పటికే దానం నాగేందర్ కాంగ్రెస్ పార్టీలోచేరి మూడు నెలలు పూర్తికానున్న నేపథ్యంలో సుప్రీంకోర్టు గడప తొక్కేందుకు ఆ పార్టీ న్యాయనిపుణులతో చర్చిస్తున్నట్లు సమా చారం. సుప్రీం కోర్టు గతంలో ఇచ్చిన తీర్పు ప్రకారం మూడు నెలల్లో అనర్హత పిటిషన్‌పైన స్పీకర్ నిర్ణయం తీసుకోవలసిన నిబంధన ఉంది. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పులో పేరా నంబర్ 30,33 ప్రకారం హైకోర్టు వెంటనే నిర్ణయం తీసుకోవలసి ఉంది. ఈ నెల 27న హైకోర్టులో దానం నాగేందర్ అనర్హత అంశంపై విచారణ ఉంది. హైకోర్టు వెంటనే నింబంధనల ప్రకారం నిర్ణయం తీసకోనిపక్షంలో సుప్రీంకోర్టుకు వెళ్లాలని ఇప్పటికే బిఆర్ఎస్ న్యాయబృందం తగిన ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం.



# రాములమ్మ ఈజ్ బ్యాక్

**ఎన్‌కెఆర్21** మూవీ టాలీవుడ్ సీనియర్ నటి విజయశాంతి కీలకపాత్రలో నటిస్తున్న సంగతి తెలిసిందే. అయితే విజయశాంతి పుట్టిన రోజు సందర్భంగా మూవీ నుంచి రాములమ్మ ఫస్ట్‌లుక్‌తో పాటు స్పెషల్ అండ్ పవర్‌ఫుల్ గ్లింప్స్ రిలీజ్ చేశారు. టాలీవుడ్ స్క్రీన్ లేడీ ఓరియెంటెడ్ చిత్రాలతో విజయాలు అందుకున్న నటి విజయశాంతి. హీరోలకు దీటుగా యాక్షన్ ఎపిసోడ్స్‌లో నటించి సంచలనం సృష్టించారు. లేడీ అమితాబ్, లేడీ సూపర్‌స్టార్‌గా పేరు సంపాదించుకున్నారు. అయితే ఆమె నటించిన పలు హిట్ చిత్రాల్లో కర్తవ్యం కూడా ఒకటి. తెలుగు తెరపై ఒక చరిత్ర సృష్టించిన ఈ చిత్రంలో పోలీస్ ఆఫీసర్ వైజయంతిగా నటించి విజయశాంతి సూపర్‌స్టార్ అయ్యారు. అప్పటి వరకు పోలీసు పాత్రలో ఇతర ఏ నటి కూడా అంత పవర్‌ఫుల్‌గా నటించలేదు. కానీ విజయశాంతి మాత్రం నటించి సెన్సేషన్ క్రియేట్ చేశారు. ఆ సినిమా అప్పట్లో ప్రేక్షకులపై చాలా ప్రభావం చూపించింది. ఎందరికో స్ఫూర్తిని కూడా ఇచ్చింది.

అయితే ఇప్పుడు చాలా యేళ్ల తర్వాత మళ్లీ విజయశాంతి పోలీసు ఆఫీసర్ వైజయంతిగా కనపడనున్నారు. అది నందమూరి కళ్యాణ్‌రామ్ చిత్రం కోసం. డెవిల్ సక్సెస్ తర్వాత నందమూరి కళ్యాణ్‌రామ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ ఎన్‌కెఆర్21. యాక్షన్ జానర్‌లో రానున్న ఈ చిత్రంతో ప్రదీప్ చిలుకూరి దర్శకుడిగా పరిచయమవుతున్నారు. అయితే విజయశాంతి పుట్టినరోజు సందర్భంగా మూవీ నుంచి రాములమ్మ ఫస్ట్‌లుక్‌తో పాటు స్పెషల్ అండ్ పవర్‌ఫుల్ రాములమ్మ ఫస్ట్‌లుక్‌తో పాటు స్పెషల్ అండ్ పవర్‌ఫుల్ గ్లింప్స్ రిలీజ్ చేశారు మేకర్స్. 'వైజయంతి ఐపీఎ. తన పట్టుకుంటే పోలీసు తుపాకీకి ధైర్యం వస్తుంది. వేసుకుంటే యూనిఫామ్‌కు పౌరుషం వస్తుంది. తనే ఒక యుద్ధం. నేనే తన సైన్యం అంటూ విజయశాంతిని ఉద్దేశిస్తూ కళ్యాణ్‌రామ్ చెప్పే డైలాగ్ గూస్ బంప్స్ తెప్పిస్తోంది. ఇందులో విజయశాంతి యాక్షన్ మోడ్‌లోనూ కనిపించింది. బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ కూడా అదిరిపోయింది. కాగా, సినిమాను అశోక క్రియేషన్స్ నిర్మిస్తోంది. అశోక్ వర్ధన్ ముప్ప, సునిల్ బలుసు, ఎన్టీఆర్ ఆర్ట్స్‌తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి విడుదలైన కళ్యాణ్‌రామ్ చెప్పే డైలాగ్ గూస్ బంప్స్ తెప్పిస్తోంది. ఇందులో విజయశాంతి యాక్షన్ మోడ్‌లోనూ కనిపించింది. బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ కూడా అదిరిపోయింది. కాగా,

సినిమాను అశోక్ క్రియేషన్స్ నిర్మిస్తోంది. అశోక్ వర్ధన్ ముప్ప, సునిల్ బలుసు, ఎన్టీఆర్‌తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి విడుదలైన కళ్యాణ్‌రామ్ ఫస్ట్ లుక్ కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది.

# 'భారతీయుడు 2' ట్రైలర్ విడుదల

**యూనివర్సల్ స్టార్** కమల్ హాసన్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్‌తో పాటు ప్రముఖ నిర్మాణ సంస్థ రెడ్ జెయింట్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మించిన భారీబడ్జెట్ చిత్రం 'భారతీయుడు 2'. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో జులై 12న ఈచిత్రం గ్రాండ్ లెవల్లో రిలీజ్ కానుంది. చిత్రయూనిట్ ప్రమోషనల్ ప్లానింగ్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఈ క్రమంలో నేడు 'భారతీయుడు 2' ట్రైలర్‌ను తెలుగు, తమిళ హిందీ భాషల్లో విడుదలైంది. 'భారతీయుడు 2' మూవీ తెలుగు థియేట్రికల్ హక్కులను ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్మెంట్స్ ఎల్ఎల్‌పి, సిడెడ్ హక్కులను శ్రీలక్ష్మి మూవీస్ సంస్థలు దక్కించుకున్నాయి. 'భారతీయుడు 2' ట్రైలర్ అనౌన్స్ మెంట్ డేట్‌ను తెలియజేస్తూ మేకర్స్ పోస్టర్‌ను విడుదల చేశారు. అందులో ముసలి పాత్రలోని కమల్‌హాసన్ ట్రాలీబ్యాగ్‌తో మెట్లు ఎక్కుతున్నారు. అంటే పోస్టర్‌తో ట్రైలర్ వచ్చేస్తుందనే విషయాన్ని సింబాలిక్‌గా చక్కగా చెప్పినట్లుంది పోస్టర్ చూస్తుంటే, అవినీతికి వ్యతిరేకంగా పోరాటం చేసిన సేనాపతిగా 'భారతీయుడు' చిత్రంలో కమల్ హాసన్ మెప్పించారు. ఇప్పుడు దీనికి కొనసాగింపుగా 'భారతీయుడు 2' రానుంది. మూవీపై భారీ ఎక్స్‌పెక్టేషన్స్ నెలకొన్నాయి. సేనాపతిగా మరోసారి కమల్ హాసన్ బాక్సీఫీస్ రికార్డులను తిరగరాయబోతున్నారోనంటూ అభిమానులు, సినీ ప్రేమికులు, ట్రేడ్ వర్గాలు సహా అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 'భారతీయుడు 2' సినిమాపై ఉన్న అంచనాలకు అనుగుణంగా ప్రమో షనల్ ప్లానింగ్ టీమ్ కంటెంట్‌ను ప్రేక్షకులకు అందిస్తోంది. కమల్‌హాసన్ టైటిల్‌పాత్రలో నటిస్తోన్న ఈ చిత్రంలో సిద్ధార్థ్, కాజల్‌అగర్వాల్, రకుల్‌ప్రీత్ సింగ్, ప్రియా భవానీ శంకర్, ఎస్.జె.సూర్య, బాబీ సింహ తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. రవి వర్మన్ సినిమాటోగ్రఫీ అందిస్తోన్న ఈ చిత్రానికి అనురుద్ రవిచంద్రన్ సంగీతాన్ని అందిస్తున్నారు. ఎ.శ్రీకర ప్రసాద్ ఎడిటర్, ప్రొడక్షన్ డిజైనర్‌గా టి.ముత్తు రాజ్‌గా వర్క్ చేస్తున్నారు. బి.జయమోహన్, కబి లన్ వైరముత్తు, లక్ష్మీ శరవణకుమార్‌లతో కలిసి డైరెక్టర్ శంకర్ స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. ఈ కలయిక ప్రేక్షకులకు తిరుగులేని సినిమాటిక్ ఎక్స్ పీరియెన్స్‌ను అందిస్తుందనటంలో సందేహం లేదు. భారీ బడ్జెట్ తో 'భారతీయుడు 2'లో క్రియేటివ్ బ్రిలియన్స్ క్రియేట్ చేస్తున్నారు. ఇది సినిమా ప్రపంచంలో ఓ సరికొత్త మైలురాయిని క్రియేట్ చేయడానికి సిద్ధంగా ఉంది. సినిమా చూసి ప్రేక్షకుల్లో గొప్ప ఆలోచన రేకెత్తించేలా సినిమాలు చేస్తూ తన అభి రుచి చాటుకుంటున్న లైకా ప్రొడక్షన్స్ అధినేత సుభాస్కరన్ జులై 12న ఇండియన్ 2 పేరుతో తమిళంలో, భారతీయుడు 2 పేరుతో తెలుగు, హిందుస్థానీ పేరుతో హిందీలో ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.



## తెలుగు సినీ నిర్మాతల సమావేశం

**తెలుగు చిత్ర పరిశ్రమ** ఎదుర్కొంటున్న సమస్యలు, రాష్ట్రంలో సినిమా రంగం అభివృద్ధికి ఉన్న అవకాశాలు, రాష్ట్రంలో సినీ రంగం విస్తరణకు ఉన్న అవకాశాలపై చర్చించనున్నారు. సినీ పరిశ్రమ ఇబ్బందులను శ్రీపవన్ కళ్యాణ్ గారికి నివేదించనున్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్‌గారు ఉపముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్‌గారితో సమావేశానికి హాజరైన నిర్మాతలు అల్లు అరవింద్, శ్రీ సిఅశ్వినీద్, ఏ.ఎం. రత్నం, ఎస్.రాధాకృష్ణ (చినబాబు), దిల్‌రాజు, బోగవల్లి ప్రసాద్, డివి.వి.దానయ్య, శ్రీమతి సుప్రియ, ఎన్.వి.ప్రసాద్, బన్నీవాసు, నవీన్ ఎర్నేని, నాగవంశీ, టి.జి.విశ్వప్రసాద్, వంశీ కృష్ణ తదితరులున్నారు.



## షారుక్ సరసన సమంత?



**'మా ఇంటి బంగారం'గా** ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది అందాల నాయిక సమంత. దక్షిణాది చిత్ర పరిశ్రమలో టాప్ నటిగా వెలుగొందుతున్న ఈ భామ త్వరలో పూర్తిస్థాయి చిత్రంతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టినట్లుగా తెలుస్తోంది. 'మా ఇంటి బంగారం'గా ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది అందాల నాయిక సమంత. దక్షిణాది చిత్ర పరిశ్రమలో టాప్‌నటిగా వెలుగుగొందుతున్న ఈ భామ త్వరలో పూర్తి స్థాయి చిత్రంతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టనున్నట్లు తెలుస్తోంది. అగ్రకథానాయకుడు షారుక్ ఖాన్ హీరోగా ప్రముఖ దర్శకుడు రాజ్‌కుమార్ హిరాణీ 'డంకీ'ని తెరకెక్కించిన సంగతి తెలిసిందే. ఇప్పుడిదే కాంబినేషన్‌లోనే మరో సినిమా పట్టాలెక్కనున్నట్లు సమాచారం. షారూక్ సరసన నటించేందుకు సమంతను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. దేశభక్తి నేపథ్యంలో, యాక్షన్ కథాంశంతో రూపొందనున్న ఈ సినిమాలో నటించేందుకు సమంత ఆసక్తి చూపిస్తున్నట్లు సన్నిహితవర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇంకా పేరు ఖరారు కాని ఈచిత్రం స్క్రిప్ట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయట. వచ్చే ఏడాది ఈ సినిమాని సెట్స్‌పైకి తీసుకెళ్లేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తున్నట్లు సినీ వర్గాలు తెలిపాయి.

## 'ఎఐఆర్ : ఆల్ ఇండియా ర్యాంకర్స్' లాంచ్

**ఈటీవీ విన్** తన లేటెస్ట్ వెబ్ సిరీస్ 'ఎఐఆర్: ఆల్ ఇండియా ర్యాంకర్స్' అనౌన్స్‌మెంట్‌తో మరోసారి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. వెబ్ సిరీస్ ప్లాట్‌ఫారమ్‌లో పెరుగుతున్న ఆడియన్స్‌ను ఆకట్టుకునేలా క్వాలిటీ కంటెంట్‌కి ఇది ప్రామిస్ చేస్తోంది. సందీప్‌రాజ్ షోరన్నర్‌గా వున్న ఈ సిరీస్‌కి జోసెఫ్ క్లింటన్ రైటర్, డైరెక్టర్. పూజా కార్యక్రమాలతో ప్రాజెక్ట్ అఫీషియల్‌గా లాంచ్ అయ్యింది. ఈ లాంచింగ్ ఈవెంట్ సిరీస్‌కు నాంది పలికింది. పరిశ్రమ నుంచి ప్రముఖులతో పాటు టీం సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలతో ప్రాజెక్ట్ అఫీషియల్‌గా లాంచ్ అయ్యింది. ఈ లాంచింగ్ ఈవెంట్ సిరీస్‌కు నాంది పలికింది. పరిశ్రమ నుంచి ప్రముఖులతో పాటు టీం సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నిర్మాత ఎఎస్కెఎన్ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్ సిరీస్‌కి ఒక ఇంట్రస్టింగ్ టోన్‌ని సెట్ చేస్తుంది. 'ఎఐఆర్: ఆల్ ఇండియా రాంకర్స్' ఫ్యాన్ డ్రామా అండ్ ఇంటెన్సిటీ వున్న సిరీస్‌ని హింట్ ఇస్తోంది. 'ఎఐఆర్ : ఆల్ ఇండియా ర్యాంకర్స్' ఒక థ్రిల్లింగ్ వెంచర్‌గా రూపొందుతోంది.



## ఆహాలో న్యూ ఏజ్ ఫిల్మ్ 'లవ్ మౌళి' స్ట్రీమింగ్

**100%** తెలుగు ఓటీటీ ప్లాట్‌ఫామ్ ఆహా తిరుగులేని వినోదాన్ని అందించటంలో ఎల్లప్పుడు ముందుంటుదనటంలో సందేహం లేదు. ప్రతీ వారం కొత్త సినిమాలు, సిరీస్‌లు, షోస్‌ను అందిస్తోంది. అందులో భాగంగా నవదీప్ లేటెస్ట్ ఫిల్మ్ 'లవ్ మౌళి' ఈ లిస్టులో చేరింది. ఈ న్యూ ఏజ్ యూత్ ఫుల్ డ్రామా ఆహాలో ప్రేక్షకులను జూన్ 27 నుంచి అలరించనుంది. అవనీంద్ర దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని సీ స్పేస్, నైరా క్రియేషన్స్, శ్రీకర స్టూడియోస్ నిర్మించాయి. జూన్ 7న 'లవ్‌మౌళి' చిత్రం థియేటర్స్‌లో విడుదలైంది. ఓ డిఫరెంట్ కంటెంట్‌ను అందించిన విధానం, నేటి జనరేషన్‌కు కనెక్ట్ అయ్యేలా ఉంది. నవదీప్ తన కెరీర్‌లో బెస్ట్ పెర్ఫామెన్స్‌ను అందించారు. ఆయనలోని నటుడ్ని 2.0 వెర్షన్‌లో చూపించిన చిత్రమిది. వైవిధ్యమైన సినిమాలు చూడాలనుకునే ప్రేక్షకులకు ఈ సినిమా తప్పకుండా నచ్చుతుంది. ఈ అద్భుతమైన సినీ ప్రయాణాన్ని వీక్షించే అవకాశాన్ని వదులుకోవద్దు. జూన్ 27న ఆహాలో లవ్ మౌళి చిత్రాన్ని చూడటానికి సిద్ధం కండి.



నటీనటులు: నవదీప్, పంఖురి గిద్వాని, భావనసాగి, మిర్చి హేమంత్, మిర్చి కిరణ్ తదితరులు.సాంకేతిక వర్గం నిర్మాతలు: సీస్పేస్, నైరా క్రియేషన్స్, శ్రీకర స్టూడియోస్, డైరెక్టర్: అవనీంద్ర, మ్యూజిక్: గోవింద్ వసంత్, బ్యాగ్రౌండ్ స్కోర్: క్రిష్ణ, పాటలు: అనంత్ శ్రీరాం, ఆర్ట్: కిరణ్ మామిడి, కొరియోగ్రఫీ: అజయ్ శివశంకర్, కాస్ట్యూమ్స్: అన్షి గుప్తా, డిఐ: పొయెటిక్ స్టూడియోస్ (కొచ్చి), వి.ఎఫ్.ఎక్స్: నాగు, సౌండ్ డిజైన్: ధ్వని స్టూడియోస్.


కృతి శెట్టి

## రాజమౌళి దర్శకత్వంలో మహేష్ బాబు మూవీ!

**దర్శకధీరుడు** రాజమౌళి-మహేష్ బాబు సినిమా ఎప్పుడు స్టార్ట్ అవుతుంది? అంటూ మహేష్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ మూవీపై





ఎం.ఎం కీరవాణి మాట్లాడుతూ, ఈ వారమే స్టోరీ లాక్ అయిందని, టెస్ట్ షూట్స్ జరుగుతున్నాయని, జులై లేదా ఆగస్టులో మ్యూజిక్ వర్క్ స్టార్ట్ చేస్తా' అని చెప్పుకొచ్చారు. కాగా తాజాగా వినిపిస్తున్న అప్ డేట్ ప్రకారం, ఈ సినిమాలో నటించే క్యారెక్టర్ ఆర్టిస్ట్‌ల ఎంపికపై ప్రస్తుతం రాజమౌళి ఫోకస్ పెట్టాడు అని, వారి కోసం ప్రస్తుతం టెస్ట్ షషూట్స్ కూడా చేస్తున్నట్లు తెలుస్తోంది. అన్నట్టు టెస్ట్ షూట్స్ కోసం కేవలం తెలుగు నటీనటులనే కాకుండా, హిందీ, తమిళ చిత్ర పరిశ్రమకు చెందిన నటీనటులను కూడా పిలుస్తున్నారు. క్యారెక్టర్ ఆర్టిస్ట్‌ల ఎంపిక పూర్తి అయ్యాక, ప్రధాన పాత్రలపై జక్కన్న ఫోకస్ పెడుతారు. కాగా ఈ మూవీలో ఓ హీరోయిన్‌గా చెల్సీ ఎలిజబెత్ ఇస్లాన్ నటించనున్నట్లు ఆ మధ్య వార్తలు వచ్చాయి.

## ఫ్యాన్‌కు శృతి సీరియస్ వార్నింగ్

**విశ్వనాయకుడు** కమల్‌హాసన్ నటవారసురాగా సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టి తనకంటూ స్పెషల్ స్టార్‌డమ్ సంపాదించుకుంది. హీరోయిన్ శ్రుతిహాసన్. నటిగా, సింగర్‌గా విమర్శకుల ప్రశంసలు అందుకుంది. తెలుగు, హిందీ తమిళ భాషలలో స్టార్ హీరోలతో జతకట్టి సూపర్ హిట్స్ అందుకుంది. ఎప్పుడూ చేతినిండా సినిమాలతో ఫుల్ బిజీగా ఉండే ఈ బ్యూటీ, సోషల్ మీడియాలోనూ యాక్టివ్‌గానే ఉంటుంది. తన అప్డేట్స్‌ను ఫొటోస్ అండ్ వీడియోస్‌ను షేర్ చేస్తూ వైరల్ అవుతూనే ఉంటుంది. ఇక ఈ క్రమంలోనే తాజాగా తన ఫాలోవర్లతో ఇన్ స్టాచిట్ చాట్ నిర్వహించింది ఈ బ్యూటీ. అయితే ఈ చిట్‌చాట్‌లోనే ఫ్యాన్స్ అడిగిన ప్రశ్నకు స్ట్రాంగ్ కౌంటరిచ్చింది. ఆస్క్ మీ సమ్‌థింక్ అని తన అభిమానులతో శృతి మొదలెట్టిన చిట్‌చాట్లో.. ఓ ఫ్యాన్ సౌత్ ఇండియన్ ఆక్సెంట్‌లో ఏదైనా చెప్పాలని శృతిని రిక్వెస్ట్ చేశాడు. అయితే ఈ రిక్వెస్ట్‌కే సీరియస్ అయిన శృతి ఈ రకమైన జాతి వివక్షను తాను అసలు సహించను అంటూ స్ట్రాంగ్ రిప్లై ఇచ్చింది. అంతేకాదు మమ్మల్ని ఇడ్లీ, సాంబర్ అంటూ పిలిస్తే ఊరుకునేది లేదని చెప్పింది. మీరు మమ్మల్ని ఎప్పటికీ అనుకరించలేరని, కాబట్టి సౌత్ ఇండియన్స్‌లా ఉండాలని ఎప్పటికీ ట్రై చేయకండి



అనసీరియస్ అయింది. ఎలా పడితే అలా పిలిస్తే దాన్ని కామెడీగా తీసుకోమని, సౌత్ ఇండియన్ భాషలో ఏదైనా చెప్పమని అడిగావు కదా.. నోరుమూసికుని వెళ్ల అంటూ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. తన రియాక్షన్ అండ్ సీరియస్ రిప్లైతో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది.


## నా జీవితంలో మర్చిపోలేని చిత్రం

### హీరోయిన్ చాందిని

**దాదాపు** రెండు దశాబ్దాల క్రితం కన్నడలో సంచలన విజయం సాధించిన చిత్రం 'ఎ'. అప్పట్లో దాదాపు 365 రోజులు కన్నడలో ప్రదర్శింపబడి ఆశ్చర్యపరిచిన 'ఎ' తాజాగా మూడు వారాల క్రితం రిలీజ్ అయ్ అంతే సంచలనాన్ని క్రియేట్ చేసింది. దాదాపు మార్నింగ్ నుంచి బారులు తీరి జనాలు ఈ సినిమాను వీక్షించారు. తాజాగా ఈ చిత్రం తెలుగు రాష్ట్రాలలో రీ రిలీజ్ అయింది. ఈ సందర్భంగా డిస్ట్రిబ్యూటర్ లింగం యాదవ్ ఆధ్వర్యంలో ప్రెస్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రముఖ బిజెపి లీడర్ రామచంద్రరావు, లింగం యాదవ్, సురేష్‌లతో పాటు హీరోయిన్ చాందిని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 'ఎ' చిత్రంలో నేను నటిస్తారని ఊహించ లేదు. దాదాపు 300 మంది ఆర్టిస్టు లను సెలెక్ట్ చేసి లాస్ట్‌లో నన్ను తీసుకోవడం జరిగింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు నన్ను ప్రేక్షకులు ఈ చిత్రంలో హీరోయిన్‌గానే గుర్తించడం నాకు ఆనందంగా ఉంది. మా డిస్ట్రిబ్యూటర్ లింగం యాదవ్ ఈ చిత్రాన్ని 4కె చేసి ఇన్నేళ్ల తర్వాత మళ్లీ తెలుగు ప్రేక్షకులకు మరోసారి ఈ చిత్రాన్ని అందించినందుకు థ్యాంక్స్ చెప్తున్నాను. అలాగే మాకు ఇంతటి విజయాన్ని దశాబ్దాల నుంచి అందించిన ఈ చిత్రం సీక్వెల్ ప్లాన్ చేస్తున్నాము. మా హీరో ఉపేంద్రతో కూడా చర్చలు జరిగాయి. మా రైటర్స్ వర్క్ చేస్తున్నారు. ఈ సినిమా సీక్వెల్ విషయాలు త్వరలో మీకు అఫీషియల్‌గా వెల్లడిస్తాను అన్నారు.



# నిద్రపోయే ముందు మేకప్ తీస్తున్నారా?



మేకప్ ఇది మనల్ని రోజంతా అందంగా కనిపించేలా చేసినా రాత్రి పడుకునే ముందు మాత్రం దీన్ని పూర్తిగా తొలగించక తప్పదు. లేదంటే వివిధ రకాల చర్మ సౌందర్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఐ మేకప్ విషయంలోనూ ఇది వర్తిస్తుందంటూన్నారు నిపుణులు. ఒక బద్ధకంతో కంటికి వేసుకున్న మేకప్ తొలగించకపోతే మాత్రం కళ్ల కింద నల్లటి వలయాలు, కంటికి సంబంధించిన ఇన్ఫెక్షన్లు తప్పవంటున్నారు. మరి, ఇంతకీ పడుకునే ముందు ఐ మేకప్ తొలగించుకోకపోతే ఎలాంటి సమస్యలొస్తాయి? దీన్ని సరైన పద్ధతిలో తొలగించుకోవడమెలా? తెలుసుకుందాం.. వివిధ పనుల రీత్యా అలసిపోయి ఇంటికి చేరుకోవడం, ఆలస్యమవడం. ఇలా కారణమేదైనా రాత్రయ్యేసరికి ఒక రకమైన బద్ధకం ఆవహిస్తుం టుంది. దీంతో ఏదో పైపైన మొహం కడిగేసుకొని మేకప్ సంగతి రేపు చూసుకుందాంలే అనుకుంటారు చాలామంది. అయితే ఈ అజాగ్రత్తే లేనిపోని కంటి సమస్యల్ని తెచ్చిపెడుతుందని చెబుతున్నారు నిపుణులు.

**చర్మ అలర్జీలు తప్పవు..** కంటి మేకప్ తొలగించుకోకుండా ఏదో పైపైన శుభ్రం చేసుకొని పడుకుంటుంటారు కొంతమంది అమ్మాయిలు. దీనివల్ల రాత్రి మనకు తెలియకుండానే కళ్లు దురద పుట్టచ్చు. నలపచ్చు దాంతో మేకప్ కళ్లలోకి చేరుతుంది. అలాగే అటు ఇటూ దొర్లే క్రమంలో దిండ్లు, బెడ్‌షిట్స్‌కి సైతం మేకప్ అంటుకుంటుంది. అక్కడి నుంచి చర్మం పైకి చేరి లేనిపోని ఇన్ఫెక్షన్లకు కారణమవుతుంది. కాబట్టి ఈ సమస్యలన్నీ తలెత్తకూడదంటే కాస్త ఓపిక చేసుకొని ఐ మేకప్‌ని తొలగించుకోవడం మంచిది.

**మస్కారా తొలగిస్తున్నారా?** ...కనురెప్పల్ని తీర్చి దిద్దుకోవడానికి, వాటిని వంపులు తిరిగేలా చేయడానికి మస్కారా వాడడం మనకు అలవాటే అయితే ఇది రెప్పలకు మందంగా అంటుకొని.. వాటిని అలాగే బిగుసుకుపోయేలా చేస్తుంది. తద్వారా కనుర్పెల్లోని నూనె గ్రంథులు మూసుకు పోతాయి. ఇక రాత్రంతా కూడా మస్కారా పెట్టుకొని ఉండడం వల్ల రెప్పలకు తేమ అదక అవి తమ సహజత్వాన్ని కోల్పోతాయి. పెళుసుబారిపోయి తెగిపోయే ప్రమాదమూ లేకపోలేదు. ఇదిలాగే కొనసాగితే కనురెప్పలు క్రమంగా పల్చబడి కంటి అందం దెబ్బ తిం టుంది. కాబట్టి రాత్రి ఇంటికి చేరుకున్న తర్వాత మస్కారాను పూర్తిగా తొలగించుకోవడం మంచిది.

**నల్లటి వలయాలొస్తాయ్ !** .రోజంతా అలసి పోయిన శరీరం రాత్రి పడుకున్నప్పుడు విశ్రాంతి



తీసుకున్నట్లే. కళ్లూ రాత్రిపూట రిలాక్స వుతాయి. ఈ క్రమంలో కళ్ల చుట్టూ ఉండే చర్మకణాలు యాక్టివేట్ అయి అక్కడ చర్మాన్ని రిపేర్ చేసుకుంటాయి. అయితే రాత్రి పూట మేకప్ తొలగించకుండా అలాగే పడుకోవడం వల్ల దీనిలోని రసాయనాలు ఈ కణాలు పనితీరును అడ్డుకుంటాయి. తద్వారా కళ్ల కింద నల్లటి వలయాలు, కంటి చుట్టూ వాపు.. వంటి సమస్యలొస్తాయి. ఫలితంగా చిన్న వయసులోనే వృద్ధాప్య ఛాయలు అలుముకుంటాయి. కాబట్టి రాత్రి పూట కల్లకు వేసుకున్న మేకప్ తొలగించి వాటికి కాస్త సాంత్వన ఇవ్వడం మంచిదంటున్నారు నిపుణులు. □



పల్నాడు.. ఒకప్పుడు పౌరుషానికి మారుపేరు. తెలుగు రాష్ట్రాలకే తెలిసిన ఆ పేరు ఇప్పుడు దేశం మొత్తానికి పరిచయమైంది. అయితే అది అలనాటి చరిత్రను తెలియజేస్తూ కాదు.. గొడవలు, అల్లర్లతో అప్రతిష్ట మూటగట్టుకుంది. వాటిని అదుపు చేయలేక ఇద్దరు ఎస్పీలు బదిలీ అయ్యారు. ఆ తరవాత వచ్చారు మలికా గర్గ్. 'మగవాళ్ల వల్లే కాలేదు. ఈమె ఏం చేయగలుగుతుందను కున్న వాళ్ల నోళ్లను తన పనితనంతో మూయించి, అందరిచేతా 'శభాష్' అనిపించుకున్నారు. ఆవిడ గూర్చి తెలుసుకుందాం..

ఐఐటి నుంచి సివిల్స్‌కెలా? . మాది ఢిల్లీ ఐఐటి ఢిల్లీలో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ చదివా. ఆఖరి ఏడాది వరకూ తరవాతేంటన్నది తెలియలేదు. మానాన్న కూడా పిఎస్ అధికారే. ఆయన స్ఫూర్తితో సివిల్స్ వైపు అడుగేశా. తొలి ప్రయత్నం విఫలమైనా రెండో ప్రయత్నంలో ఐపిఎస్ సాధించా. 2015 బ్యాచ్ మాది. మొదటి పోస్టింగ్ బెంగాల్‌లో. అక్కడ మూడేళ్లే చేశాక కృష్ణా జిల్లాకి అడ్మిన్ ఏఎస్పీగా వచ్చా. అక్కడి నుంచి ప్రకాశం జిల్లాకి ఎస్పీగా పదోన్నతిపై వెళ్లా. తిరుపతిలోనూ 20 రోజులు చేశా. వెనక ఏం జరిగిందో తెలియదు కానీ. బదిలీ అయ్యి వేరే ప్రాంతానికి వెళ్లిపోయా.

**పల్నాడుకి వెళ్లాలన్నప్పుడు...** ఓరోజు పల్నాడు ఎస్పీగా వెళ్లాలని ఆదేశాలొచ్చాయి. అప్పటికి నేను ఛండీ గఢ్‌లో ఎన్నికల అబ్జర్వర్‌గా ఉన్నా. ఇంకా వారం పనిచేయాల్సి ఉంది. కానీ.. వెంటనే బయల్దేరాలంటే రాత్రికి రాత్రి నరసరావుపేటకు వచ్చా. అప్పటికే ఇద్దరు ఎస్పీలు బదిలీ అయ్యారు. నేను చేయగలనా అన్న ఆలోచనా వచ్చింది.కానీ ఎలాంటి పరిస్థితుల్లోనైనా ధైర్యంగా ముందుకెళ్లాలన్న తత్వం కాదు. అందుకే వెంటనే విధుల్లో చేరిపోయా.

**భాష ఇబ్బందేమైనా....** పల్నాడు నాకు ముందు నుంచీ పరిచయమే. ప్రకాశం జిల్లాలో చేస్తున్నప్పుడు కింది స్థాయి సిబ్బంది చాలావరకూ ఆ ప్రాంతంవారే. దాని గురించి చాలా గొప్పగా చెప్పేవారు. అలాంటిచోట ఇలా గొడవలు జరగడం బాధించింది. ఆ అల్లర్లకు కారణాలపై కొంత అధ్యయనం చేశా. పెద్ద ఎత్తున హింస చెలరేగుతున్నా వీళ్లపై పోలీసులు కేసులు నమోదు చేయట్లేదు. రాజీ కుదిర్చి పంపేస్తున్నారు. అందుకే ఏ మాత్రం భయపడట్లేదని అర్థమైంది. దాంతో ఇలా దాడులు, అల్లర్లకు పాల్పడుతున్నారు. అది గ్రహించాక ఈ అల్లరి మూకలపై కేసులు పెట్టించడం, ఎక్కడికక్కడ అరెస్టులుచేసి, రిమాండ్‌లకు పంపడం చేశా. బైండోవర్లు, రౌడీషీట్లూ తెరిపించా. దీంతో పరిస్థితి కొంత దారిలోకి వచ్చింది. అన్నట్టూ నాకు తెలుగు మాట్లాడటమే కాదు, రాయడం, చదవడం కూడా వచ్చు. పైగా ఒత్తిళ్లకి తలొగ్గని నా స్వభావం కూడా ఇందుకు సాయపడింది.

**కౌన్సెలింగ్ ఆలోచనెలా? ...** కేసులు, రిమాండ్‌లు యువతకు హీరోయిజంలా తోచినా వాటివల్ల జరిగే నష్టమెంతో. వారికి ఆ విషయం తెలియజెప్పాలని అన్ని ప్రధాన పట్టణాల్లో బహిరంగ సభలు పెట్టి, కౌన్సెలింగ్ ప్రారంభించాం. బైండోవర్ చేసేటప్పుడు రూ.లక్ష నుంచి 2 లక్షల వరకూ తహశీల్దార్‌కు ఇవ్వాల్సి ఉంటుంది. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఇదెంత భారం? అనవసరమైన గొడవల్లో ఇరుక్కుని ఇలా డబ్బుల్ని పోగొట్టుకోవడం, కోర్టుల చుట్టూ తిరగడం అవసరమా? అని ప్రశ్నించేదాన్ని. కేసుల్లో ఇరుక్కుంటే భవిష్యత్తు నాశనమైపోతుందని కౌన్సెలింగ్ చేశాం.ఒకేరోజు మూడు పట్టణాల్లో కౌన్సెలింగ్ సభలూ, పోలీసులు, సాయుధ బలగాలతో ర్యాలీలూ నిర్వహించా. ఇంటికెళ్లేసరికి రాత్రి 2 అయ్యేది. తిరిగి ఉదయం 6 కల్లా విధులకు హాజరయ్యేదాన్ని.

# ఫ్రెండ్లీ పోలీసింగ్ పెరగాలి



ఇంత కష్టపడ్డాం కనుకే పరిస్థితి అదుపులోకి వచ్చింది. ఇందులో నా సిబ్బంది సహకారాన్నీ మర్చిపోలేదు.

**అమ్మ బాధ్యతనెలా..?** నాకు నాలుగేళ్ల బాబు. రాత్రి ఇంటికెళ్లేసరికి పడుకునేవాడు. నేను బయల్దేరే సమయానికి లేచేవాడు కాదు. కౌంటింగ్ ముగిసిన మరుసటిరోజు అంటే 20 రోజులకు వాడిని దగ్గరకు తీసుకుని ముద్దాడగలిగా. జిల్లాలో ఉన్న పరిస్థితులు, డ్యూటీ కారణంగా కుటుంబానికి దూరమవ్వక తప్పదు. మా అత్తగారు ఉండటంతో బాబు బెంగలేదు. మావారు వకుల్ జిందాల్ బాపట్ల జిల్లా ఎస్పీ, ఈ ప్రయాణంలో ఆయన సలహాలూ నాకు సాయపడ్డాయి.

**భవిష్యత్తులో...** పల్నాడులో ప్రజలు పోలీసుస్టేషన్ గడప తొక్కడానికే భయపడుతున్నారు. పోలీసులు సరిగా స్పందించకపోవడమూ ఇందుకు కారణమే అని గ్రహించా. ఫ్రెండ్లీ పోలీసింగ్ పెరగాలి. స్థానికంగానే ప్రజల సమస్యలు పరిష్కరించాలి. ఎస్పీ కార్యాలయం వరకూ వాళ్లు రాకూడదు. అలాగైతే పోలీసులు ఫెయిలైనట్లే. ఇక్కడే ఉంటే ఆ మార్పు తీసుకురావడానికి ప్రయత్నిస్తా. ఇది ఒక్కరోజులోనో నెలలోనో రాదు. కొంత సమయం పడుతుంది. కాకపోతే అధికారులు మారిపోతూ ఉంటారు. దీంతో పరిస్థితి మొదటికొస్తుంది. అయితే దేశవ్యాప్తంగా వార్తల్లో నిలిచిన పల్నాడులో చాలా వరకూ అల్లర్లను అడ్డుకట్ట వేయడం ఆనందంగా ఉంది. ఇక్కడి అనుభవం మరోచోటా పనికొస్తుందని చెప్పగలను. ఆడవాళ్లం ఎంత ప్రతిభ ఉన్నా భయంతో ముందడుగు వేయం. అప్పగిస్తే చేసేవారుంటారు. అలాకాకుండా 'నేను చేయగలను అని ధైర్యంగా ముందుకు రండి. మీ సత్తా మీకే తెలుస్తుంది. ఆ తరానికి నా సలహా ఇది. □

# సర్వపిండి

**కావలసినవి :** జొన్నపిండి, కప్పు, ఉల్లిపాయ, ఒకటి, కారం: 2 టీస్పూన్లు, ఉప్పు: టీస్పూను, బియ్యపిండి: 3, టేబుల్‌స్పూన్లు, జీలకర్రపొడి, టేబుల్‌స్పూను, పసుపు: పావు టీస్పూను.

**తయారుచేసే విధానం :**
- ఉల్లిపాయలు సన్నగా తరిగి ముక్కలు, జీలకర్ర పొడి, పసుపు వేసి కలిపి ఐదు నిమిషాలు పక్కన ఉంచాలి.
- విడిగా మరో గిన్నెలో జొన్నపిండి, బియ్యపిండి వేసి కలపాలి. తరవాత ఓ కప్పు నీళ్లుపోసి చపాతీ పిండి గిన్నెలోవేయాలి.
- . అందులోనే ఉప్పు, పచ్చి మిర్చి కలపాలి.
- ఇప్పుడు పెనంమీద నాలుగు టీ స్పూన్ల నూనె వేయాలి. చేతులకి కూడా నూనె రాసుకుని కొద్దిగా పిండి ముద్దను తీసుకుని బిళ్లలా చేసి దాన్ని పెనంమీద వేసి వేళ్లతో జొన్నరొట్టె మాదిరిగానే పెనం అంతా వచ్చేలా వత్తాలి.
- చివరగా మధ్యలో చిన్న చిన్న రంధ్రాలు చేసి అందులో కొద్దిగా నూనె వేయాలి. దీన్ని రెండువైపులా కాల్చి తీయాలి. □



# లక్ష్యం దిశగా నడవాలన్నా..

ఆడపిల్లలుగా పోటీ ప్రపంచంలో నెగ్గుకురావాలంటే ఎన్నో అవాంతరాలు ఎదురుకావొచ్చు. అలాగని ప్రతి చిన్నదానికీ నిరాశపడితే మీరు మరింత బలహీనంగా మారొచ్చు. లక్ష్యం దిశగా నడవాలన్నా, శక్తిని పుంజుకోవాలన్నా.. మీ అలవాట్లను, ఆలోచనా శైలినీ ఇలా మార్చుకుని చూడండి.

- చాలామంది తమలో లేనివి ఏంటో గమనించుకోవడం వదిలేసి.. ఇతరులతో పోటీపడుతుంటారు. ఇలాంటి పోలిక, పోటీ మీకు మేలు చేయకపోగా అది దక్కనప్పుడు ప్రతికూల ఆలోచనలు ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. ఫలితంగా మిమ్మల్ని మరింత నిరాశలోకి నెట్టేసే ప్రమాదం ఉంది. ఎదుటివారి విజయాన్నీ మనస్ఫూర్తిగా స్వీకరించండి. మీలోని లోపాల్ని బేరీజు వేసుకోండి. మీ బలహీనతల్ని సరిదిద్దుకునే అవకాశం ఉంటుంది.
- పురుషాధిక్యత, ఇతర సామాజిక పరిస్థితులు మీకెన్నో ఆంక్షల్ని అడ్డుపెట్టొచ్చు. అంత మాత్రాన మీ ప్రయాణాన్ని ఆపేయాల్సిన అవసరం లేదు. దానికోసం మనలోని శక్తిని వందశాతం వినియోగించుకోవడానికి ప్రయత్నించాలి. అప్పుడే మీ శక్తి సామర్థ్యాల మీద వాస్తవిక అంచాన రావడంతోపాటు, లోటుపాట్లను సరిదిద్దుకునే అవకాశమూ దక్కుతుంది.
- విశాల ప్రపంచంలో అవకాశాలు అపారం. వాటిని అందుకోవాలంటే.. ముందు మనపై మనకు నమ్మకం ఉండాలి. ఏదైనా లక్ష్యం చేరుకోవాలను కున్నప్పుడు మాట్లాడాల్సిన ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండటం ముఖ్యం. దానికోసం ఎప్పటి కప్పుడు మిమ్మల్ని మీరు అప్‌డేట్ చేసుకోవడానికి ప్రయత్నించండి మీరు చేరుకునే మార్గంలో మీకు ఇదెంతో తోడ్పడు తుంది. □



# పిల్లలను ప్రశ్నిస్తున్నారా ?

ఇల్లు, ఆఫీసు, పిల్లల స్కూల్ పనులతో రోజంతా బిజీగా ఉంటాం. అయితే రాత్రి నిద్రపోయే ముందు పిల్లల కోసం కేటాయించిన సమయంలో ఆ రోజు గురించి ప్రశ్నించాలంటున్నారు నిపుణులు. దాంతో వాళ్ల ఆలోచనాతీరును గుర్తించొచ్చు అని చెబుతున్నారు.



- వారిని బాధపెట్టిన విషయాన్ని అడగాలి. ఎదుటి వారివల్ల వారు పడుతున్న ఇబ్బందులతోపాటు వాళ్లలోని భావోద్వేగ మేధస్సేనూ గుర్తించొచ్చు. చుట్టూ ఉన్న వ్యక్తులను వారెలా అర్థం చేసుకోగలుగుతున్నారో తెలుసుకోవచ్చు. అలాగే పిల్లల సమస్యలను పరిష్కరిస్తే, తమకంటూ తల్లిదండ్రులు తోడున్నారనే భరోసా, నమ్మకం వాళ్లలో కలుగుతుంది. మనసులోని విషయాలను అమ్మానాన్నతో స్వేచ్ఛగా చెప్పడం అలవరుచుకుంటారు.
- ఏదైనా కొత్త విషయం నేర్చుకున్నారేమో అడగాలి. వాళ్లు చెప్పేది పూర్తిగా వినాలి. నేర్చుకోవాలనే ఆసక్తి ఉన్నందుకు ప్రశంసించాలి. ఇది వారిని మరిన్ని తెలుసుకోవాలనే జిజ్ఞాసను పెంచుతుంది.
- ఏదైనా విషయం ఆ రోజు పిల్లలకు ఛాలెంజ్‌గా అనిపించిందేఎలా ప్రశ్నించాలి. దాన్ని సవాల్‌గా తీసుకొని ఎలా దాటొచ్చనేది సలహా ఇవ్వాలి. సమస్య ఎదురైతే ధైర్యంగా నిలబడగలుగుతారు.
- పిల్లలు జీవితంపై ఆ రోజు ఎటువంటి ప్రభావాన్ని చూపిందో అడగాలి. ఇది వాళ్ల ఆలోచనలు, భావోద్వేగాలను బయటపడేలా చేస్తుంది. వాళ్ల అవసరాలూ గుర్తించొచ్చు. అలాగే ఆ రోజుల్లో ప్రత్యేకంగా అనిపించిన విషయమేదో అడగాలి. సానుకూల అంశాలతో పాటు ప్రతికూలంగా అనిపించినవీ చెప్పమనాలి వీటినిబట్టి పిల్లల మానసికస్థితిని అంచనా వేయొచ్చు.
- కొత్త స్నేహితులతో పరిచయాలు చదివిన పుస్తకం గురించి లేదా వాళ్లకు ఆ రోజు నచ్చిన సంభాషణ వంటివన్నీ పిల్లలతోకబురు చెబుతూనే తెలుసుకోవచ్చు. స్నేహం విలువ, ప్రముఖ వ్యక్తుల గురించి తెలుసుకోవడం ద్వారా విజ్ఞానం పెంపొందించుకోవచ్చని తెలుసుకుంటారు. గడిచిన రోజుఎంత విలువైందో అలాగే మరుసటి రోజుకు మరింత ప్రాముఖ్యత ఇవ్వడమెంత ముఖ్యమో నేర్చుకుంటారు. □

# అందరికీ ఆరాధ్యుడు



ద్వాపర యుగంలో భీమునికి తన విశ్వ రూపాన్ని చూపించి, అధిక బలసంపన్నుడయ్యేలా అనుగ్రహించాడు. అర్జునుడు ధ్వజంపై నిలిచి పాండవుల విజయానికి తోడనపడ్డాడు. అందువల్లే అర్జునుడికి కపిధ్వజుడు అనే పేరు వచ్చింది. శివరూపం, విష్ణునామం, బ్రహ్మశక్తి, వాయుతేజం కలగలసిన శక్తిస్వరూపుడు హనుమంతుడు.హనుమ-పంచముఖుడు, ఆ ముఖాలన్నీ మహోజ్వలమైనవే ఆంజనేయుడు, నరసింహుడు, గరుడుడు, వరాహస్వామి, హయగ్రీవుడు.. ఇవే హనుమంతుని పంచముఖాలు. ఆంజనేయుని ముఖం రుద్రాంశ. తక్కిన నాలుగూ విష్ణ్వంశలే. శైవులు, వైష్ణవులు, అద్వైతులు.. అనే భేదం లేకుండా అందరికీ ఆరాధ్యుడయ్యాడు



పవనతనయుడు. అశ్వత్థామ, బలిచక్రవర్తి, వ్యాస మహర్షి హనుమంతుడు, విభీషణుడు, కృపుడు (ద్రోణుడి కంటే ముందు కౌరవుల అస్త్ర గురువు), పరశురాముడు ఈ ఏడుగురూ చిరంజీవులు. వీరిని తలచుకుంటే చాలు సర్వవ్యాధులూ నశిస్తాయి. ముఖ్యంగా నిద్రించే ముందు ఎలాంటి భయాలకూ లోనవకుండా, పీడకలలు రాకుండా ఉండటానికి ఆంజనేయుని స్మరించుకుంటాం. భయం కలిగినా, ఉలిక్కిపడినా, కలవరపాటు చెందినా వెంటనే ఆంజనేయుని తలచుకోమని పెద్దలు చెబుతుంటారు. సర్పదోష, గ్రహదోష, విశేషించి శనిదోష నివారణకు ఆంజనేయుని స్తుతిస్తాం. సకల భూత ప్రేత పిశాచ మండలోచ్చాట అని తలచుకుని ధైర్యంగా ఉంటాం. అంటే ఎలాంటి భయాలనైనా హనుమ సమూలంగా పోగొడతాడన్నమాట. □

ఆధ్యాత్మికం

# పొగలు కక్కే సిజ్‌లర్స్



**వేడి వేడిగా పొగలు** కక్కే లా తినడమంటే చాలా మందికి ఇష్టం కానీ ఈ శీతకాలం అది అయ్యేపనేనా? పొయ్యిమీదవి పొయ్యిమీదే చల్లారిపోతుంటే ఇక పొగలు కక్కడం ఎలా అనుకుంటున్నారా? అయితే మీలాంటి వాళ్లకోసమే బజారులో సిజ్‌లర్స్ వంటకాలు, పాత్రలు దొరుకుతున్నాయి. సిజ్‌లర్స్ అంటే ప్రత్యేకమైన పద్ధతిలో వండే వంటకాలు. చెక్కతో చేసిన వెడల్పాటి పాత్రలో ఇనుప పల్లెం ఉంటుంది. ఈ ఇనుప ప్లేట్‌ని గ్రిల్‌పై బాగా కాల్చి దానిపై గ్రిల్ చేసి కబాబ్స్, కాయగూరలు, చికెన్ వంటివి వడ్డిస్తారు. ఆపై సూప్ లేదా సాస్ వెయ్యగానే సుయ్యి మని శబ్దం వస్తూ పదార్థాలు పొగలు కక్కుతూ నోరూరిస్తుంటాయి. ఇవే సిజ్‌లర్స్ మొదట్లో ఇది జపాన్, అమెరికా సంస్కృతి. 70ల్లో అక్కడ నుంచి వచ్చి ముంబయిలో స్థిరపడిన ఫిరోజ్ ఇరానీ అనే ఆయన మొదటిసారి ఈ సిజ్‌లర్స్ హోటళ్లకి శ్రీకారం చుట్టాడు. తర్వాత వాళ్ల అబ్బాయి షారుఖ్‌ఇరానీ వాటిని విస్తరింపచేశాడు. ఇప్పుడు దాదాపుగా అన్ని నగరాల్లోనూ ఈ సిజ్‌లర్స్ దొరుకుతున్నాయి. వీటిని ఇంట్లో కూడా చేసుకుందాం అనుకొనేవారికి. సిజ్‌లర్స్ పాత్రలు ఆన్‌లైన్‌లోనూ దొరుకుతున్నాయి. తేలిగ్గానగనే ప్రయత్నించొచ్చు. □



# నలభైలో అధిక బరువు తగ్గాలంటే ఇలా..

అధికబరువు. ఏ వయసు వారైన సరే. చాలామంది అంగీకరించలేని విషయమిది! అయితే ఎంత వద్దనుకున్నా.. 40 దాటాక చాలామంది మహిళలు క్రమంగా బరువు పెరుగుతారంటున్నారు నిపుణులు. ఇందుకు మన శరీరంలో జరిగే మార్పులతో పాటు జీవనశైలి విషయంలో నిర్లక్ష్యంగా ఎలా కారణమని చెబుతున్నారు. మరి, ఈ సమస్యను అధిగమించి ఈ వయసులో ఫిట్ ఉండడం సాధ్యపడదా అంటే.. అదీ మన చేతుల్లోనే ఉంది. ఇందుకోసంకొన్ని నియమాలుపాటించాల్సి ఉంటుంది. అవేంటో తెలుసుకుందాం..

ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండాలంటే బరువు అదుపులో ఉండాలి. అయితే వయసు పెరుగుతున్నకొద్దీ శక్తి క్షీణించడం వల్ల ఏ పని పైనా దృష్టి పెట్టలేం. వ్యాయామమూ చేయలేం. మరోవైపు జీవక్రియల పనితీరు నెమ్మదిస్తుంది. ఇది క్రమంగా తీపి తినాలన్న కోరికను పెంచుతుంది. ఇలా అటు శరీరానికి శ్రమ



లేక, ఇటు అనారోగ్యపూరిత ఆహారానికి అలవాటు పడడం వల్ల క్రమంగా బరువు పెరుగుతాం.

- జీవక్రియల పనితీరు నెమ్మదించడం వల్ల శరీరంలోకి చేరిన కొవ్వులు, క్యాలరీలు కరగడానికి చాలా సమయం పడుతుంది. ఇది క్రమంగా అధిక బరువుకు దారితీస్తుంది.
- 40 దాటిన చాలామంది బరువు పెరగడానికి మెనోపాజ్ కూడా ఓ కారణమంటున్నారు నిపుణులు. ఈ వయసులో మెనోపాజ్‌కు చేరువవ్వడం,లేదంటే అప్పటికే ఈ దశలోకి ప్రవేశించడం వల్ల ఈస్ట్రోజెన్, ప్రొజెస్టిరాన్, టెస్టోస్టిరాన్.. వంటి హార్మోన్ల స్థాయుల్లో మార్పులు చోటుచేసుకుంటాయి. ఈ హార్మోన్ల అసమతుల్యత అధిక బరువుకు దారితీస్తుంది.
- . వయసు పెరిగే కొద్దీ ఎముక, కండరాల సామర్థ్యం తగ్గడం వల్ల వ్యాయామం చేయడానికి శరీరం సహకరించదు. ఒకవేళ బలవంతంగా చేసినా గాయాలయ్యే ప్రమాదం ఉంటుంది కాబట్టి ఇలా శారీరక శ్రమ లేకపోవడం వల్ల కూడా శారీరక బరువు పెరుగుతాం.
- మెనోపాజ్‌కు చేరువయ్యే కొద్దీ వేడి ఆవిర్లు, అర్ధరాత్రి ఉన్నట్లుండి చెమటలు పట్టడం. వంటి సమస్యలొస్తాయి. తద్వారా రాత్రుళ్లు సుఖ నిద్రకు దూరమవుతారు. దీనివల్ల ఒత్తిడి, ఆందోళనలు పెరిగిపోవడం.. జీవనశైలి అదుపు తప్పడం. ఆఖరికి ఇవి అధిక బరువుకు కారణమవుతాయి.అయినా

**ఫిట్‌గా ఉండవచ్చు!......**

- బాదం పప్పులు, వాల్‌నట్స్, గుమ్మడి గింజలు, పొద్దుతిరుగుడు గింజలు వంటి నట్స్‌ని సాయంత్రం స్నాక్‌గా తరచూ తీసుకోవడం మంచిది. తద్వారా ఎక్కువ సమయం కడుపు నిండుగా ఉండి, ఆకలేయకుండా, ఇతర పదార్థాల పైకి మనసు మళ్లకుండా జాగ్రత్తపడచ్చు.
- తీసుకునే ఆహారంలో ప్రొటీన్లు ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. ఈ క్రమంలో పాలు-పాలపదార్థాలు, మాంసం, గుడ్లు, వంటివి ముఖ్యమైనవి.
- ఫైబర్ అధికంగా ఉండే కాయగూరలు, పండ్లు ఎక్కువగా తీసుకుంటూ.. ప్రాసెస్డ్, నూనె సంబంధిత పదార్థాలను పూర్తి పక్కన పెట్టాలి.



- శరీర బరువును అదుపులో ఉంచుకోవాలంటే వ్యాయామం కీలకం. కాబట్టి వయసు పెరుగుతున్నా వర్కవుట్ చేయడం మానకూడదు. ఈ క్రమంలో స్క్వాట్స్, లాంజెస్, పుషప్స్, కెటిల్‌బెల్‌తో ఎక్సర్‌సైజ్.. వంటివి రోజూ సాధన చేయాలి ఒకవేళ ఒంటరిగా చేయడం ఇబ్బంది అనుకుంటే జిమ్‌లో చేరచ్చు.

5.సుఖ నిద్ర వల్ల ఒత్తిడి, ఆందోళనలు తగ్గడంతో పాటు హార్మోన్ల సమతుల్యత పెరుగుతుంది. తద్వారా బరువు పెరగకుండా జాగ్రత్తపడచ్చు. కాబట్టి రోజూ రాత్రుళ్లు 7-8 గంటలపాటు నిద్ర పోవడం మంచిది.

6. విటమిన్లలోపాలు కూడా శారీరక సత్తువను కోల్పోయేలా చేస్తాయి. కాబట్టి పోషకాహారం తీసుకోవడంతో పాటు అత్యవసరమైతే నిపుణుల సలహా మేరకు ఆయా విటమిన్ సప్లిమెంట్స్ వాడడం వల్ల ఫలితం ఉంటుంది. □

ఆట




# టీమిండియా కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్

## జింబాబ్వే 5 మ్యాచ్‌ల సిరీస్‌కై జట్టును ప్రకటించిన బిసిసిఐ

**ఢిల్లీ:** జింబాబ్వే పర్యనకు టీమిండియా సిద్ధమవుతోంది. వచ్చే నెలలో 6న జరగనున్న ఈ పర్యటనలో భారత్ ఐదు మ్యాచ్‌ల టీ 20 సిరీస్‌ను ఆడనుంది. ఈ సిరీస్ ఆడేందుకు 15 మందితో కూడిన భారత్ జట్టును సోమవారం భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) ప్రకటించింది. ఈ జట్టుకు యంగ్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. ఇక ఇటీవల ముగిసిన ఐపీఎల్‌లో అదరగొట్టిన తెలుగు కుర్రాడు నితీశ్‌రెడ్డికి తొలిసారి టీమిండియాలోకి తీసుకున్నారు. అభిషేక్ శర్మ, రియాన్ పరాగ్, నితీశ్‌రెడ్డి ఇండియన్ ప్రీమియర్ లీగ్–2024లో మంచి ప్రదర్శన కనపరిచారు. అద్భుతమైన బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నారు. నితీశ్‌రెడ్డి 303 పరుగులు, అభిషేక్ 484 పరుగులు, రియాన్ పరాగ్ 573 పరుగులు చేశారు. దీంతో వీరిని జింబాబ్వేతో ఆడే సిరీస్‌కు భారత్ జట్టులోకి తీసుకున్నారు. అలాగే రెండో వికెట్ కీపర్‌గా ధ్రువ్ జురెల్‌కు జట్టులో చోటు లభించింది. ఈ భారత్ జట్టులో శుభమన్ గిల్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, రుతురాజ్ గైక్వాడ్, అభిషేక్ శర్మ, రింకూ సింగ్, సంజు శాంసన్ (వికెట్ కీపర్), ధృవ్ జురెల్ (వికెట్ కీపర్), నితీష్‌రెడ్డ, రియాన్ పరాగ్, వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, అవేష్ ఖాన్, ఖలీల్ అమ్మద్, ముఖేశ్ కుమార్, తుషార్ దేశ్‌పాండే ఉన్నారు. జింబాబ్వేతో తొలి టీ 20 జులై 6న, రెండో మ్యాచ్ 7న, మూడో మ్యాచ్ 10న, నాలుగో మ్యాచ్ 13న, ఐదో మ్యాచ్ 14న హరారేలోని స్పోర్ట్స్ మైదానంలో జరగనున్నాయి. కాగా ప్రస్తుత ఐసీసీ టీ 20 వరల్డ్ కప్–2024 టోర్నీలో టీమిండియా జట్టులోని సీనియర్లకు రెస్ట్ ఇవ్వనున్నారు. రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి, సూర్యకుమార్ యాదవ్, రిషబ్ పంత్, జస్ప్రిత్ బుమ్రా, రవీంద్ర జడేజాకు బిసిసిఐ రెస్ట్ ఇచ్చింది. ప్రస్తుత టీ 20 వరల్డ్ కప్ ముగిసిన తర్వాత వీరంతా న్యూజిలాండ్‌తో జరగనున్న టెస్టు సిరీస్ కోసం సన్నద్ధం కావాల్సి ఉంటుంది.

# ఆర్చరీ వరల్డ్ కప్‌లో భారత్‌కు కాంస్యం



**ఢిల్లీ:** ఆర్చరీ ప్రపంచ కప్ స్టేజ్–3లో భారత్ ఆర్చర్ల పతకాల వేట కొనసాగుతోంది. ఆంటల్యాలో జరిగిన రికర్వ్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్ కాంస్య పోరులో భారత్ ఆర్చర్లు భజన్ కౌర్–బొమ్మదేవర ధీరజ్ ద్వయం కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. ఈ రికర్వ్ ఈవెంట్‌లో 5–3తో మెక్సికన్ ఆర్చర్లు వలెన్సియా–గ్రాండెపై భజన్ కౌర్, ధీరజ్ ద్వయం విక్టరీ సాధించారు. అలాగే పురుషుల వ్యక్తిగత రికర్వ్ ఈవెంట్‌లోనూ 22 ఏండ్ల ధీరస్ 7–3తో ఇటీకి చెందిన నెస్పోలిపై గెలిచికాంస్యం సాధించాడు. ఈరికర్వ్ టోర్నీలోభారత్‌కుఇది నాలుగవ పతకం.

# దక్షిణాఫ్రికా సెమీస్‌కు వరుణుడి హెల్ప్

## డక్‌వర్త్‌లో 3 వికెట్ల తేడాతో సఫారీల గెలుపు

## ఉత్కంఠ పోరులో ఓడిన వెస్టిండీస్







**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 ప్రపంచ కప్–2024లో భాగంగా 10వ సూపర్–8 మ్యాచ్‌లో వరుణుడు సహకరించడంతో దక్షిణాఫ్రికా సెమీస్‌కు చేరుకుంది. ఈ మ్యాచ్‌లో 3 వికెట్ల తేడాతో వెస్టిండీస్‌ను ఓడించింది. దీంతో గ్రూప్ 2 నుండి దక్షిణాఫ్రికా అగ్రస్థానంలో నిలిచింది. ఈ ఓటమితో వెస్టిండీస్ సెమీస్ ఆశలు ఆవిరయ్యాయి. వివైన్ రిచ్‌హార్డ్స్ స్టేడియంలో సోమవారం దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో వెస్టిండీస్ 136 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. అయితే వర్షం కారణంగా డక్‌వర్త్ లూయిస్ నిబంధనల ప్రకారం 3 ఓవర్లను కుదించారు. అనంతరం దక్షిణాఫ్రికా 17 ఓవర్లలో 124 పరుగులతో లక్ష్యాన్ని అందుకుంది. దీంతో దక్షిణాఫ్రికా 16.1 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ దక్షిణాఫ్రికా బౌలర్లు మూకుమ్మడిగా చెలరేగడంతో నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 135 పరుగులు మాత్రమే చేయగలిగింది. విండీస్ ఇన్నింగ్స్‌లో రోస్టన్ ఛేజ్ 52 పరుగులు చేసి అర్ధ సెంచరీతో రాణించగా, కైల్ మేయర్స్ 35 పరుగులతో పర్వాలేదనిపించాడు. వీరిద్దరూ మినహా విండీస్ బ్యాటర్లంతా చేతులెత్తేశారు. హోప్, రూథర్ ఫోర్డులు ఒక్క పరుగూ చేయలేకపోయారు అలాగే పూరన్ 1 పరుగు, రోవ్‌మన్ పావెల్ 1 పరుగు, రసెల్ 15 పరుగులు, అకీల్ హోసెన్ 6 పరుగులతోనే సరిపెట్టి ఘోరంగా విఫలమయ్యారు. అల్జారీ జోసఫ్ 11 పరుగులతో నాటౌట్‌గాను, మోటీ 4 పరుగులతో నాటౌట్‌గా నిలిచారు. 10 పరుగులు ఎగస్ట్రాల రూపంలో వచ్చాయి. తబ్రేజ్ షంషి తన స్పిన్ మాయాజాలాన్ని ప్రదర్శించి విండీస్‌ను దారుణంగా దెబ్బకొట్టాడు. షంషి 4 ఓవర్లలో 27 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టాడు. షంషికి జతగా సఫారీ బౌలర్లంతా రాణించారు. జన్సెన్, మార్క్రమ్, కేశవ్ మహారాజ్, రబాడ తలో వికెట్ పడగొట్టారు. అనంతరం స్వల్ప పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా ఆటకు వరుణుడు రాకతో ఆటంకం ఏర్పడింది. అప్పటికే సఫారీల స్కోర్ 2 ఓవర్లలో 15/2 వద్ద ఉండగా, వర్షం మొదలైంది. దీంతో అక్కడే మ్యాచ్‌ను నిలిపివేశారు. ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా గెలవాలంటే మరో 18 ఓవర్లలో 121 పరుగులు చేయాల్సి ఉంది. చేతిలో 8 వికెట్లు ఉన్నాయి. ఈ దశలో దక్షిణాఫ్రికా టార్గెట్‌ను 17 ఓవర్లలో 123 పరుగులకు కుదించారు. చివరలో జేన్సన్ ఓ సిక్సర్, బౌండరీతో జట్టుకు విజయాన్ని అందించాడు. ఫలితంగా లక్ష్య ఛేదనలో దక్షిణాఫ్రికా 16.1 ఓవర్లలో 7 వికెట్లను కోల్పోయి 124 పరుగులు చేసి గెలుపు సాధించింది. విండీస్ బౌలర్లలో రోస్టన్ ఛేజ్ 3 వికెట్లు, రస్సెల్, జోసెఫ్ చెరో 2 వికెట్లు పడగొట్టారు.

**ప్రమాదం లో ప్లేయర్‌కు తీవ్ర గాయాలు**

ఈ మ్యాచ్ జరుగుతున్న కీలక సమయంలో ఓ ప్రమాదకర ఘటన చోటు చేసుకుంది. మార్క్రమ్ బౌలింగ్ కైల్ మేయర్స్ కొట్టిన సిక్సర్‌ను క్యాచ్‌గా మలిచే క్రమంలో మార్కో జన్సెన్, రగిసో రబాడ తీవ్రంగా గాయపడ్డారు. బౌండరీ లైన్ వద్ద రబాడ, జన్సన్ ఒకరినొకరు దారుణంగా ఢీకొట్టుకున్నారు. ఈ ఘటనలో జన్సన్ తీవ్రంగా గాయపడగా, రబాడ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.



# వరల్డ్ టైటిల్ నెగ్గిన తొలి భారత్ అమ్మాయి

## తెలంగాణ ప్యాడ్లర్ శ్రీజ సరికొత్త చరిత్ర

**ఢిల్లీ:** వరల్డ్ టేబుల్ టెన్నిస్ (డబ్ల్యూటీటీ) కంటెండర్ ఈవెంట్‌లో తెలంగా యువ ప్యాడ్లర్ ఆకుల శ్రీజ సరికొత్త చరిత్ర సృష్టించింది. ఈ టోర్నీలో సింగిల్స్ టైటిల్ నెగ్గిన తొలి భారతీయ ప్యాడ్లర్‌గా రికార్డుల కెక్కింది. నైజీరియాలోని లాగోస్‌లో జరగిన ఫైనల్స్‌లో శ్రీజ 4–1 (10–12, 11–9, 11–6, 11–8, 11–6)తో చైనా యువ సంచలనం డింగ్ యిజిపై నెగ్గి టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఇదే టోర్నీలో మహిళల డబుల్స్‌లోనూ శ్రీజ–అర్చన ద్వయం 3–0తో భారత్‌కే చెందిన దియా–యశస్విని జంటపై గెలిచి విజేతగా నిలిచింది. ఇక పురుషుల డబుల్స్ ఫైనల్స్‌లోమానవ్ ఠక్కర్–హర్మీత్ దేశాయ్ ద్వయం 3–0 (11–8, 11–9, 11–8)తో నైజీరియాకు చెందిన ఒమొటయొ–సోలంకె జోడీపై గెలిచింది.


# అగ్రశ్రేణి జట్లకు అఫ్ఘాన్ షాక్

## 45 దేశాలపై జైత్రయాత్ర




**ఢిల్లీ:** ఒకప్పటి పసి కూన నేడు ప్రపంచ క్రికెట్‌లో అగ్రశ్రేణి జట్లను ఒణికిస్తోంది. ఇప్పటి వరకూ 45 దేశాలపై విజయం సాధించి క్రికెట్ ప్రపంచంలో నబీ సరికొత్త చరిత్రను సృష్టించింది. గత ఏడాది భారత్ వేదికగా జరిగిన వన్డే ప్రపంచ కప్‌లోనే ఆఫ్ఘనిస్థాన్ సంచలన ప్రదర్శన చేసింది. బలమైన పాకిస్థాన్, శ్రీలంక జట్లను ఓడించి తమ ఉనికిని ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా చాటుకుంది. అమెరికా, వెస్టిండీస్ దేశాలు ఆతిథ్యం ఇస్తున్న టీ 20 ప్రపంచ కప్–2024లో రెండు సార్లు విశ్వవిజేత ఆస్ట్రేలియాను మట్టి కరిపించింది. ఈ విజయంతో ఆ జట్టు వెటరన్ ఆల్ రౌండర్ మహ్మద్ నబీ అంతర్జాతీయ క్రికెట్‌లో సరికొత్త చరిత్ర రికార్డు చేశాడు 45 దేశాలపై జట్టు సాధించిన విజయాలలో భాగమయ్యాడు. ఇండియా, ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, పాకిస్థాన్ ఇలా క్రికెట్ ఆడే పదే పది దేశాలకు అత్యంత ప్రాధాన్యతన ఉంది. అలాంటిది ఏకంగా 45 దేశాలపై ఆఫ్గనిసాథన్ జట్టు విజయాలు సాధించడం అంటే మామూలు విషయం కాదు. ఆఫ్ఘనిస్థాన్ జట్టు విజయాలు సాధించిన 45 దేశాల్లో ఐర్లాండ్, జింబాబ్వే, వెస్టిండీస్, శ్రీలంక, బంగ్లాదేవ్, ఇంగ్లండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా పూర్తి స్థాయి ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్‌లో సభ్య దేవాలు కావడం గమనార్హం. డెన్మార్క్, బహ్రెయిన్, మలేషియా, సౌదీ అరేబియా, ఖతార్, కువైట్, ఇరాన్ తదితర అన్ని దేశాలతోనూ తలపడడం, విజయం సాధించడం జరిగింది.

# క్లిష్ట దశలో ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం!




**న్యూఢిల్లీ, జూన్ 24:** ఎలక్ట్రానిక్స్ విడిభాగాల దిగుమతులు పెరుగుతుండడం వల్ల దేశీయ సంస్థల ఉత్పత్తి ప్రమాదంలో పడుతుందని భారత పరిశ్రమల సమాఖ్య (సిఐఐ) హెచ్చరించింది. దీనివల్ల స్థానిక కంపెనీల స్థిరత్వంపై ప్రభావం పడుతుందని నివేదికలో పేర్కొంది. సిఐఐ తెలిపిన వివరాల ప్రకారం 'భారత ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ క్లిష్ట దశలో ఉంది. దిగుమతి ఆధారిత ఉత్పత్తులు పెరుగుతున్నాయి. విడిభాగాలను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుని ఉత్పత్తులను తయారు చేసుకునేందుకు బదులుగా దేశీయంగా తయారవుతున్న పరికరాలను వినియోగించుకోవాలి. ఈ రంగంలో దేశీయ విలువ జోడింపు 15శాతం వద్దే ఉంది. దీన్ని పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలి. ఈ పరిశ్రమ ఊపందుకునేందుకు యేటా 6–8శాతం చొప్పున వృద్ధి నమోదవ్వాలి. ఎంపిక చేసిన విడిభాగాలను స్థానిక కంపెనీలు వినియోగించేలా, అందుకు అవసరమయ్యే ఆర్థిక సహాయాన్ని అందించేలా పథకాలను రూపొందించాలి. 25–40 శాతం సబ్సిడీతో ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్, సెమీకండక్టర్ల తయారీని ప్రోత్సహించడానికి ఒకప్రత్యేక పథకాన్ని ప్రవేశపెట్టాలి. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న కెమెరా మాడ్యూల్స్, డిస్ప్లే మాడ్యూల్స్ తయారీకి అవసరమయ్యే కాంపోనెంట్స్ దిగుమతి సుంకాలను తగ్గించాలి. ఆయా విభాగాల్లో పనిచేస్తున్న నిపుణులు ఇతర దేశాలకు వలస వెళ్లకుండా అటు కంపెనీలు, ఇటు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి' అని పేర్కొంది.


# ఎఫ్‌పిఒను భగ్నం చేయాలనే హిండెన్‌బర్గ్ ఆరోపణలు

**న్యూఢిల్లీ, జూన్ 24:** అమెరికా షార్ట్‌సెల్లర్ గత యేడాది అదానీ గ్రూప్‌పై చేసిన ఆరోపణలు కుట్రపూరితమైనవని చైర్మన్ గౌతమ్ అదానీ పునరుద్ఘాటించారు. తమ మలిదశ పబ్లిక్ ఆఫర్ (ఎఫ్‌పిఒ)ను భగ్నం చేయాలనే ఉద్దేశంతోనే తప్పుడు ఆరోపణలు గుప్పించారని పేర్కొన్నారు. అదానీ గ్రూప్ 32వ వార్షిక సమావేశంలో మాట్లాడుతూ సోమవారం ఆయన ఈవ్యాఖ్యలు చేశారు. హిండెన్‌బర్గ్ ఆరోపణల వెనక రాజకీయశక్తులు కూడా ఉన్నాయని అదానీ ఆరోపించారు. వీటిని మీడియాలోని ఒక వర్గం మరింత ఎక్కువ చేసి చూపేందుకు ప్రయత్నించిందన్నారు. తద్వారా తమ గ్రూప్ ప్రతిష్ఠను దిగజార్చి కంపెనీల మార్కెట్ విలువను కుంగదీయాలని చూశారన్నారు. తమ కంపెనీలను అప్రతిష్ఠ పాల్జేసి ఆర్థికంగా హాని తలపెట్టాలనే ఉద్దేశంతోనే అలాంటి చర్యలకు పాల్పడ్డారని ఆరోపించారు. తద్వారా తమ గ్రూప్‌పై మార్కెట్ వర్గాల్లో ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీయాలని చూశారని ఆరోపించారు. హిండెన్‌బర్గ్ నిరాధార ఆరోపణలన్నింటినీ తాము సమర్థంగా ఎదుర్కొన్నామని అదానీ తెలిపారు.



రూ.17,500 కోట్ల రుణ వాయిదాలను ముందస్తుగా చెల్లించి ఇన్వెస్టర్లు, రుణదాతల విశ్వాసాన్ని నిలబెట్టుకోగలిగామని పేర్కొన్నారు. ఎఫ్‌పిఒ విషయంలోనూ తమ కంపెనీ నైతిక విలువలకు కట్టుబడి వ్యవహరించిందని తెలిపారు. రూ.20వేల కోట్లు సమీకరించినప్పటికీ, వాటన్నింటిని తిరిగి ఇచ్చేశామని గుర్తుచేశారు. ఇన్వెస్టర్ల ప్రయోజనాలు, విలువలతో కూడిన వ్యాపారంపై తమ నిబద్ధతకు ఇది నిదర్శనమని పేర్కొన్నారు. తమస్థానంలో ఇంకో కంపెనీ ఉన్నా, తిరిగి కోలుకోవడం సాధ్యం అయ్యేది కాదని అదానీ అభిప్రాయపడ్డారు. తమ వద్ద ఉన్న అధిక ద్రవ్యలభ్యతే తమని కాపాడిందని తెలిపారు. నగదునిల్వలను మరింత పెంచుకోవడం కోసం రూ.40వేల కోట్లు అదనంగా సమీకరించినట్లు వెల్లడించారు. అదానీ గ్రూప్ తమ నమోదిత కంపెనీల షేర్ల ధరలినన కృత్రిమంగా పెంచిందని 2023 జనవరి 23న వెలువడిన నివేదికలో అమెరికా షార్ట్‌సెల్లర్ హిండెన్‌బర్గ్ ఆరోపించిన విషయం విదితమే. అలా విలువ పెరిగిన షేర్లను తనఖాపెట్టి రుణాలు పొందిందని ఆరోపించింది. అకౌంటింగ్ మోసాలకు పాల్పడినట్లు పేర్కొంది. పన్నుల విషయంలో స్నేహపూరితంగా ఉండే కరీబియన్, మారిషస్‌ల నుంచి యుఎఇ దేశాల్లో అదానీ కుటుంబం పలు డొల్ల కంపెనీలను నియంత్రిస్తోందని తెలిపింది.

# హిందూజా ఫ్యామిలీకి జైలు శిక్ష అవాస్తవం!



**ముంబై, జూన్ 24:** హిందూజా కుటుంబానికి ఎటువంటి జైలు శిక్ష పడలేదని వారికి సంబంధించిన అధికార ప్రతినిధి తెలిపారు. హిందూజా గ్రూప్ చైర్మన్ ప్రకాశ్ హిందూజా, ఆయన భార్య కమల్ హిందూజా, కుమారుడు అజయ్, కోడలు నమ్రత తమ జెనివా నివాసంలో పనిచేసే భారతీయ వలసదారు సిబ్బందిని వేధించారంటూ స్విస్ కోర్టులో పిటిషన్ వేయగా కోర్టువారికి జైలుశిక్ష విధించినట్లు వార్తలు వచ్చాయి. అయితే హిందూజా కుటుంబంలోని నలుగురు సభ్యులను జైల్లో పెట్టలేదని, వారిపై మానవ అక్రమ రవాణా అభియోగాలను కోర్టు కొట్టివేసినట్లు హిందూజా అధికార ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. 'స్విస్ పౌరులైన హిందూజా కుటుంబానికి చెందిన నలుగురు సభ్యులు కమల్, ప్రకాశ్ హిందూజా, నమ్రత, అజయ్ హిందూజాలకు ఎలాంటి జైలు శిక్ష, నిర్బంధం విధించలేదు' అని పేర్కొన్నారు. మిగిలిన అభియోగాల్లో దిగువ కోర్టు తీర్పుపై ఉన్నత న్యాయస్థానంలో తాము అపీల్ చేసినట్లు హిందూజా ప్రతినిధి చెప్పారు. 'స్విస్ చట్టాల ప్రకారం, అత్యున్నత న్యాయస్థానం తుది తీర్పు వచ్చేంత వరకు నిర్దోషిత్వ భావన చాలా ముఖ్యమైనది కాబట్టి దిగువ కోర్టు తీర్పు పని చేయదు' అని వివరించారు. తమకు అర్థం కాని స్టేట్‌మెంట్లపై సంతకాలు చేయించారని బాధిత సిబ్బంది కోర్టులోప్రకటించారని, హిందూజా కుటుంబం తమను గౌరవంగా, హుందాగా, కుటుంబ సభ్యుల్లా చూసుకున్నారని వారంతాసాక్ష్యం చెప్పారని వివరించారు. స్విస్ న్యాయ ప్రక్రియపై తమకు పూర్తి విశ్వాసంఉందని, సత్యం గెలుస్తుందని పేర్కొన్నారు.

# 'హీరో మోటోకార్ప్' ధరల పెంపు




**న్యూఢిల్లీ, జూన్ 24:** ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ హీరో మోటోకార్ప్ తన వాహనాల ధరలను పెంచనుంది. ఎంపిక చేసిన మోటార్ సైకిళ్లు, స్కూటర్ల ధరలు పెంచుతున్నట్లు హీరోమోటోకార్ప్ సోమవారం తెలిపింది. గరిష్టం 1500 రూపాయల వరకు ఈ పెంపు చేపడుతున్నట్లు పేర్కొంది. జులై 1 నుంచి పెరిగిన ధరలు అమల్లోకి రానున్నట్లు వెల్లడించింది. ఉత్పత్తి వ్యయం పెరిగినందునే ధరలు పెంచాల్సి వచ్చిందని హీరో ఓ ప్రకటనలో తెలిపింది. మోడల్‌ను బట్టి, మార్కెట్‌ను బట్టి ఈ పెంపు ఉంటుందని తెలిపింది. హీరోసంస్థ స్ప్లెండర్, హెచ్‌ఎఫ్ డీలక్స్, గ్లామర్ వంటి మోటార్ సైకిళ్లతో పాటు జూమ్, డెస్టినీ 125 ఎక్స్‌టెక్ వంటి స్కూటర్లను విక్రయిస్తోంది. హీరో మోటోకార్ప్ షేరు స్వల్ప లాభంతో 5,477 రూపాయల వద్ద ట్రేడవుతోంది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 24:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు, ఐసిఐసిఐ, మహీంద్రా అండ్ మహీంద్రా వంటి షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో రాణించాయి. నిఫ్టీ 23,500 పాయింట్ల ఎగువన ముగిసింది. మార్కెట్లు ముగింపు సమయంలో బెంచ్ మార్క్ సూచి సెన్సెక్స్ 131 పాయింట్లు పెరిగి 77,341 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 46.30 పాయింట్లు పెరిగి 23,547 పాయింట్ల వద్ద నిలిచింది. ఇదే క్రమంలో నిఫ్టీ బ్యాంకు సూచి 43 పాయింట్లు పెరిగ్గా, నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచి 148 పాయింట్లు పెరిగింది. ఈ క్రమంలో ఇంట్రాడేలో ఆటో రంగానికి చెందిన షేర్లు లాభాల్లో కొనసాగడం మార్కెట్లను తిరిగి పుంజుకోవడంలో దోహదపడింది. ఎన్ఎస్ఇలో మహీంద్రా అండ్ మహీంద్రా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, శ్రీరామ్ ఫైనాన్స్, సన్‌ఫార్మా, గ్రాసిమ్ ఇండియా, టాటా కన్జూమర్, బజాజ్ ఆటో, అపోలో హాస్పిటల్స్, డాక్టర్ రెడ్డీస్, హీరోమోటోకార్ప్, ఎన్‌టిపిసి, నెస్లే ఇండియా, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఐటిసి, ఐసిఐసిఐ బ్యాంకు, ఐషర్ మోటార్స్, టైటాన్ కంపెనీ, బజాజ్ ఫిన్ సర్వ్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, మారుతి సుజుకి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇదే క్రమంలో ఇండస్ ఇండ్ బ్యాంకు, సిప్లా, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎస్‌బిఐ లైఫ్, బిపిసిఎల్, యాక్సిస్ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, బ్రిటానియా, ఎస్‌బిఐ, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఎల్ టిఐఎమ్, టాటా మోటార్స్, దివీస్ ల్యాబ్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ కంపెనీల షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.48గా ఉంది.



# వాణిజ్యం

## జిపి ఎకో సొల్యూషన్స్ ఐపిఒ భేష్

**ముంబై, జూన్ 24:** దేశీయ స్టాక్ మార్కెట్లో జిపి ఎకో సొల్యూషన్స్ ఇండియా లిమిటెడ్ కంపెనీ ఐపిఒ సోమవారం మార్కెట్లో బంపర్ లిసింగ్ నమోదు చేసింది. కంపెనీ 298శాతం ప్రీమియం ధరకు ఎన్ఎస్ఇ ఎస్ఎంఇలో రూ.375 వద్ద జాబితా చేయబడింది. వాస్తవానికి ఇష్యూ సమయంలో కంపెనీ ఒక్కో షేరు ప్రైస్ బ్యాండ్ ధరను రూ.90 నుంచి రూ.94గా నిర్ణయించిన విషయం విదితమే. దీంతో ఐపిఒ దరఖాస్తు చేసుకున్నప్పుడు షేర్లను పొందిన ఇన్వెస్టర్లు ఊహించని రాబడులను సోమవారం అందుకున్నారు. అద్భుతమైన లిస్టింగ్ తర్వాత సోలార్ కంపెనీ షేర్లు మార్కెట్లో 5శాతం అప్పర్ సర్క్యూట్‌కు చేరాయి. దీంతో ఎన్ఎస్ఇలో కంపెనీ షేర్ల ధర రూ.393.75 స్థాయికి చేరుకుంది. ఐపిఒ లిస్టింగ్ తర్వాత ఐపిఒపై




బెట్టింగ్ వేసిన ఇన్వెస్టర్ల సొమ్ము కేవలం నిమిషాల్లోనే 4 రెట్లు పెరిగింది. వాస్తవానికి ఐపిఒ జూన్ 14న ప్రారంభించబడి జూన్ 19న ముగిసింది. ఈ క్రమంలో రిటైల్ ఇన్వెస్టర్లు పాల్గొనేందుకు లాట్ పరిమాణాన్ని 1200 షేర్లుగా నిర్ణయించిన విషయం విదితమే. దీని కింద పెట్టుబడి పెట్టాలంటే ఎవరైనా ఇన్వెస్టర్ కనీసం రూ.1,12,800 పెట్టుబడిగా పెట్టారు. కంపెనీ తాజా ఐపిఒ ద్వారా రూ.30.79 కోట్లను విజయవంతంగా సమీకరించగా, ఇందుకోసం 32.76 లక్షల తాజా ఈక్విటీ షేర్లను జారీ చేసింది. కంపెనీ జూన్ 13న యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.8,30 కోట్లను సమీకరించింది. ఐపిఒ ఇష్యూ ఇన్వెస్టర్ల కోసం తెరిచి ఉన్న మూడు రోజుల్లో 1187.72 సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. చివరి రోజున 856.21 సార్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. రిటైల్ విభాగంలోని ఐపిఒ చివరి రోజున 793 సార్లు సభ్యత్వం పొందగా, మొదటి రోజు 61.92 సార్లు, రెండవ రోజు 269.59 సార్లు సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. కంపెనీప్రమోటర్లు దీపక్ పాండే, అంజు పాండే, ఆస్తిక్‌మణి త్రిపాఠిలకు ఐపిఒకిముందర కంపెనీలో 86.40శాతం వాటా ఉంది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.